కావలెను

ఒకప్పు బల్లాలో దాచ్చామైన మా గారు పెట్టెలు, బీరువాలు, స్టీలుగ్లాసులు, చెంబులు, ముత్తులు మొదలైన సామాన్లు కలిగి యుండి యుపయోగించుకొనుచున్నారు.

ఒక పెద్దగా ఇనుము ప్రతి తెప్పించబడును.

ఆంధ్రా సేఫ్ కంపెనీ, విజయవాడ-1.

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 173

కవిరాజ్ ఎన్.ఎన్.సేన్ వారి
సిద్ధమకరధ్వజ
కఠినములోని అశక్తతను అణగద్రొక్కి పెదవులు, అవయవములకు ఉత్తేజాన్ని కలిగించును.
కవిరాజ్ ఎన్.ఎన్ సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
18/1-19 లోయర్ చిత్పూర్ రోడ్, కలకత్తా-1

బుధవారం 25-9-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

పారిశ్రామికాభివృద్ధి నిబంధనల పరిశీలనకు ప్రత్యేక సంఘం ఏర్పాటు

కేంద్ర సలహామండలిలో మంత్రి కనుంగో ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:

పరిశ్రమల (అభివృద్ధి, అజ్మాయిషీ) చట్టంక్రింద అదనపు పారిశ్రామిక సదుపాయాల ఏర్పాటుకు వర్తింపచేస్తున్న నియమ నిబంధనల అమలును సమీక్షించేందుకు అధికార, అనధికార సభ్యులతో ఒక చిన్న సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నారు

కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలశాఖామంత్రి శ్రీ నిత్యానంద కనుంగో నేడు ఈ సమస్యపై పరిశ్రమల కేంద్ర సలహామండలి సమావేశంలో ప్రకటిస్తూ, ఈ సంఘం యంత్రాల దిగుమతి, పెట్టుబడి సేకరణ విదేశీ పెట్టుబడి, సహకారం ఇత్యాది విషయాలు పరిశీలించి, అలస్యం తగ్గించడానికి ప్రస్తుత విధానంలో మార్పులు సూచిస్తుందనికూడా తెల్పారు.

మూడవ ప్రణాళికలో ఏ ఖచ్చితమైన పరిశ్రమలలో నిర్మాయించిన ఉత్పత్తి ప్రమాణాలకు, ఆ ప్రమాణాలకు సంబంధించి చేసిన ధన సంబంధమైన ఏర్పాట్లకు మధ్య కాంత అంతరం ఇంకా ఉన్నప్పటికీ వచ్చే కొద్దినెలలలో ట్రక్కులు, మోటారుల అనుబంధ పరిశ్రమలకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను సాకల్యంగా మంజూరుచేసి, లగు ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం నిశ్చయించుకున్నదని ఆయన చెప్పారు.

ఈ సమావేశానికి కేంద్రమంత్రులు, ప్రణాళికాసంఘం సభ్యులు వివిధ మంత్రిత్వ శాఖల కార్యదర్శులు, ప్రఖ్యాత పారిశ్రామికవేత్తలు, కార్మిక నాయకులు హాజరైనారు. ఇందులో మాట్లాడుతూ, శ్రీ కనుంగోఇంకా ఇలా అన్నారు: "బొగ్గుపరిశ్రమ, రవాణా వ్యవహారాలకు సంబంధించిన పరిస్థితి చాలవరకు లభివృద్ధిచెందింది. ఈ రెండురంగాలలోనూ ఇంకా అభివృద్ధిని సాధించడానికి విస్తరణ కార్యక్రమాలు అమలు జరపడానికి నిశ్చయించాం. విద్యుచ్ఛక్తి సరఫరా కూడా అభివృద్ధి కలంగా ఉంది. కొన్ని ప్రాంతాలలో ఈ విషయంలో కొరతఉన్నా, పరిశ్రమల అభివృద్ధికి విద్యుత్ సరఫరాలో పెద్దలోటు కన్పించలేదు. విద్యుదుత్పత్తికి తృతీయ ప్రణాళికలో వేసిన కార్యక్రమాలకు విదేశీ ద్రవ్యం లోపంలేకుండా చూస్తున్నాం. ప్రస్తుత ప్రణాళిక కార్యక్రమాలను గూర్చి కూడా అట్టి ప్రయత్నమే జరుగుతోంది.

అల్యూమినియం పరిశ్రమను అభివృద్ధి చెందించడానికి, విస్తరించ దెయ్యడానికి ఆలోచన చేస్తున్నాం. ఇందుకోసం కొత్త కర్మాగారాల స్థాపనకు కూడా లగు సదుపాయాలు కల్పించడానికి సంకల్పించాం. నేపా మిల్లులలో మాన్‌ప్రిట్ ఉత్పత్తిని అధికం చెయ్యడానికి ఆలోచిస్తున్నాం.

ఈ సమావేశానికి కేంద్రమంత్రులు, ప్రణాళికాసంఘం సభ్యులు వివిధ మంత్రిత్వ శాఖల కార్యదర్శులు, ప్రఖ్యాత పారిశ్రామికవేత్తలు, కార్మిక నాయకులు హాజరైనారు. ఇందులో మాట్లాడుతూ, శ్రీ కనుంగోఇంకా ఇలా అన్నారు: "బొగ్గుపరిశ్రమ, రవాణా వ్యవహారాలకు సంబంధించిన పరిస్థితి చాలవరకు అభివృద్ధిచెందింది. ఈ రెండురంగాలలోనూ ఇంకా అభివృద్ధిని సాధించడానికి విస్తరణ కార్యక్రమాలు అమలు జరపడానికి నిశ్చయించాం. విద్యుచ్ఛక్తి సరఫరా కూడా అభివృద్ధి కలంగా ఉంది. కొన్ని ప్రాంతాలలో ఈ విషయంలో కొరతఉన్నా, పరిశ్రమల అభివృద్ధికి విద్యుత్ సరఫరాలో పెద్దలోటు కన్పించలేదు. విద్యుదుత్పత్తికి తృతీయ ప్రణాళికలో వేసిన కార్యక్రమాలకు విదేశీ ద్రవ్యం లోపంలేకుండా చూస్తున్నాం. ప్రస్తుత ప్రణాళిక కార్యక్రమాలను గూర్చి కూడా అట్టి ప్రయత్నమే జరుగుతోంది.

అల్యూమినియం పరిశ్రమను అభివృద్ధి చెందించడానికి, విస్తరించ దెయ్యడానికి ఆలోచన చేస్తున్నాం. ఇందుకోసం కొత్త కర్మాగారాల స్థాపనకు కూడా లగు సదుపాయాలు కల్పించడానికి సంకల్పించాం. నేపా మిల్లులలో మాన్‌ప్రిట్ ఉత్పత్తిని అధికం చెయ్యడానికి ఆలోచిస్తున్నాం.

అమ్మవారి ఆత్మరక్షణ

శ్రీనగర్, సెప్టెంబర్ 22 :- శతాబ్దాల తరబడి ఇనుప భూమిలో కప్పుకునిపోయి ఉన్న అధయంకరి దేవతావిగ్రహాన్ని త్రవ్వి బైటికితీసి స్థానిక దేవాలయంలో ప్రతిష్ఠించారు.

ఈ దేవత ఒక వృద్ధ బ్రాహ్మణునికి కలలో కన్పించి పొరుగువాని ఇంటి ఆవరణలో 50 అడుగుల లోతున తన విగ్రహం ఉన్నట్టు చెప్పిందని తెలుస్తున్నది. మొదట్లో అతడీ సంగతిని నమ్మలేదు. కాని మాటి మాటికీ దేవత అతనికి కలలో కన్పించ వారంభించింది. తుది కొకరోజున దేవత కలలో కనబడి త్రవ్వవలసిన సరియైన స్థలమేదో చెప్పింది. దానిలో బ్రాహ్మణునికి నమ్మకంలేచి త్రవ్వకం ప్రారంభించాడు. చివరకు అభయంకరి దేవతా విగ్రహం కంటబడింది.

అన్నిమతాలవారు ఈ పవిత్ర విగ్రహాన్ని తిలకించటానికి విశేషంగా వస్తున్నారు. (పా ఫెన్)

కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమే

రష్యా వైఖరి ఏమీ మారలేదని విజయలక్ష్మికి గ్రోమికో హామీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24. కాశ్మీర్ భారత సమస్యలో అంతర్భాగమనీ రష్యా ఎంచుతున్నదనీ, ఆ విషయంలో దమ దేశపు వైఖరిలో మార్పు ఏమీలేదనీ సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రామికో సమితిలో భారత ప్రధాన ప్రతినిధి శ్రీమతి విజయలక్ష్మికి భరవసా ఇచ్చారు.

శ్రీమతి విజయలక్ష్మి గత శనివారంనాడు శ్రీ గ్రోమికోను కలుసుకొన్నారు. ఆప్పుడు భారత్ పాకిస్తాన్ సంబంధాలలో ఇటీవలి పరిణామాలనూ, కాశ్మీర్‌పై ఉభయదేశాలకూ జరిగిన సమాలోచనల వైనాన్నీ ఆ విషయమై భారత ప్రభుత్వ వైఖరినీ ఆమె ఆయనకు వివరీకరించినట్లు తెలిసింది. పాకిస్తాన్ సమితిలో ఈ సమస్యాన్ని తెస్తుందని తాము తలచటంలేదనీ. ఒకవేళ అదేగం అ పనిచేసినా జవాబు ఇవ్వటానికి తాము సిద్ధంగానే వున్నారనీ కూడా ఆమె చెప్పారట.

పోతే సమితి సర్వప్రతినిధి సభలో చర్చకు రానున్న ప్రధానాంశాలపై వారుభయులూ పరస్పరాభిప్రాయాలు తెలుసుకొన్నట్లు తెలిసింది.

భారత్ రష్యా సంబంధ బాంధవ్యాలగురించి కూడా వారు చర్చించారట.

రష్యా సహాయంలోపంవల్ల చైనా విమానబలంలో అవ్యవస్థ

అగ్రరాజ్యప్రతిపత్తిసాధనకు పెకింగ్ నాయకులు పడుతున్న బాధ

టోక్యో, సెప్టెంబర్ 24:

రష్యా చైనాకు చేస్తున్న సహాయాన్ని ఆపివేయడంవల్ల చైనా విమానబలం శక్తిసామర్థ్యాలు చాలా వరకు మొక్కవోయినట్లు పరిశీలకులు భావిస్తున్నారు. అంతేగాక ఈ సహాయం లోపించడంవల్ల చైనా విమానబలం ఇప్పుడు కీలకమైన యుద్ధచర్యలను సాగించడానికి సమర్థమైనదేనికూడా వీరు అంటున్నారు.

చైనాకు 2700 విమానాలు వున్నాయి. ఇందులో సగం రష్యా ఇచ్చిన జెట్ విమానాలు, తక్కిన సగం విమానాలను చైనా స్వంతంగా రష్యా అందజేసిన సమూనాలలో నిర్మించుకోగల్గింది. చైనా నిర్మించుకున్న విమానాలు చాలావరకు మిగ్-17, మిగ్-19 రకాలకు చెందినవిగా కనిపిస్తున్నాయి.

పోలీ చైనా విమానబలంలో 75000 మంది పనిచేస్తున్నారు. చైనా పదాతి సైన్యానికి తగుసహాయం చేస్తూనుండే నిమిత్తం వీరికి శిక్షణ ఇవ్వబడింది. అంగేగాని పెద్దఎత్తు యుద్ధాలకు ఈ విమానబలం అంతగా ఉపయోగపడగలదని ఎవరూ భావించడంలేదు.

చైనా పదాతి సైన్యం, నౌకాబలం విషయాలుగూడా ఈ అధిపత్యాలు ఇట్లా వెల్లడి చేస్తున్నారు.

చైనాకు వున్నబలం అంతా పదాతి సైన్యమే. ఆ సైన్యం 25 లక్షలదాకా వుంది. ఇదిగాక ఇంకో 5 లక్షల సైన్యం భద్రతాబలంగా పేరేర్పాటైవుంది. దేశంలో శాంతి భద్రతలను కాపాడటం పోలీసువారి చేయడం, సరిహద్దులలో గస్తీలు తిరగడం- ఈ 5 లక్షలంటూ చేస్తూవుంటుంది,

మూడోస్థానాన్ని చైనా 150-160 డివిజన్‌లుగా విభాగించింది. ఇందులో 135 డివిజన్‌లు పదాతిబలం. మిగిలిన డివిజన్‌లలో 10 సాయుధశకటి పటాలాలు, 3 గాలి గుమ్మటం పటాలాలు, ఇంకా శతఘ్నిదళాలు, విమాన విధ్వంసక శతఘ్నిదళాలు, ఇట్లా వున్నాయి.

1960 నుంచి ఇప్పటివరకు ఆయుధాల రవాణా ముంచుకుపోయింది. ఈ సైన్యం ఆయుధాలకు దాదాపు కొరతేర్పడ్డట్టే కనిపిస్తుంది.

చైనాకు పెద్దగా చెప్పుకోతగిన నౌకాబలం ఏమీలేదు. ఉన్నదల్లా తేలికరకం నౌకలు. ఇవిగాక నాలుగు డిస్ట్రాయర్లు, 28 బలంతర్గాములు, 15 గస్తీ నౌకలు వున్నాయి. ఈ నౌకాబలంలో 50 వేలమంది పనిచేస్తున్నారు.

రష్యాలో చేస్తుంటేగానుప్పుడు అణ్వస్త్ర నిర్మాణ రహస్యాలను తెలుసుకోవాలని చైనా చాలా ప్రయత్నం చేసింది. కాని రష్యా చైనాకు ఆ రహస్యాలు చెప్పలేదు. రష్యా చైనా లగాదాకు ఇది ఒక ప్రధాన కారణంగా పరిశీలకులు పేర్కొంటున్నారు.

ప్రపంచంలో అగ్రరాజ్యంగా రూపొందాలంటే చైనాకు అణ్వస్త్రాలు వుండాలి. రష్యా సహాయంచేస్తే, అని తొందరలో అభిలేచి, ఇప్పుడు ఆ సహాయం లేదుగాబట్టి చైనాకు ఆ ఆయుధాలను సంపాయించడానికి ఇంకా ఎట్లాలేదన్నా 10 సంవత్సరాలు పడుతుంది. జపాన్‌లోని పరిశీలకులు భావిస్తున్నారు.

ఇప్పుడు ఈ అణ్వస్త్రాలు లేకపోయినా, చైనా సైనికబలం ప్రపంచానికి ప్రమాద భాయిష్కంగా వుంది.

సారవాక్ సరిహద్దుల్లో ఇండోనీసియా సైన్యం

మలేసియాకు నూనె సరఫరా బంద్: టిన్ కరగబోత యూరప్‌కు మార్పు

సింగపూర్, సెప్టెంబరు 24: ఇండోనీసియా ఒకవారంక్రితం తమ భూభాగంలో సారవాక్ సరిహద్దుకు సమీపాన్న గుమ్మటపు సైనికులను, సరఫరాలను దింపినట్లు ఇక్కడి సైనికవర్గాలవారు చెప్పారు.

ఆ సైనికులసంఖ్య తెలియలేదు. రు దిగినప్రదేశం సారవాక్‌లోని సిబుమీద నుంచి పట్నానికి 30 మైళ్ళదూరంలోనూ, రాజధాని కుచింగ్‌కు ఉత్తరంగా 120 మైళ్ళలోనూ వుంటుంది.

పులేసియా పట్ల అనుసరిస్తున్న 'ఎదుర్కొనే' విధానానికి అనుగుణంగా ఇండోనీసియా నౌకాబలాన్ని పెంపొందించుకోవాలని అధ్యక్షుడు సుకర్నో అట్లు తెలిసింది.

ఒకరాత్రి జాలీకు నౌకా వ్యవహారాల ప్రథమ మహాసభను ప్రారంభిస్తూ డాక్టర్ సుకర్నో ఇట్లా అన్నారట: మనకు మంచి బలిష్ఠమైన సైన్యం, నౌకాదళం, సమాన దళం వున్నాయి. కాని నౌకాదళంపై మనం ఇంకా ఎక్కువశ్రద్ధ వహించాలి. మలేసియాలో తగవు కీడులో మేలుపరి వచ్చింది. మనం పశ్చిమ ఇరియన్‌ను సాధించటానికి చేసినటువంటి పోరాటానికి తుల్యమైనదే ఇది. ఈ మహాసభ డాక్టర్ సుకర్నోకు 'మహాకర్మధార' అనే బిరుదును ఇచ్చింది.

మలేసియాకు నూనె సప్లయి నిలుపుదల

మలేసియాకు ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగా గానీ, నూనెనుగానీ, తత్సదార్థాలను గానీ పంపరాదని ఇండోనీసియా ప్రధాన పరిశ్రమల మంత్రి దేశంలోని స్వదేశీ విదేశీ నూనె కంపెనీల కన్నింటికీ ఉత్తరువు జేశారు.

ఇండోనీసియా ఉత్పత్తిచేసే టిన్‌ను ఇక పీరులు కరగబోరు యూరప్ పంపటానికి ప్రథమంగా నిశ్చయించింది. ఇంతవరకూ ఇది సింగపూర్‌లో జరుగుతోంది. మలేసియాలో దౌత్యసంబంధాలు త్రెంచి వేసుకొన్నందున ఈ నిర్ణయం జరిగింది.



బెల్‌గ్రేడ్‌లోని మెట్రోపోల్ హోటల్‌లో ఈనెల 13 న దక్షిణ వియత్నాం 'తెరవెనుక నాయకురాలు' శ్రీమతి ఎన్ గో-దిన్-ను తో అమెరికా సెనెటరు శ్రీ ఎడ్వర్డు ఎం. కెనెడీ సంభాషించారు. శ్రీమతి ఇ. ఎం. కెనెడీ, శ్రీ పాల్ మార్టిన్ కూడా ఇందులో వున్నారు —యు. పి. ఐ]

ఢక్కా-లాసాల మధ్య విమాన యానం

అనుమతికోసం ఖాట్మండూపై చైనా, పాకిస్తాన్ దేశాల వత్తిడి

గాంగ్‌టాక్, సెప్టెంబరు 24 ఢక్కా-లాసానగరాలమధ్య తాము నడపదలచిన విమానాలకు నేపాల్ భూభాగం మీదుగా ప్రయాణ సౌకర్యాలు కల్పించవలసిందని చైనా, పాకిస్తాన్ ప్రభుత్వాలు రెండూ గత కొన్ని నెలలుగా ఖాట్మాండును వత్తిడి చేస్తున్నాయని ఇక్కడి అత్యంత విశ్వసనీయమైన నేపాలీ వర్గాల ద్వారా తెలిసింది

చైనా-పాకిస్తాన్ దేశాలు విమానయాన ఒప్పందం ఒకటి కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. ఢక్కా-లాసా నగరాల మధ్య ఈదేశాలు నడపదలచిన విమానాలు తన భూభాగంమీదుగా వెళ్లడానికి భారతదేశం అంగీకరించక పోవచ్చును కాబట్టి, ఏదైనా నేపాలీ విమానాశ్రయంలో వాటిని నిల్చి నడుపడం ఏర్పాటు చేసుకోవాలని చైనా, పాకిస్తాన్ ప్రభుత్వాలు రెండూ భావిస్తున్నాయి. అయితే నేపాలీప్రభుత్వం ఇంతవరకూ ఈ అభ్యర్థనను మన్నించలేదు.

ఈ ఏడాది ప్రారంభంలో చైనీయులు మొట్టమొదటిసారిగా నేపాల్‌లో ఈవిషయం ప్రస్తావించారు. చైనా-పాకిస్తాన్ దేశాల మధ్య ఇటీవల విమానయాన ఒప్పందం కుదిరిన దరిమిలా మళ్లీమళ్లీ ఈ ప్రతిపాదన చేయటం జరిగింది. ఒప్పందాన్ని అనుసరించి చైనా-సింహళీయాంగ్-పాకిస్తాన్‌ల మధ్య త్వరలోనే రెండు విమానయాన మార్గాలు ఏర్పాటు కావలసి ఉంది. తూర్పు పాకిస్తాన్-లాసాల మధ్య విమానయాన సదుపాయాలు కల్పించాలని పాకిస్తాన్, చైనాదేశాలు రెండూ కూడా ఇప్పుడు గట్టిగా అభిలషిస్తున్నాయి. అంతేకాక నేపాల్‌లో తమ వాణిజ్యాన్ని అభివృద్ధి పరచుకోవాలని కూడా ఈ ఉభయదేశాలు అదుర్దా పడుతున్నాయి. ఇటీవల అవి ఈ సంగతి స్పష్టంచేశాయి కూడాను. పాకిస్తాన్-టిబెట్‌మధ్య విమానయాన సదుపాయాలు ఏర్పడితే, చైనీయులు ప్రస్తుతం టిబెట్‌లో ఎదుర్కొంటున్న వస్తువ్య రవాణాలిక్కట్టుకొంతవరకూ వెంటనే తీరే అవకాశం ఉంటుంది.

చైనీయులు బ్రిటన్‌నుంచి కొనుగోలు చేసిన వైకౌంట్ విమానాలను పాకిస్తాన్-టిబెట్-సింహళీయాంగ్ మధ్య ప్రారంభించదలచిన రెండు మార్గాలలో ప్రవేశపెట్టాలని కుంటున్నట్లు తెలిసింది.

బీహార్ కొత్త ముఖ్యమంత్రి

శ్రీ సహాయ్ ఎన్నిక

పాట్నా, సెప్టెంబర్ 24: బీహార్ ప్రణాళికామంత్రి శ్రీ కృష్ణవల్లభ సహాయ్ రాష్ట్రశాసన కాంగ్రెసు నాయకునిగా ఎన్నికైనారు. కేంద్ర కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులమండలి ప్రత్యేక ప్రతినిధి ఎస్. కే. పాటిల్ అధ్యక్షతలో నేడిచటశాసన కాంగ్రెస్ అనధికార సమావేశాన్ని జరిపింది. సమావేశంలో నాయకుని ఎన్నిక జరిగింది. శ్రీ సహాయ్ అత్యధిక సంఖ్యాబలంతో గెలిచారు. శ్రీ వినోదానంద్ ఝా మంత్రివర్గం రాజీనామా వల్ల ఈ ఎన్నిక జరిగింది.

పోటీకి నిలబడిన ఇద్దరు అభ్యర్థులు శ్రీ సహాయ్, శ్రీ వీరచందపటేల్ ఎన్నిక విషయంలో రహస్యబేలెట్ పద్ధతిని అనుసరించారు. ఓట్లను లెక్కకట్టి సత్ఫలితాన్ని శ్రీ పాటిల్ ఫలితాన్ని ప్రకటించారు.

సాయంత్రం 4 గంటలకు పార్టీ అధికారయుతంగా సమావేశమవుతుంది. అప్పుడు శ్రీ సహాయ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుంటారని శ్రీ పాటిల్ పత్రికా ప్రతినిధులకు వెల్లడి చేశారు.

ఓట్ల వివరాలను యిచ్చటానికి శ్రీ పాటిల్ నిరాకరించారు. కాని శ్రీ సహాయ్‌కు 179 వోట్లు, శ్రీ బి. సి. పటేల్‌కు 90వోట్లు పడినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

మొత్తం 272 మంది సభ్యులలో 269 మంది వోటుచేశారు. ఓటు చేయని ముగ్గురు శాసనసభ సభాపతి శ్రీ ఎల్. ఎన్. సుధాంశు, శాసన పరిషత్తు సభాపతి శ్రీ రణేశ్వర్ మిశ్రా, మాజీ ఎక్సైజ్ మంత్రి శ్రీ జగ్‌లాల్ చౌధురీ.

మద్రాసు కొత్త ముఖ్యమంత్రి పార్టీ సమావేశం

మద్రాసు, సెప్టెంబరు 24: శ్రీ కామరాజ్ స్థానే మద్రాసు రాష్ట్రానికి కొత్త నాయకుని ఎన్నుకోడానికి శాసనసభ కాంగ్రెస్ పార్టీ సమావేశం రాజాజీహాలులో ఈ అపరాహ్నం ప్రారంభమైంది. సభ్యులలో చాలమంది హాజరైనారు.

ప్రస్తుత ఆర్థిక విద్యాశాఖామంత్రి శ్రీ భక్తవత్సలం ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం కనిపిస్తున్నది.

కలకత్తాకు రాష్ట్రపతి రాక

గవర్నర్ ప్రభృతులస్వాగతం

కలకత్తా, సెప్టెంబరు 24: రాష్ట్రపతి డా. ఎస్. రాధాకృష్ణన్ నేడు ఢిల్లీనుంచి విమానంలో ఇక్కడకు వచ్చారు. వారు నగరంలో ఒక్కరోజు ఉంటారు.

డమ్ డమ్ విమానాశ్రయంలో డా. రాధాకృష్ణన్‌కు పశ్చిమ బెంగాల్ గవర్నర్ కుమారి పద్మజానాయుడు, ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్, ఇతరమంత్రులు స్వాగతం చెప్పారు.

రాష్ట్రపతి నేటి మధ్యాహ్నం "నిఖిల భారత్ వంగ భాషాప్రచార సమితి" స్నాతకోత్సవానికి అధ్యక్షత వహిస్తారు. ఆ తరువాత ప్రముఖ నవలాకారుడు శ్రీ శరత్ చంద్ర చటర్జీ స్మారక చిహ్నంగా దక్షిణ కలకత్తాలో నిర్మింపనున్న భవనానికి శంకుస్థాపన జరుపుతారు.

ఇబ్సెన్ ఉత్తరాలు

ఓస్లో, సెప్టెంబరు 24: ప్రఖ్యాతనాటకరచయిత హెన్రిక్ ఇబ్సెన్ వ్రాసిన ఉత్తరాలు కొన్ని ఇచ్చట ఒక పాడుపడిన భవనంలో దొరికాయి. ఆ యింటిని పునర్నిర్మించడానికి ముందు, దాన్ని గారించారు. అందులో ఈ ఉత్తరాలు లభించాయి.

మాస్కో, సెప్టెంబరు 24: అమెరికాలో ఇన్ఫ్లుయెంజా వ్యాధిగ్రస్తులు... శ్రీ సంబంధి ఇంజనీర్కుగాని, సాంకేతికులుగాని 27 లక్షమందిదాకా వున్నారు.

కుక్కలపై చైనా కసి

లే, సెప్టెంబరు 24: టిబెట్టులో ఆ దేశ ప్రజలపై చైనాగక, ఆ దేశంలోని కుక్కలమీదగూడా చైనాకమ్యూనిస్టులు పగబట్టి కసి అధికం అయిపోయింది. సామాన్య మానవులు వుండే బీదకాలనీల్లోగూడా గాలిపటాలు, తదితరాలు అధికారులు టిబెట్టులోని చుట్టూరుకం కుక్కలను అన్నింటిని పరలోకానికి పంపేయిస్తున్నారు.

టిబెటన్‌లు ఎవ్వరూ కుక్కలను పెంచుకోరాదు. అవి చైనా కమ్యూనిస్టుల దృష్టిలో పాత భూస్వామిక వ్యవస్థకు గుర్తులు. అందువల్ల కుక్కలను సరుగు పెంచుతున్నా, వారు ఎటి. సరుగుపుచ్చి అధికారులకు ఎక్కడగింటి పడ్యాలని చైనాను పీలుస్తున్న కమ్యూనిస్టు అధికారులు ఒకశాసనం చేశారు.

ఇందులో అసలుదమాన్యం వేరేవుంది. టిబెట్టు కుక్కలు అపురూపమైనవి. వాటికి బయటినుంచి ధర అధికమైనది. వాటిని టిబెటన్‌లు బయటికి దొంగచాటుగా రవాణాచేసి, చైనా అధిపత్యంపై పోరాటం సాగిస్తున్నవారికి, వాటి అమ్మకంలో వచ్చే డబ్బుతో సహాయంగా అభినవ చేస్తున్నారేమోనని చైనీయ ప్రతినిధులు భయపడుతున్నారు.

ప్రపంచం అంతటా టిబెట్టు కుక్కకు మంచిగిరాకీ వున్నది.

అందువల్ల చైనా ఇప్పుడు టిబెట్టులో "కుక్కల మరణ హోమోద్యమాన్ని" ప్రారంభించింది.

కుక్కలను తరలించడానికి చేసిన సంచి పిల్లలూడా దిగుమతి చేయడం మొదలైనది.

ఇంకోదొంగనోట్ల చలామణి కేసు

బెజవాడలో ఒకరు, చౌటపల్లిలో ఇంకొకరి అరెస్టు: బ్లాకులు స్వాధీనం

విజయవాడ, సెప్టెంబర్ 24.

దొంగ కరెన్సీనోట్లను చలామణిచేయడంలో పేరుబడ్డవ్యక్తిని క్రైమ్ బ్రాంచి పోలీసులు మొన్న ఇక్కడ అరెస్టుచేశారు. కృష్ణాజిల్లా గుడివాడతాలూకా చౌటపల్లిలో మరొక వ్యక్తిని అరెస్టుచేశారు.

145 దొంగ నూరురూపాయలనోట్లను, నూరు, పది, ఐదురూపాయల నోట్లను అచ్చువేసేందుకు ఉపయోగించే బ్లాకులను, ప్రూఫులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

అరెస్టు చేయబడినవారిని పోలీసు నిర్బంధములో ఉంచడమైనది.

ధూమపాన అవరోధం

లోకమంతా యాష్-ట్రేయేనా!



మీ చుట్టు ప్రక్కలగల ఏ వస్తువుల మీదనైనా సిగరెట్ బూడిదను దులపరాని మీ మర్యాదైన అలవాట్లు ప్రశంసనీయం. ఆష్-ట్రే మీకు కనిపించక పోతే, దానిని అరుగుట చాలా మంచిది. కాలుచుంటే పీకలను అగ్గిపెట్టెలోగాని మరెక్కడైనాగాని వేసి నొక్కుట, మాయుట, ప్రమాదకరం.

ధూమపానమునకు, బహూకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి

పనామా



ఇవి చిరరి దమ్ము వరకూ మంచివి

ప్రత్యేక సంప్రదాయ కర్తలు: గోల్డన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, లండన్-E8.

భారతదేశమందు ఇబ్బి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT 614 TEL. Greenl' Advtg.

మద్రాస్ వార్తలు

టి. టి. కృష్ణమాచారి

మద్రాస్, సెప్టెంబర్ 23: కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి తమిళనాడు కాంగ్రెసు సమావేశము సందర్భమున 29 వ తేదీన ఇక్కడికి వస్తారు, అక్టోబరు 2 వరకు ఇక్కడే వుంటారు.

నగరంలో ట్రాఫిక్‌కు బృహత్ ప్రణాళిక

మద్రాస్, సెప్టెంబర్ 23: అమెరికన్ ట్రాఫిక్ ఇంజనీర్లు శ్రీ నిల్టన్ స్మిత్, శ్రీ మార్షల్ టబే కార్పొరేషన్, రహదార్ల శాఖ, పోలీసుశాఖ ఉద్యోగులతో సర్వ అ జరిపారు. ప్రస్తుతము ప్రయోగము రెండు పథకాలు పరిశీలించే విధంగా పనిలో ట్రాఫిక్‌కు ఒక బృహత్ ప్రణాళిక తయారు చేయించాలని యోచిస్తున్నారు. ఈ అమెరికన్ నిపుణులు భోంబాయికి ఒక ప్రణాళికను తయారు చేసి పెట్టారు.

సాయినిలయంలో మహాసమాధి ఉత్సవాలు

మద్రాస్, సెప్టెంబర్ 24: శ్రీ సాయిబాబా భక్తసమాజం ఆధ్వర్యాన సెప్టెంబర్ 28 వ తేదీ సాయంత్రము 4 నుంచి రాత్రి 10 వరకు షేనాయ్‌నగర్, సాయినిలయంలో శ్రీ సాయిబాబా మహాసమాధిపుణ్యవాలుదుగుతాయి. 27 వ తేదీ ఉదయం 11 గంటల నుండి వేదపఠనం అన్నప్రదానము జరుగుతుంది. 28 సాయంత్రము 6 గంటలకు జరిగే సభకు న్యా. శ్రీ పి. ఎస్. కైలాసం అధ్యక్షత వహిస్తారు. శ్రీయుతులు టి. పురుషోత్తం, బి. ఎస్. రెడ్డి, ఆకిన్, కె. ఎస్. రామస్వామి శాస్త్రి, కె. కృష్ణన్‌లు ఉపన్యసిస్తారు.

వర్గప్రకటనలు

ఏజంట్లు కావలెను

శాలువలు, చీరలు విక్రయించుటకు పార్ట్-టైమ్ ఏజెంట్లు కావలెను. హిందీ లేక ఇంగ్లీషులో వివరములకు, శాంపిల్సుకు వ్రాయండి: Gaudsun Mills, 367, Industrial Area A, Ludhiana.

ఏజెంట్లు కావలెను

'మార్స్' వాచీలకు ఆర్డర్లు బుక్కుచేయుటకు ఏజెంట్లు, సేల్స్‌మెన్ కావలెను. మంచి కమిషన్ సుమారు రు. 20/-వరకు గిట్టును. పెట్టుబడి లేదు. భాధ్యతలేదు. ఉచిత కాటాలాగువకు వెంటనే వ్రాయండి. Mars Enterprises (India), 62, Ghoga Street, Fort, Bombay-1.

షార్ట్‌హాండ్ బుర్రలు

తెలుగు 3/, హిందీ 3/, ఇంగ్లీషు 3/, కన్నడ 2/50, ఏడెడ్జెన 4/ పోస్టుఫీ. అడ్వాన్స్ 1/ పెరుగు శివరామయ్య, టీచరు, అదోని.

మిల్లు అమ్మకం

ఏలూరులో యు. 3½ ల స్థలములో నిర్మింపబడిన శ్రీ కన్యకాపరమేశ్వరి బాయిల్డు రైసు అండ్ గ్రౌండునట్టు ఆయిలుమిల్లు ఉమ్మడముగకు సిద్ధముగా యున్నది. రోజు 1కి సుమారు 400 బస్తాల ధాన్యం పుష్పాదు లేక పచ్చిబియ్యం తయారుచేయుటకు మిషనరీ యెక్విప్‌మెంటుయున్నా, రోజు 1కి సుమారు 200 డబ్బాలు వేరుశనగనూనె తయారుచేయగల 4 యెక్కు పెల్లర్లు, ఫిల్టరు ప్రెస్సు, 100 H. P. బాయిలరు వగైరా మిషనరీ యెక్విప్‌మెంటుయున్నా, సుమారు 35 వేల బస్తాలు నిల్వచేసుకొనుటకు వీలుబడు గోదాములు కలిగియున్నది. కావలసినవారు యీ దిగువ అడ్రసువారిని కలుసుకొని అన్ని వివరములు మాట్లాడుకొనవచ్చును.

కొత్తపాను సీతారామయ్య అండ్ సన్సు
ఏలూరు, } కొత్తపాను వారివీధి,
తి. 21-9-63 } ఏలూరు (ప.గో.జిల్లా)

ఆంధ్రా యూనివర్సిటి, వాల్తేరు

డిగ్రీలు, సైటిల్సు, పోస్టుగ్రాడ్యుయేటు డిప్లొమాలు ఇచ్చుటకై రాబోవు కాన్వకేషన్ 1963 డిసెంబరు 14 వ తేదీ శనివారము సా॥ 5 గం॥లకు వాల్తేరువందలి యూనివర్సిటీ కాంపస్‌నందు జరుపబడును. ఈ కాన్వకేషన్‌లో సమక్షమున గాని లేక పరోక్షమున గాని తమ డిగ్రీలు లేక సైటిల్సు లేక పోస్టుగ్రాడ్యుయేటు డిప్లొమాలు తీసికొనగోరు అభ్యర్థులు నిర్ణీత దరఖాస్తు ఫారములలో 1963 నవంబరు 22 వ తేదీన గాని, అంతకు ముందుగా గాని తమ దరఖాస్తులను పంపుచూ, సదరు దరఖాస్తులో కూడా నిర్ణీత ఫీజు చెల్లించి పొందిన చలానా కూడా జతపర్చి పంపవలెను.

1963 నవంబరు 22 వ తేదీకి దరిమిలా వచ్చిన దరఖాస్తులు నిరాకరింపబడవచ్చును. కనుక అభ్యర్థులు తమ దరఖాస్తులను తగుమైనంత ముందుగానే పంపకోరడమైనది. అట్లు చేసిన దరఖాస్తు ఫారములను యూనివర్సిటీ ఆఫీసు నుండి స్వయంగాగాని పోస్టుద్వారాగాని తెప్పించుకొనవచ్చును. ఈ ఫారములకై వ్రాసే ప్రతి పుత్రములో కూడా స్వంత అడ్రసు గలిగి తగిన స్టాంపులు అంటించిన కవరు కూడా జతపర్చి పంపవలెను.

స్వంత అడ్రసు, తగుమైన స్టాంపులు చేసిన కవరు లేకుండా అప్లికేషను ఫారములకై పంపు దరఖాస్తులు గమనింపబడవు.

సమక్షములో డిగ్రీలు తీసికొనువారికిన్నీ మరియు పరోక్షములో డిగ్రీలు తీసికొనువారికిని రెండు వేరు వేరు దరఖాస్తులు గలవు. కాబట్టి దరఖాస్తు ఫారములకై వ్రాయు అభ్యర్థులు తమ డిగ్రీలు కాన్వకేషనులో సమక్షమున తీసికొనాలో లేక పరోక్షమున తీసికొనాలో తెలుపవలెను. (అర్థరుతో)

జే. వి. గోపాలస్వామి,
వాల్తేరు. } రిజిస్ట్రారు
18-9-63 } యూనివర్సిటీ ఆఫీసు.

వ్యవసాయవృత్తిలో అంధులకు శిక్షణ

భారతప్రభుత్వ పథకం: అమెరికా బ్రిటిష్ సంస్థల సహాయ సహకారాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23: గ్రుడ్డివారికి వ్యవసాయంలో శిక్షణ ఇచ్చేందుకు వీలుగా భారతప్రభుత్వం ఒకపథకాన్ని తయారుచేసి దాన్ని అమలు జరపడానికి సంకల్పిస్తున్నది.

అంతేగాక అంధబాలురకు, బాలికలకు విద్యా సౌకర్యాలను విస్తరింప చేయడానికి గూడా ఆలోచిస్తున్నది.

ఈ పథకాన్ని అనుసరించి అంధులైన బాలబాలికలను సూమూలు ప్రాథమిక పాఠశాలల్లో ప్రవేశించడానికి వీళ్ళు కల్పిస్తారు, తక్కిన అంధుల పిల్లలతోటే వారికి గూడా చదువు చెబుతారు. ఇందుమూలంగా అంధులకు వేరే పాఠశాలలు ఏర్పాటు చేసే వత్తిడి అవసరం తీరిపోతుంది. అంతేగాక అంధులకు మంచి దృక్పథం ఏర్పడుతుంది.

ప్రస్తుతం దేశంలో 100 దాకా అంధుల పాఠశాలలు వున్నాయి. 4500 మంది వాటిల్లో విద్యను అభ్యసిస్తున్నారు. కాని ఇప్పుడు ప్రభుత్వం ఈ కొత్త పథకం ద్వారా 1964 జులై మొదలు 7 ఏళ్ళలోగా 9వేల మంది అంధులైన బాలబాలికలకు విద్యాసౌకర్యాలు కల్పించాలని ఆలోచన చేస్తున్నది.

ఈ కార్యక్రమం నిర్వహణలో భారత ప్రభుత్వానికి రెండు అంతర్జాతీయ వ్యవస్థలు సహాయం: సహకారం వెరపుతున్నాయి. తక్కిన ఆసియా దేశాలన్నింటికి ఆదర్శంగా వుండే విధంగా ఈ కార్యక్రమాన్ని నడిపించాలని వీరి ఆలోచన ఆదర్శంగా వుంది.

భారత ప్రభుత్వానికి ఈ వ్యవహారంలో సహాయంచేస్తున్న సంస్థలు ఇవి (1) అమెరికా అంధుల సహాయసంస్థ (2) అంధుల సహాయంకోసం ఏర్పడిన రాయల్ కామన్‌వెల్త్ సొసైటీ.

ఈ రెండు సంస్థల ప్రతినిధులైన శ్రీయుతులు బ్రి ప్పెన్, జఫీశాలిస్‌బరీలు నేడు ఈ కార్యక్రమం వివరాలను గురించి కేంద్ర విద్యాశాఖసమష్టి సలహాదారుడు శ్రీ ఎల్. కె. కపూర్‌తో చర్చించారు.

అంధులలో యువజనులకు, పెద్దవారికి, వ్యవసాయంలో శిక్షణ ఇవ్వడానికి గూడా ఒక కార్యక్రమం సిద్ధం చేయబడింది. ఆఫ్రికాలో కొన్ని దేశాలలో ఈ కార్యక్రమం జయప్రదంగా పని చేస్తున్నట్లు శ్రీ శాలిస్‌బరీ తెలియజేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో అంధులకు స్థానికంలో ఉపయోగంలోవున్న పనిముట్లను వాడటంలో, ఉపయోగించడంలో శిక్షణఇస్తారు. దున్నడం, పార ఉపయోగించడం, కలుపుతీయడం, వంటలు వండించడం—మొదలైన వాటిల్లో తరిఫీదు ఇస్తారు. ఒక సంవత్సరం ఇట్లా శిక్షణ ఇచ్చి, ఆతర్వాత, భూములో కుదురుకు పోయేందుకు; వ్యవసాయం చేసుకుంటూ జీవించేందుకు సరిపోయే ధనసహాయం చేస్తారు.

ఇట్లా ప్రస్తుతం 50 మంది అంధ యువజనులకు, పెద్దవారికిశిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

మశూచి నిరోధానికి టీకాల మందు

ఆరోగ్యసంస్థ ప్రాంతీయ సంఘం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23, ఆగ్నేయాసియాదేశాలు మశూచి నివారణోద్యమాలు నిలుపుదలంతంగా సాగించేందుకు బాగా అభివృద్ధి చెందిన దేశాలు పాడి టీకాల మందు సప్లయి ద్వారా తోడ్పడాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రాంతీయ సంఘం విజ్ఞప్తిచేసింది. పెద్ద మొత్తాలలో ఈమందు అవసరమని, ఉష్ణదేశాలలో దీని ప్రాముఖ్యం కలదని తెలిపింది. మశూచి కేవలం ఆగ్నేయాసియా కే గాక ప్రపంచానికే ప్రమాదకరమని ఈ సంఘం హెచ్చరించింది. నిరుడు ఆగ్నేయాసియాలో మొత్తం 40 వేలమందికి మశూచి సోకగా 10 వేల మంది మరణించినట్లు డైరెక్టరు శ్రీ సి. మణి తెలియజేశారు.

'ప్రతిఇంట స్వేచ్ఛాజ్యోతి వెలుగుతూ ఉండాలి' రోటరీగవర్నర్ శ్రీ దోషి ఉద్బోధ

(వరంగల్ విలేఖరి)

గుడివాడ, సెప్టెంబర్ 22: రైఫిల్ చేట్టి శత్రువులతో పోరాడేందుకు, అవసరమయితే మాతృదేశ' రక్షణలో ప్రాణార్పిం చేందుకు ప్రతి ఒక్కరు సంసిద్ధంగా వుండాలి. అని రోటరీగవర్నర్ శ్రీ మహిభాయ్ ఎన్. దోషిమొన్న ఇక్కడ శరత్ టాకీసులో జరిగిన సభలో చెప్పారు.

ఆయన ఇంకాయిలా అన్నారు: మహాత్మా గాంధి వెలిగించిన 'స్వేచ్ఛ'జ్యోతి ప్రతిఇంటా వెలుగుతూ వుండేట్లుచూడాలి. ప్రతి ఒక్కరు జాతీయగీతాన్ని పాడటము నేర్చుకోవాలి. అమెరికా ఉనికిలో లేకుండా పోయినట్లు, కోటిరూపాయల విలువచేసే 'ఎక్స్‌రే' యంత్రాలు, పిల్లలపాత్రలు పుస్తకాలకు కొగితము వగైరాలపై సుంకాలను మినహాయించాలని వివిధ స్థాయిలలో ప్రభుత్వానికి లోటేరియనులు, తదితర ప్రముఖులు విజ్ఞప్తిచేయాలి."

రోటరీ గవర్నర్ 4 గురు కొత్తసభ్యులచే శ్రీయుతులు డా. టి, ఎల్. వెరుమాళ్ళు, బి. అర్జునరావు, కె. టి. కృష్ణమూర్తి, ఎన్. నారాయణరావుగార్లచే సభ్యత్వ స్వీకారము చేయించారు.

అంతకుముందు అధ్యక్షుడు శ్రీ టి. వి. పురుషోత్తమరావు గవర్నర్‌కు, రోటరీ శ్రీ ఎ. ఎస్. ఎస్. పిలాబెడ్‌కు స్వాగతంచెప్పి, నిత్యసేవ పోరీ ప్రాజెక్టుకుగాను విరాళాన్ని 'చెక్కు' సమర్పించారు. శ్రీ ఉమామహేశ్వరరావు గవర్నర్‌ను సభ్యులకు, అపూరాలకు పరిచయముచేశారు. కార్యదర్శి శ్రీ ఎ. రామమోహనరావు వందన సమర్పణచేశారు. శ్రీ దోషి దంపతులకు విందుచేశారు.

సరంగల్ జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్లు

వరంగల్, సెప్టెంబరు 19: గత ఆదివారం జరిగిన వరంగల్ జిల్లా సహకార బ్యాంకు వార్షికసభలో బ్యాంకు నూతన డైరెక్టర్లుగా క్రిందివారు ఎన్నికైనారు: శ్రీయుతులు మధుసూదనరెడ్డి, జేతి కేశవరెడ్డి, ఎర్రబెల్లి వెంకట్రామ సర్వయ్య, జి. లింగమతిరెడ్డి, కె. కేశవరెడ్డి, బి. జనార్దన్‌రెడ్డి, గండి సత్యనారాయణరావు, కె. గోపాలరావు, పి. జనార్దన్‌రెడ్డి, ఏనుగుల లక్ష్మారెడ్డి, వెంకటరెడ్డి, సంతం పోచయ్య, సంతోష చక్రవర్తి, వెంకటకిష్టం, చంద్రయ్య.

వివిధ సహకారసంఘాలకు ఇచ్చిన బుణాలు సకాలంలో చెల్లించబడక పోవటంవల్ల బ్యాంకు అభివృద్ధి కుంటుపడుతున్నదని వార్షిక నివేదికలో పేర్కొనబడినది. (స్వ. వి.)

రాజమహేంద్రవరంలో సన్మానం

గుడివాడ, సెప్టెంబరు 23: సుప్రసిద్ధ సినిమా నటి, శ్రీమతి రాజమహేంద్రవరం, ఉత్తమనటుడుగా వేషధారి అవార్డు పొందిన శ్రీ బందా కనకలింగేశ్వరరావుగార్లు గుడివాడ విచ్చేసిన సందర్భములో శ్రీరామ విలాససభవారు శ్రీ వెంకటేశ్వరథియేటర్స్‌లో సభ జరిపి శ్రీ కె. హెచ్. భూషణరావుగారి అధ్యక్షతను సన్మానించారు. శ్రీ రామవిలాస సభ అధ్యక్షులు శ్రీ లెల్లపల్లి శివప్రసాదరావు సభ్యులను సభకు పరిచయంగావించగా కార్యదర్శి శ్రీ జి. యస్. ఎల్. ఆంజనేయులు సభ తరపున సన్మానపత్రములు సమర్పించారు. శ్రీ బందా కనకలింగేశ్వరరావు తమకుచేసిన సన్మానమునకు కృతజ్ఞతలు తెల్పుతూ ప్రాచీన, ఆధునిక నాటకరంగములు వివరించి శ్రీ రామవిలాససభవారు నాటకరంగమును పునరుద్ధరించవలసినదిగా విజ్ఞప్తిచేశారు.

శ్రీమతి రాజమహేంద్రవరం శ్రీరామ విలాస సభవారి కార్యక్రమమును కొనియాడుతూ, గుడివాడలో థియేటర్ కట్టుటకు సంకల్పిస్తే తాము తగురీతిగా సహాయము చేయగలమన్నారు. కార్యదర్శి శ్రీ జి. యస్. ఆర్. ఆంజనేయులుగారి అంతర్యామినందనములతో కార్యక్రమం ముగిసింది.

కెన్యా, భారత హాకీజట్ల నాల్గవ టెస్టుమ్యాచి సెప్టెంబర్ 15-న నైరోబీలో జరిగింది. ఈ మ్యాచిలో ఎవరూ గోలుచేయలేదు. ఆట ప్రారంభంకావటానికిముందు భారతజట్టు, నైరోబీలోని భారత కమీషనర్ శ్రీ ఆర్. కే. టాండన్‌కు (ఎడమ) పరిచయం చేయబడ్డది.

రవిరాయ్ అరెస్టు: జామీనుపై విడుదల

సోషలిస్టుపార్టీ కార్యదర్శి

అలహాబాదు, సెప్టెంబరు 23: అఖిలభారత సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రవిరాయ్‌ను నేటిరాత్రి మధ్యప్రదేశ్ పోలీసులు భారత రక్షణ నిబంధనల ననుసరించి అరెస్టు చేశారు.

డా. రాం మనోహర్ లోహియాకు వీడ్కోలు యివ్వటానికి శ్రీరాయ్ రైల్వేస్టేషనుకు వెళ్లి నప్పుడు స్థానిక పోలీసుల సహాయంతో మధ్యప్రదేశ్ పోలీసులు వారిని అరెస్టుచేశారు.

ఇండోర్‌నుండి వెలువడే సోషలిస్టు పార్టీ హిందీ వారపత్రిక 'చౌఖంబా'లో అభ్యంతరకరమైన ఒక వ్యాసాన్ని ప్రకటించినందుకు వారిని అరెస్టుచేసినట్టు పోలీసులు తెల్పారు.

శ్రీ రాయ్ ఆ పత్రిక సంపాదక వర్గంలో ఉన్నారు. వారిని జామీనుమీద విడచి పెట్టారు.

కార్మికోద్యమశిక్షణ తరగతులు

కోయంబత్తూరు, సెప్టెంబరు 23: భారత, శ్రీ లంక, మలయా సీయాలలో దీ కార్మికసంఘాల ప్రతినిధులకు తమిళంలో మొదటి ప్రాంతీయ కార్మికోద్యమం తరగతులను వేడిక్కడ సింగనల్లూరువద్ద ప్రారంభించారు. స్వేచ్ఛాకార్మిక సంఘాల అంతర్జాతీయ సమాఖ్య ఆధ్వర్యాన రెండువారాలపాటు ఈ తరగతులు నిర్వహింపబడుతున్నవి. శ్రీ లంక నుంచి 6 గురు, మలయాసియానుంచి 9 మంది భారతజాతీయ కార్మిక కాంగ్రెసు, హింద్ మజ్దూరుసభలకు చెందిన 10 మంది వీటిల్లో పాల్గొంటున్నారు.

కార్మికోద్యమం—ప్రజాస్వామ్యం, కార్మిక ఆర్థికసూత్రాలు, కార్మిక శాసనాలు, విధులు, అంతర్జాతీయ కార్మికోద్యమం, సమష్టిబేరం పద్ధతులు, గురించి శిక్షణ నిస్తారని సమాఖ్య ఆసియాప్రాంత విద్యాశాఖాధికారి డైరెక్టరు శ్రీ వి. ఎస్. మాధుర్ తెలియజేశారు.

ప్రతినిధులకు శ్రీ పి. ఎస్. చిన్నాదురై స్వాగతమిచ్చారు. మలయాసియాలో కార్మికుల సంఖ్య భారత్‌కంటె చాలా తక్కువే అయినా కార్మికోద్యమం అక్కడే బాగా సాగుతోందని చెప్పారు. శ్రీ జి. రామానుజం, శ్రీ జేప్పు ముర్రే, ప్రసంగించారు.

సవరణ

ఈ 24 వ తేదీపత్రికలో కాకినాడకు అదనంగా 10 ట్రాన్సిమిటర్లు సప్లైచేయనందింగా పురపాలక ప్రతినిధివర్గం రాష్ట్ర విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజనీరును కోరినట్లు ప్రకటించబడినది. పురపాలక ప్రతినిధివర్గం కోరినది ట్రాన్స్‌ఫార్మర్లనీ, ట్రాన్సిమిటర్లు కాదని గమనించవలెను. —సం॥

మార్కెట్‌ధరలు

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, సెప్టెంబర్ 24:

వెండి కిలోగ్రాం	రు. 240.00
వెండి (చిల్లరధర) (10 గ్రాములు)	రు. 2.45

వేరుశనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (100 కిలోగ్రాములు) రెడి	రు. 185.00
వేరుశనగ పిండి 72 కిలోగ్రాముల బస్తా	రు. 30.50
ఆముదం (100 కిలో గ్రాం) తిరువత్తూరు	రు. 145

వేరుశనగ కాయలు

మేలురకం వంట 80 కిలోగ్రాం	
బోల్డు	80-00
నువీరియర్	82-00
శీతకాలపు వంట	80-00

కొబ్బరినూనె (16.5 కిలోగ్రాం)

క్విలన్ యం. యన్.	రు. 52-00
ఆరోవ్	రు. 51.00
రాజా	రు. 51.00

న్యూయార్క్ పతిమార్కెట్

న్యూయార్కు, సెప్టెంబర్23: డిశంబరు వాయిదా ధరలు నేడు ఇలా వున్నవి:

ప్రారంభం ధర	33.41
ముగింపు ధర	33.38

స్వర్ణమండలి స్థానే వ్యవహర్తనియామకం

నిబంధనలకు సవరణ: పాతనగలు మార్చి కొత్తవి చేయటానికి సర్టిఫికెట్లు

స్వర్ణకారులు పని ప్రారంభించవచ్చు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:

సువర్ణ నియంత్రణ మండలిస్థానే ఒక పాలకోద్యోగిని నియమించటానికి, 14 వన్నెకంటె ఎక్కువ స్వచ్ఛతగల నగలను అదే స్వచ్ఛతగల నగలుగా తిరిగి చేయించేందుకు అనుమతించటానికి ప్రభుత్వం యిటీవల తీసుకున్న నిర్ణయాన్ని అమలుజరపటానికి వీలుగా సువర్ణనియంత్రణ ఉత్తరువులు సవరించబడ్డాయి.

కేంద్ర రెవెన్యూబోర్డు సభ్యుడు శ్రీ బి, యన్. జెనర్జీని సువర్ణ నియంత్రణ వ్యవహర్తగా నియమించినట్లు అధికారిత్వా వేడుక ప్రకటన జరిగింది. ప్రస్తుతానికి ఆయన తన యితరవిధులతోపాటు వ్యవహారాలను గూడా చూస్తారు.

ఇప్పుడు సవరించబడిన యీ నిబంధనల క్రిందవ్యాపారులుగా యింతవరకు లైసెన్సులు పొందని చిన్నచిన్న స్వర్ణకారులకు యోగ్యతా పత్రాలు—సర్టిఫికెట్లు — జారీ చేస్తారు.

అప్పుడు వారు, వ్యాపారస్థుల వద్దనుంచి బంగారాన్ని శుద్ధిచేసే వారివద్దనుంచి తప్ప యితరులనుంచి 14 వన్నెకంటె ఎక్కువ స్వచ్ఛతగల నగలను తీసుకొని కొత్త నగలు తీసుకొని కొత్తనగలు చేయవచ్చు. అయితే అట్లా చేయటంలో యీ కొత్తనగ లేక నగల స్వచ్ఛత, బంగారపు మొత్తము, పాతనగ యొక్క స్వచ్ఛత, బంగారపు మొత్తాలను నిండరాదు.

సర్టిఫికెట్ల మంజూరు

చిన్న చిన్న స్వర్ణకారులకు సర్టిఫికెట్లు మంజూరు చేయటానికి, రద్దుచేయటానికి, తగిన పరిశీలనకు తీసుకునే కొన్ని ఆంశాలు గూడా యివ్వబడు సవరించబడిన నిబంధనలలో నిర్దేశించబడ్డాయి. పాతనగలు మార్చి కొత్తవి చేసే పనిని సులువుచేయటంకోసం చిన్న స్వర్ణకారులు తమవద్ద కొంత మంచిబంగారాన్ని అట్టిపెట్టుకోటానికి అనుమతించటం జరుగుతుంది. నగలను తిరిగి చేయటంలో 100 గ్రాముంచరకు వీరు తమవద్ద బంగారం ఎప్పుడూ ఉంచుకోవచ్చు.

సర్టిఫికేట్ పొందటానికి 1963 డిశంబర్ 31 లోగా ఒక రూపాయి చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు ఫారాలు, సర్టిఫికెట్ ఫారాలు ముద్రించి పంపిణీ చేయటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే యీ పర్మానికి చెందిన పనివారికి తక్షణం కొంత సదుపాయం కల్పించటంకోసం, వారి దరఖాస్తులు పరిశీలించి, సర్టిఫికెట్లు జారీ చేసేలోగా పాతనగలను తిరిగి చేసేసనని ప్రారంభించటానికి వారిని అనుమతించాలని నిర్ణయించారు.

రక్షణ నిబంధనలలో కొత్త ప్రకరణం

సువర్ణ నియంత్రణ ఉత్తరువుకు సంబంధించిన భారత రక్షణ నిబంధనలకు (1963) ఒక నూతన అధ్యాయాన్ని యిప్పుడు ప్రవేశపెట్టారు. ఈ నూతన అధ్యాయంకింద చిన్న చిన్న స్వర్ణకారులకు సర్టిఫికెట్లు జారీ చేస్తారు.

'సువర్ణ నియంత్రణ ఆశయం మంచిదే'

శ్రీ కోటక్ అభిప్రాయం

బొంబాయి, సెప్టెంబర్ 23: సువర్ణ నియంత్రణ ఉత్తరువుల ఆచరణలో ఎదురైన చిక్కులను అధిగమించాలంటే ప్రజలకు తదనుగుణంగా బోధించి, స్వర్ణకారుల పునరావాసానికి సాధ్యాసాధ్యమైన పథకాన్ని అమలుజరుపవలసి ఉంటుందని సువర్ణనియంత్రణ మండలి అధ్యక్షుడు శ్రీ జి. బి. కోటక్ నేడిక్కడ స్పష్టంచేశారు.

మండలితో తమకుగల తొమ్మిదిమాసాల అనుభవాన్నిబట్టి పరిశీలించినప్పుడు, యీ నియంత్రణలోని ఆశయము సరియయినదిగానే తనకు గోచరించిందని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన వెల్లడించారు.

ప్రజలకు నచ్చజెప్పి స్వర్ణకారుల పునరావాసానికి ధైర్యంగా పథకాన్ని అమలుజరుపటంలో సహేతుకమైన పద్ధతిపై కృషి జరుగనందుకు ఆయన విచారం వెలిబుచ్చారు. ఈ పనిని త్రోసిపుచ్చటం జరగదనే ఆశిస్తున్నానన్నారు.

భారతప్రభుత్వం తన విధానాన్ని స్వేచ్ఛగా మార్చుకోవచ్చునని, ప్రభుత్వ విధానాన్ని గురించి — వెనుకటి విధానంగాని, ప్రస్తుత విధానంగాని — ఏదైనా చెప్పటానికి తనకు యిష్టంలేదని శ్రీ కోటక్‌తెలిపారు.

బెజవాడలో ఎలెక్ట్రిక్ ట్రాఫిక్ సిగ్నల్

పోలీసు డి. ఐ. జి. చే ప్రారంభోత్సవం

విజయవాడ, సెప్టెంబరు 24: విజయవాడలో ప్రధానమైన, ఎక్కువ రద్దీగావుండే రోడ్లు కూడలిలో ఏర్పాటుచేసిన ఎలెక్ట్రిక్ (ట్రాఫిక్ సిగ్నల్‌కు ఆంధ్రప్రదేశ్ పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ప్రహ్లాద సింగ్ గతరాత్రి ప్రారంభోత్సవం చేశారు.

సిగ్నల్ ప్రారంభోత్సవానంతరం, పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్, ఎం. ఎ. ఖుద్దూస్ ప్రథమంగా కారునడుపుకొని పోయారు.

ఎలెక్ట్రిక్ ట్రాఫిక్ సిగ్నల్ ఖరీదు రు 3 వేలు. ఈ సిగ్నల్ పరికరాన్నిటిని స్థానిక రోటరీక్లబ్‌వారు, క్లబ్ అమలు జరుపుతున్న సమాజ సేవాపథకంక్రింద ఉచితంగాయిచ్చారు.

ప్రారంభోత్సవానికి ముందు శ్రీ ప్రహ్లాద సింగ్ రోటరీక్లబ్ పక్షాల నుద్దేశించి పువ్వన్నిమ్మా, రోటరీక్లబ్‌లాంటి సాంఘిక సంస్థలు రోడ్లపై తిరిగే ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు తెలియచేయడంలోనూ, వారిలో పౌరభావం కల్పించడంలోను ఎంతేని తోడ్పడగలవన్నారు.

రాజధాని వార్తలు

హైదరాబాద్, సెప్టెంబరు 23: ఇనాళ ఉదయం గవర్నరు సలాల్‌ఉద్దీన్ బోర్డు సమావేశానికి అత్యధికత వహించారు.

ఉద్యోగులు-ఉద్యోగాలు

హైదరాబాద్, సెప్టెంబరు 23: ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చల సంపాదకుడు శ్రీ యం. వి. శాస్త్రి 1964 నవంబరు 17 నుండి ఉద్యోగమునుండి విరమిస్తారు.

కార్యదర్శిగా నియమించే నిమిత్తము శ్రీ జి. యం. శాస్త్రిసేవను ప్రాగాబూల్సు వార్సరేషన్ ఆఫీసులో వుంచారు.

శ్రీ వి. శ్రీనివాసాచారి, ఆర్థికశాఖలో డిప్యూటీ కార్యదర్శిని గుంటూరు జిల్లాకలెక్టరుగా నియమించారు.

శ్రీ డి. యల్. నరసింహంను, శాసనసభ అసిస్టెంటు కార్యదర్శిగామార్చి వారిని శాసన పరిషత్ అధ్యక్షునికి పర్సనల్ అసిస్టెంటుగా నియమించారు.

సాధారణ పరిపాలనాశాఖలో డిప్యూటీ కార్యదర్శి శ్రీ ఎస్. వి. జాంబు బ్రహ్మణ్యను సహకారసంస్థల జాయింటు రిజిస్ట్రారుగా నియమించారు. వారు కొంతకాలం శిక్షణలో వుంటారు.

శ్రీ యం. భూత రాజురావును శ్రీ జాంబు బ్రహ్మణ్యస్థానే సాధారణ పరిపాలనాశాఖలో డిప్యూటీ కార్యదర్శిగా నియమించారు.

త్రివర్ణరంగం

హైదరాబాద్ వైఫల్యం

అంతరసంఘ జూనియర్ క్రికెట్ మ్యాచీలో మద్రాస్ గెలుపు: రమేష్ సెంచరీ

మద్రాస్, సెప్టెంబర్ 23:

తొలి బాట్సుమన్ ఆర్. రమేష్ సాధించిన అజేయమైన సెంచరీ, సత్యేందర్ సింగ్ అద్భుతంగాచేసిన 53 పరుగులు, మదరాసుకు, హైదరాబాదుపై ఎనిమిదివికెట్ల విజయాన్ని చేకూర్చిపెట్టాయి. మెరీనావద్ద జరిగిన యీ అంతరసంఘాల జూనియర్ క్రికెట్‌మ్యాచి నేడిక్కడ పరిసమాప్తమైంది.

రమేష్, హైదరాబాదుపై ఆడటం యిదే ప్రథమం.

జాగ్రత్తగాను, ధాటీగాను ఆడిన ఎం. ఏ. బేగ్, హైదరాబాదు, ఎనిమిదికి 122 నుంచి, తొమ్మిది వికెట్లు 172 పరుగులకు చేరుకోటానికి తోడ్పడ్డారు. ఆయన 191 నిముషాల్లో 74 పరుగులుచేసి, స్కోరు 200 లయ్యేటట్లు చేశారు.

హైదరాబాద్, ఆ క్రితంరాత్రి ఎనిమిది వికెట్లకు మొత్తం 129 పరుగులుచేసి ఉండగా బేగ్, ఎడ్వర్డ్సులు, రెండవ ఇన్నింగ్స్‌లో గొప్పగా వుంజుకొని 82 నిముషాల్లో 50 పరుగులు కూర్చారు.

స్కోరు: హైదరాబాద్ మొదటిఇన్నింగ్స్: 126.

మద్రాసు మొదటి ఇన్నింగ్స్: 148.

హైదరాబాద్: రెండవ ఇన్నింగ్స్—హైదర్ 32; ఆజాం 15; జమీర్ 25; ఎస్. ఏ. బేగ్ 74; ముష్టాక్ 2; సుల్తాన్ సిరీస్ 0; మహేష్‌మోహన్ 6; లక్ష్మణ్ 1; భాదర్‌హుస్సేన్ 4; ఎస్ ఎడ్వర్డ్స్(నాటవుట్) 18; జైవంత్‌రావ్ 17; ఎక్స్‌ట్రాలు 6; మొత్తం—200.

బౌలింగ్ వివరాలు: రాజారావ్ 16-5-41-2; వెంకటాచార 7-0-31-0; జేప్సుపేలు 12-4-21-1; వెంకటరాఘవన్ 23-5-65-5; సత్యేందర్‌సింగ్ 19-5-26-5; వైద్యనాథన్ 4-1-10-0.

మద్రాసు (రెండవ ఇన్నింగ్స్)—వరసగా శివయ్య (రన్ అవుట్) 0; రమేష్ (నాటవుట్) 100; యస్. రాజేంద్రన్ 9; సత్యేందర్‌సింగ్ (రిటైర్డ్) 53; రాజారావ్ (నాటవుట్) 14; ఎక్స్‌ట్రాలు 3; మొత్తం (రెండువికెట్లకు) 179.

బౌలింగ్ వివరాలు: ఎడ్వర్డ్స్ 9-1-39-1; జైవంత్‌రావ్ 12-0-37-0; జమీర్ 3-0-12-0; ఎం. ఏ. బేగ్ 2-0-12-0; మహేష్ మోహన్ 3-0-30-0; లక్ష్మణ్ 4-0-23-0; ముష్టాక్ 5-0-23-0.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

గురువారం, సెప్టెంబర్ 26

హైదరాబాద్-

దక్షిణ ఆఫ్రికా బహిష్కృతికి సమితిలో భారత్ మద్దతు

శ్రీమతి విజయలక్ష్మి ప్రకటన: జాతి విచక్షణ దురాక్రమణ కంటే నీచం

వాషింగ్టన్, సెప్టెంబరు 23. ఐక్యరాజ్య సమితి నుంచి దక్షిణాఫ్రికాను బహిష్కరించాలంటూ ప్రపంచసంస్థలో ఏదైనా ప్రతిపాదనవస్తే భారతదేశం అందుకు అనుకూలంగా ఓటు చేస్తుందని భారత ప్రతినిధివర్గం నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

దక్షిణాఫ్రికాపైన అలాంటిచర్య తీసుకోవాలని సమితిలోని ఆఫ్రికా రాజ్యవర్గం కొంతకాలంగా వాదిస్తూనేఉన్నా, ఆ ప్రతిపాదన వల్ల భారతదేశం వైఖరి ఏమిటో ఇంతకు ముందు ఖచ్చితంగా తెలియలేదు.

గత శుక్రవారంనాడు సమితి సర్వ ప్రతినిధి సభలో దక్షిణాఫ్రికా ప్రతినిధి ప్రసంగం చేయడానికి నిల్చోగానే, ఆఫ్రికారాజ్యాల నాయకత్వాన సభ్యులలో అధికసంఖ్యాకులు నిరసన సూచనగా సమావేశంనుంచి నిష్క్రమించారు. భారతదేశంకూడా ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నది.

ఒక టెలివిజన్ కార్యక్రమంలో నలుగురు విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీమతి విజయలక్ష్మి ఈ ప్రకటన చేయవలసి వచ్చింది. వారు అమెను ఇలా ప్రశ్నించారు: విశ్వజనీనత సూత్రాన్ని అనుసరించి చైనాను సమితిలో స్థానం కల్పించటం అవసరమనీ, అది జరిగితేనే దానిని సంస్కరించే వీలు కుంటుంటుందనీ వాదిస్తున్న భారతదేశం, దక్షిణాఫ్రికాను బహిష్కరించాలన్న ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ ఓటుచేయవలసిన అవ్యాకుల లేదా?

శ్రీమతి విజయలక్ష్మి ఈ ప్రశ్నకు సమాధానమిచ్చుతూ దక్షిణాఫ్రికాను బహిష్కరించాలన్న ప్రతిపాదనకు అనుకూలంగా భారతదేశం ఓటుచేయగలదనీ, అదేశంలో ప్రస్తుతం వెలకొన్న పరిస్థితి ఏదేశంలో జరిగిన దురాక్రమణ కన్నాకూడా అధ్వాన్నమైనదనీ తెల్పారు. కేవలం బహిష్కరించినంతమాత్రాన సాధించేది ఏమీ ఉండదనీ, అయితే సమితిలో ఆఫ్రికా వాణి బలవత్తరమైనదనే విషయం మరింత స్పష్టంగా తెలుస్తుందనీ వివరించారు.

శ్రీమతి విజయలక్ష్మి ప్రకటన పాశ్చాత్య వర్గాలలో కొంత సంచలనం కలిగించవచ్చునని భావింపబడుతోంది. ఆఫ్రికారాజ్యాలు దక్షిణాఫ్రికాను బహిష్కరించాలన్న ప్రతిపాదనే కనుక తీసుకువస్తే, భారతదేశం దానిని బలపరచకపోవచ్చునని ఇంతవరకూ వీరు (పాశ్చాత్య వర్గాలు) నమ్ముతూవచ్చారు.

విలేకరులు శ్రీమతి విజయలక్ష్మిని అడిగిన మరొక వివాదగ్రస్తమైన ప్రశ్న దక్షిణాఫ్రికా త్యాగంలో కొద్దులను అణచివేయడానికి జరుగుతున్న ప్రయత్నానికి సంబంధించినది. అదేసమయంలో సంభవించిన పరిణామాలు భారతదేశానికి బాధకలిగించినమాట వాస్తవమే అయినా, అది అత్యంత సున్నితమైన అంతరంగిక సమస్యగా భారతదేశం భావిస్తోందనీ, ఆ సమస్యను అయిటవారి జోక్యంలేకుండా దక్షిణ వియత్నాంప్రభుత్వం, ప్రజలు పరిష్కరించుకోవాలని వాంఛిస్తున్నదనీ శ్రీమతి విజయలక్ష్మి తెలియజేశారు. సమితి చర్చనీయాంశాల జాబితాలో దక్షిణ వియత్నాం సమస్యనుగూడా చేర్చాలని పట్టుబట్టిన 14 రాజ్యాలలో భారతదేశంకూడా ఒకటి అయినందువల్ల శ్రీమతి విజయలక్ష్మి ఇప్పుడిచ్చిన సమాధానం అకస్మాత్తుగా కనిపించటంలేదు.

మరికొన్ని ప్రశ్నలకు ప్రత్యుత్తరంగా శ్రీమతి విజయలక్ష్మి రగుల విషయాలు చెప్పారు. (1) తటస్థవిధానం: తటస్థవిధానాన్ని అనుసరించి ఉండరాదేలో భారతదేశం పరిస్థితి ఇప్పటికంటే అధ్వాన్నంగా ఉండేది (2) భారత-రష్యా సంబంధాలు: భారత దేశానికి సోవియట్ యూనియన్ లో సన్నిహితము, సంతోషదాయకము అయిన సంబంధాలు ఉన్నాయి. సోవియట్ యూనియన్ భారతదేశానికి, ఆయుధాలు, అదితర సహాయం అర్థింపజేస్తోంది (3) గత సంవత్సరం అక్టోబరులో చైనీయుల దురాక్రమణను ఎదుర్కొనడానికి భారతదేశం సంసిద్ధంగా లేకపోవడానికి కారణం: ఈ సమస్యను భారత పార్లమెంటులో మాజీ రక్షణమంత్రి, ప్రస్తుత రక్షణమంత్రి, ప్రధానమంత్రులూగూడా బాహాటంగా చర్చించారు. నాకు చెప్పడానికి మించి చెప్పవలసింది వేరే ఉదు లేదు (శ్రీమతి విజయలక్ష్మి) భావంలులేదు. వారే ఒక్కవిషయం మాత్రం స్పష్టంగా తెలుస్తూనే ఉన్నదన్నారు. భారతదేశమే కనుక యుద్ధానికి అయత్నమవుతే, ఆదేశం లక్ష్యాభివృద్ధికు టుబడేది అనీ, ప్రజలలో సంక్షోభానికి గురియై పరిస్థితులు జటిలంగా తయారయ్యే పనీ లేమ పరిరక్షించారు (4) చైనా-సోవియట్ తగాదా: అది సిద్ధాంత సంబంధమైనదే కాక భూభాగానికి సంబంధించింది కూడాను. తగాదా తీవ్రతమైనదిగానే ఉన్నా, సాయుధ సంఘర్షణకు దారితీస్తుందని అమ అనుకోనటంలేదు.

పాకిస్తాన్ చైనాలో ప్రాంతరాలం సాగిస్తున్నందువల్ల, చైనా-సోవియట్ దేశాల మధ్య చీలిక ఏర్పడినందువల్ల వచ్చిన అవకాశాన్ని సద్వినియోగంచుకుని భారతదేశం సోవియట్ యూనియన్‌లో మరింత సన్నిహిత సంబంధాలు పెట్టుకుని, ఆ దేశంనుంచి సైనిక సహాయం పొందానికి ప్రయత్నిస్తుందా? అని ప్రశ్నించగా ఇతరుల ఇష్టాలనుంచి ప్రయోజనం పొందటం భారతదేశం అలవాటుగాదనీ, అనేకు, తన ఇరుగుపొరుగు రాజ్యాలకు శత్రుత్వమని తోస్తే ఏదేశంలోనైనా సాధ్యమైనంతవరకు పెట్టుకుంటుందనీ ఆమె సమాధానం చెప్పారు.

ప్రభుత్వ రంగంలో పరిశ్రమల నిర్వహణ

ప్రభుత్వం పొరపాట్లు చేసినటు బక్షీ వప్పుకోలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23: రాష్ట్రంలో నడుపబడుతున్న సంస్థల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం పొరపాట్లు చేసిందని నేడు రాష్ట్ర శాసనసభలో కాశ్మీరు ప్రధాని బక్షీ గులాం మహ్మద్ నేడు వప్పుకున్నారు.

ప్రభుత్వరంగంలోని పరిశ్రమల నిర్వహణను గురించి పరిశీలన చేయటానికి ప్రభుత్వం దత్యర్థు సంఘాన్ని నియమించటమే చేసిన తప్పును వప్పుకున్నట్టు తెలియజేస్తున్నదని వారు తెల్పారు. రాష్ట్రంలోని పరిశ్రమం నిర్వహణాపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ వారీవిషయాలు వెల్లడిచేశారు.

ప్రభుత్వరంగంలోని పరిశ్రమలు నష్టానికి గురుపడబడుతున్నాయంటే అతప్పు పరిపాలక సిబ్బందిదేనని ఆ తప్పులో తమకుకూడా వాటా ఉన్నదని వారు అంగీకరించారు.

పరిస్థితిని చక్కదిద్ది గతంలో చేసిన తప్పులు మళ్లీ రాకుండా చూసుకుంటామని వారు హామీ యిచ్చారు.

ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆఫ్రికా సంఘం సభ

దక్షిణాఫ్రికా పోర్చుగల్ వెలికి మాలీ తీర్మానం

జేనీవా, సెప్టెంబరు 23: వేడిచేత ప్రపంచ ఆరోగ్య సంస్థ తాలుకు ఆఫ్రికా ప్రాంతీయ సంఘం సమావేశంలో మాలీ ఆరోగ్యమంత్రి శ్రీ సోనిన్‌దోలో సమావేశానికి దక్షిణాఫ్రికా, పోర్చుగీసు ప్రతినిధులు హాజరు కావటాన్ని ఆఫ్రికన్ రాజ్యాలు వ్యతిరేకిస్తున్నట్టు తెల్పే తీర్మానాన్ని ప్రతిపాదించారు. దానిలో సభ వ్యవహారాలను ముందుకు పోగనివ్వకుండా అవరోధం చేయవలసి వచ్చింది.

తీర్మానం పై తీవ్రవాదోపవాదాలు చెలరేగాయి, ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరక్టరు జనరల్ డా. ఎం. కాండో సంఘానికి తన స్వరూపాన్ని కాని విధిమావళిని కాని మార్చే పక్కు లేదన్నారు.

ఇంగ్లీష్, ఫ్రెంచి మాట్లాడే ప్రతినిధులు లేని పాఠకాలం నాటి ఈ వాదాలను తమ మధ్యనుండటమని చెప్పారు.

సంఘం సెప్టెంబరు 27 వరకు సమావేశమై అంఫికాతో తన కార్యకలాపాలను నిర్వహించే నిమిత్తం 70 లక్షల డాలర్లకు మించిన బడ్జెటును ఆమోదించవలసి యున్నది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ అధికారులకు ఈ సమస్య పరిష్కారానికి అవకాశం యిచ్చే ఉద్దేశ్యంతో సభావ్యవహారాలను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. సంఘం తిరిగి వేటి మధ్యాహ్నం సమావేశమవుతున్నది.

కలకత్తా, సెప్టెంబరు 23: భారత ప్రభుత్వ లక్ష్యంలో గల నౌకానిర్మాణ సంస్థకు 12500 టన్నుల శక్తిగల మోటారు నౌక మరొకటి "విశ్వమంగళ్" చేర్చబడింది.



అమెపేరు శ్రీమతి ఇన్సీకుర్వో డిప్రిటో, నివాసం: వెంజాలారోని మార్కోబిలియో. వయస్సు 35. నూ వెగని కార్మికునితో జరిగిన తొలి వివాహంలో సంతానం లయిదుగురు. రెండోవివాహంలో సెప్టెంబరు 7 న ఆమెకు లయిదుగురు కవలలు పుట్టారు. (చిత్రంలోనివారు) వీరందరూ మంచిస్థితిలో ఉన్నారు. బరువు ఒక్కొక్కరు మూడుపౌనుల ఒక ఔన్సునుంచి—ఐదుగురుపౌనుల ఒక ఔన్సుగా వున్నారు. కాన్పుసమయంలో దగ్గరవున్న లయిదుగురు డాక్టర్లపేర్లు ఈ లయిదుగురు కవలలకు పెట్టారు.

వి. ఓ. ఏ. ఒప్పందం

దేశాయ్‌తో బౌల్స్ చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23: అమెరికా రాయబారి శ్రీ బౌల్స్ నేడు విదేశాంగ కార్యదర్శి శ్రీ ఎం. జి. దేశాయ్‌ను కలుసుకున్నారు. వారిరువురు వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందాన్ని గూర్చి చర్చించి ట్టు తెలుస్తున్నది.

ఒప్పందం భారత తటస్థవిధానానికి అనుగుణంగాలేనందున దానిని సవరించాలని భారత్ కోరుతున్నది.

షాంనాథ్ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19: వాయిస్ ఆఫ్ అమెరికాలో ట్రాన్స్‌మిటర్ కొనుగోలుకు చేసుకున్న ఒప్పందం విషయమై భారతదేశ శాంగశాఖ, అమెరికా దౌత్యకార్యాలయం వారి మధ్య చర్చలు జరుగుతున్నాయని అమెరికా ఇంటివరకు ఎటువంటి సమాచారం అప్పుకోలేదని నేడు రాజ్యసభలో రేడియో, సమాచార శాఖ ఉపమంత్రి శ్రీ షాం లాల్ వెల్లడి చేశారు.

కొన్నిషరతులపై అటువంటి ట్రాన్స్‌మిటర్‌ను యిస్తామని ప్రతిపాదన చేశారని ఉపమంత్రి ఒకప్రశ్నకు జవాబిస్తూ వెల్లడి చేశారు.

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిరెన్ మిత్రా

పార్టీచే ఏకగ్రీవంగా ఎన్నిక: అక్టోబరు 2-న నూతన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం

(స్వకీయ విలేఖరి)

భువనేశ్వర్, సెప్టెంబరు 24

ఒరిస్సా ఉపముఖ్యమంత్రి శ్రీ బిరెన్ మిత్రా రాష్ట్ర శాసనసభ కాంగ్రెస్ పార్టి నాయకుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు శ్రీ హఫీజ్ మొహమ్మద్ ఇబ్రహీం నిన్న ఇక్కడ ప్రకటించారు.

కేంద్రమ కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు పరిశీలకుడుగా శ్రీ హఫీజ్ మొహమ్మద్ ఇబ్రహీం ఈ ఎన్నికను జరిపించారు.

నిన్న సాయంత్రం జరిగిన శాసనసభ కాంగ్రెసుపార్టీ సమావేశ ప్రారంభంలో, పార్టీనాయకుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి ప్రతిపాదన చేయబడగా 7 మంది సభ్యులు లేచినిలచి, ఆ ప్రతిపాదనను వ్యతిరేకించారు. ఆ తరువాత పోటీ అభ్యర్థులు—ఉపముఖ్యమంత్రి శ్రీ బిరెన్‌మిత్రా, విద్యామంత్రి శ్రీ పబిత్రమోహన్ ప్రధాన్‌గార్లు — బలాబలాలు తెలుసుకునే నిమిత్తము శ్రీ ఇబ్రహీం రహస్య ఓటింగ్ జరిపించారు, సమావేశానికి, మొత్తం 85 మంది సభ్యులకుగాను 83 మంది హాజరయ్యారు. సభాపతి శ్రీ లింగరాజ పాణిగ్రాహి, శ్రీ అనుప్‌సింగ్‌లేవ్‌లు మాత్రము హాజరుకాలేదు. రహస్యఓటింగ్‌లో శ్రీ బిరెన్ మిత్రాకు 68 ఓట్లురాగా, శ్రీ పబిత్ర మోహన్ ప్రధాన్‌కు 15 ఓట్లుమాత్రమే వచ్చాయి. దరిమిలా సమావేశములో పార్టీ నాయకుని పదవికి శ్రీ బిరెన్‌మిత్రా పేరును ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్ ప్రతిపాదించగా శ్రీ పబిత్రమోహన్ ప్రధాన్ బలపరచారు.

కామరాజ్ పథకం ప్రకారం పార్టీనాయకుని పదవికి తాను అక్టోబర్ 2 వ తేదీన రాజీనామాయిస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ బిజూపట్నాయక్ పత్రికా విలేఖరులకు చెప్పారు.

ఎన్నికయిన వెంటనే సందేశమేదైనా యిస్తారా? అని అడుగగా, శ్రీరామచంద్రుని భరతుడు ఎలా అనుసరించారో అలాగే నేను శ్రీ పట్నాయక్‌ను అనుసరిస్తాను అని శ్రీ బిరెన్ మిత్రాచెప్పారు. వెంటనే మంత్రివదనిర రాజీనామా యిస్తున్నారా? అని శ్రీ పబిత్రమోహన్ ప్రధాన్‌కు అడుగగా, ఈప్రశ్నకి పుత్రన్నములకాలేదనిలయనన్నారు.

శాసనసభ కాంగ్రెసుపార్టీ సమావేశానికి శ్రీ హఫీజ్ మొహమ్మద్ ఇబ్రహీం, పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ బిజయ్‌కుమార్ పాణిగ్రాహి కూడా హాజరయ్యారు.

అక్టోబర్ 2 వ తేదీన తాను రాజీనామా చేయవలసివున్నదని, అనాడే నూతన మంత్రివర్గము ప్రమాణస్వీకారము చేస్తుందని, ఇప్పటికే మంత్రివర్గములో మంత్రులసంఖ్య మూర్చబడకపోవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ చెప్పారు. రాష్ట్రప్రణాళికా బోర్డు అధ్యక్షుడుగా వుండేందుకు శ్రీ బిజూ పట్నాయక్ తమ విజ్ఞప్తిపై అంగీకరించారని శ్రీ బిరెన్ మిత్ర చెప్పారు. సమావేశానంతరం శ్రీ బిరెన్ మిత్రా జయపతికి రాగా వేచివున్న జనసమూహం హర్షధ్వానాలతో ఆయనకు అభినందించారు. శ్రీ హఫీజ్ మొహమ్మద్ ఇబ్రహీంకు పూలమాలలతో ముంచెత్తారు.

అధికార వ్యామోహమే నేటి కాంగ్రెస్‌కు అరిష్టం

కామరాజుపథకంపైడా॥గోపాలరెడ్డివివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబరు 23.

"కామరాజు పథకము నైతికమైనది. మానసికమైనది. అది కాంగ్రెసువారి త్యాగసంప్రదాయానికి అనుగుణముగా వుంది. పార్టీకోసము పదవీత్యాగము చేయడముకూడా ఒకరకమైన సత్యాగ్రహమే మన రాజకీయజీవితాలను సుస్థిరము చేయుటకు దోహదముగా వుండగలదు. ఈనాడు కాంగ్రెసుకు ఎట్టిన అరిష్టము అధికారవ్యామోహమే"నని డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు.

ప్రశ్నలకు సమాధానము ఇస్తూ ఏకమత్యముకోసము తమచేసేకృషిలో దోషములు ఎత్తిచూపించవలసిన అవసరము కలుగవచ్చునని ఏవర్గానికి చెందినా కాంగ్రెసు వాదులు సహచరులపై దెబ్బతీయడము మంచిదికాదని, తమ తగాదాలను కాంగ్రెసు వాదులు రచ్చకు ఈడ్చడము, పత్రికలకు ఎక్కడము మంచిదికాదని శ్రీ గోపాలరెడ్డి అన్నారు పరస్పర సద్భావము, సంస్థ ఎడల ఆదరము వుండాలని చెప్పారు.

డా॥ గోపాలరెడ్డి ఇంకా ఇలా అన్నారు: "ఏకవిత్య సాధనకు నాదు కులతో మాట్లాడుదురాను. అయితే, ఆంధ్ర కాంగ్రెసు వాదులలో సమాధానము కుదుర్చుటను అఖిలభారత కాంగ్రెసు సంఘం పంపుతున్న కేంద్ర రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ ఏమిచేస్తారో చూచి ఆతరువాత వారు ప్రారంభించినకృషిని కొనసాగించవలసి వుంటుంది.

కామరాజు పథకము చాలామంచిది. దానిని శ్రద్ధగా అమలుజరుపుటకు యత్నించాలి. కామరాజు పథకము ప్రధానముగా నైతికమైనది, మానసికమైనది. కాంగ్రెసు త్యాగసంప్రదాయానికి అనుగుణమైనది. పార్టీకోసము పదవీత్యాగము కూడా ఒక రకమైన సత్యాగ్రహము. ఇది మన రాజకీయ జీవితాలు సుస్థిరమవుటకు తోడ్పడుతుంది. ఈ నాడు కాంగ్రెసుకు పట్టిన అరిష్టము పదవీ వ్యామోహము, అధికార వాంఛలే.

నా రాజీనామాను ప్రధానమంత్రి అంగీకరించడము అనుకోకుండా హఠాత్తుగా జరిగినా ఆ విస్మయం నుండి లేదుకొనుటకు అయిదు నిమిషాలు మించలేదు. పార్టీకోసము ఆహ్వానించబడిన నాయకుల ప్రథమ జాబితాలో నా పేరు వున్నందుకు సంతోషించాను. మొదట ఇట్టులో లేకపోతే బాధ కలిగివుండేదేమో, ఒక పనికోసము త్యాగము చేయడము చాలా మంచిది. ఆటువంటి పనిని ప్రజలు హర్షిస్తారు.

మంత్రి వర్గము నుండి ఇష్టంలేని వారిని తొలగించుటకు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఈ అవకాశాన్ని వినియోగించలేదు. మంత్రి వర్గము నుండి ఎవరినైనా సరే తీసివేసే అధికారము ప్రధాన మంత్రికి వుంది. "ఒక విధంగా మిమ్మలను చూస్తే నాకు ఈర్ష్యగా వుంది. ప్రజలలో మీ గౌరవము ఇనుమడిస్తుంది. అనవసరమైతే మరల మంత్రి వర్గములోకి మిమ్మలను ఆహ్వానించవచ్చును" అని ప్రధాన మంత్రి మంత్రివర్గ సమావేశములో చెప్పారు. అందువలన వారు మంత్రులను తొలగించుటకు డొంక తిరుగుడు మార్గము త్రొక్కలేదు. ఈ వ్యవహారానికి ప్రధాన మంత్రి చెప్పేది తప్ప మరొక అర్థము చెప్పకోనవసరము లేదు.

ఉద్యోగము, నాకు మీకు అందరికీ ప్రియమైనదే. 1937 నుండి 20 సంవత్సరాలు ఉద్యోగములోను, జైళ్లలను వున్నాను. ఈ పరిస్థితులలో మొదటి పంక్తిలోనుండి నొకసగానైనా ఎదగడము అదృష్టముగా భావిస్తున్నాను."

కామరాజు పథకానికి లేపిపోని అర్థాలు కల్పించడము భావ్యముకాదనీ, వ్యక్తులలోను, నాయకులలోను పదవీ వ్యామోహములలో సంస్థ సేవపట్ల శ్రద్ధాసక్తులు కలిగించి సంస్థను తద్వారా దేశాన్ని శక్తివంతము చేయడమే ఈ పథకముయొక్క ప్రధానోద్దేశ్యమనీ డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి నిన్న సాయంత్రము ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు నాయకులకు వివరించారు.

సంస్థను సమర్థవంతముగా నడుపుటకు కేంద్ర మంత్రి పదవి విరమించుకున్న డాక్టర్ గోపాలరెడ్డి ఆంధ్రప్రదేశ్ రాజధానికి అరుదెంచిన పందర్భముగా ప్రదేశ్‌కాంగ్రెసు సంఘమువారు నిన్నసాయంత్రము ఆయనకు గాంధీ భవన్‌లో అల్పాహారమిచ్చారు. ఈ విందుకు ఆంధ్రకాంగ్రెసులోని ఉభయ వర్గాలనాయకులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి, సంస్థాపకులు శ్రీయుతులు కాసుబ్రహ్మానందరెడ్డి, నూకల రామచంద్రారెడ్డి, ఎ. సి. సుబ్బారెడ్డి, సీనియర్ అహమ్మదలీ ఖాన్, యం. ఆర్. అప్పారావు, పి. వి. నరసింహారావు, టి. యన్. సదాశివమ్మి, ఎ. బలరామిరెడ్డి, మాజీమంత్రులు శ్రీయుతులు పట్టాభిరామారావు, పీడతల రంగారెడ్డి, పల్లాల్లారి బసవరాజుగారలు శ్రీ మంతెన వెంకట్రాజు, శాసనసభ్యులు, ఇతర ప్రముఖ కాంగ్రెసునాయకులు హాజరైనవారిలో వున్నారు.

గాంధీ భవన్ వద్ద డాక్టరు గోపాలరెడ్డికి ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్య, కార్యదర్శులు శ్రీయుతులు జె. చొక్కారావు పెమ్మరాజు వెంకటరావు గారలు ప్రదేశ్‌కాంగ్రెసు ఆర్గనైజరు శ్రీ శీరం సిద్ధారెడ్డి స్వాగతము పలికారు.

అనంతరము జరిగిన ఇష్టాగోష్ఠి సమావేశములో ముచ్చటిస్తూ డా. గోపాలరెడ్డి సంస్థ శ్రేయస్సుద్వారా సామరస్యాలు తమ విభేదాలను నిమ్మరించి సామరస్యంతో పనిచేయాలని సలహా ఇచ్చారు. కామరాజు పథకము అమలుపై అచటచట చేయబడుతున్న వైపరీత్య వ్యాఖ్యానాలకు అయన వివరాన్ని వెలిబుచ్చారు. కామరాజుపథకాన్ని పాకుగా తీసుకొని శ్రీ నెహ్రూ తనకు గిట్టనివారిని మంత్రివర్గమునుండి తొలగించారనడము దారుణమైన విషయమని అయన అన్నారు. ఆ. భా. కాంగ్రెసు ఇచ్చిన అధికారాన్ని వినియోగించి, సంస్థ శ్రేయస్సును దృష్టిలోపెట్టుకొనిఅఖిలభారతమంగానీనియరు కాంగ్రెసు నాయకులను పదవులనుండి విడుదల చేసి సంస్థసేవకు పురమాయించడము చిత్తశుద్ధితోను, దేశశ్రేయస్సు దృష్టితోను చేసిన నిర్ణయమని డాక్టరు గోపాలరెడ్డి అన్నారు. అందువల్ల మారిన పరిస్థితులలో కాంగ్రెసు వాదులందరు సమైక్యముగాను, సామరస్యముగాను వుండవలసిన అవశ్యకతను వారు నొక్కి వక్కాణించారు.

డాక్టరు గోపాలరెడ్డి ఈ రాష్ట్రానికి చెందిన సీనియరు కాంగ్రెసు నాయకుడైనందున ఆయనే ఆంధ్ర కాంగ్రెసులో సామరస్య సాధనకు పూనుకోవడము బాగుంటుందని శ్రీ మంతెన వెంకట్రాజు సూచించారు. దానికి డాక్టరు గోపాలరెడ్డి జవాబుచెప్పుతూ ఈ సందర్భముగా శ్రీ చవన్ ప్రయత్నాలు సఫల్యాన్ని పరిశీలించవలసి వుంటుందని అన్నారు.

కాంగ్రెసు సోషలిస్టు ఘోరం రద్దయ్యే సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23: కాంగ్రెసు సోషలిస్టు ఘోరంను రద్దుచేస్తారని విశ్వసనీయంగా తెలుస్తోంది.

శ్రీ కామరాజు పథకం మూలంగా నూతన పరిస్థితి ఏర్పడిందని ఘోరం సీనియర్ సభ్యులు భావిస్తున్నారు. అందువల్ల కాంగ్రెసు సంస్థద్వారానే కాంగ్రెసువాదులలో సోషలిస్టు భావాలు ప్రచారంచేసే అవకాశం కలిగిందని కూడా వీరు అంటున్నారు. ఈ విషయం పరిశీలించేందుకు త్వరలోనే ఘోరం సమావేశమవుతుంది.

ఇక పై ఈ సరుకు కాంగ్రెసు పార్టీలో ఒక భాగంగా పని చేయాలన్న ప్రతిపాదన చర్చనీయాంశం అవుతుంది.

సంపూర్ణ రామేశ్వర యాత్ర
వివరాలకు: సీతారామ యాత్రా సెషల్ రిజర్వేషన్, చిత్తూరు బస్టాండు.

కాటేలు ఎగిరిపోతున్నాయ్!
కావాలన్నవారు త్వరపడాలి!
ప్రపంచాన్నంతా వణికించిన
* విషకన్యా క్రిప్టిసీ కీలర్ *
(అత్యద్భుత వాస్తవిక ప్రణయగాథ)
కుదురైన మన్మథ కథనం.
పోలెడు పొమ్మలింపుతో మనోచిత్రం
నెం రు. 1-25 న. పై మాత్రమే.
క్రాంతి పిక్చర్స్,
3, రామలింగంమొదలి వీధి, మద్రాసు-1.

టెండరు నోటీసు

ఆదోని మునిసిపాలిటీ, ఆదోని

ఒంటివిద్దలాగే మరుగునీటి పీపాలను 6 టిన్ పన్నుయిచేయుటకు 5-10-63 రేదీ సాయంత్రము 4 గంటల వరకు యీ క్రింది సంతకముదారునిచే సీలు వేసిన టెండర్లు అందుకొనబడును. పీపాలు సిలిండర్ సరైనవి లేక అందాకారములోనివి పూటూ 1/8" ఎం.ఎస్. స్టీల్ షీట్లతో ఉక్కుచేత పూర్తిగా ఎడూరైన ఎలక్ట్రోడిలో వెల్డింగు చేయబడి, స్క్రూలుతో టెండర్లు, నీరు వదలు పాటనముతో 500 × 19 ఎడివి స్క్రూ మాటిక్ రబ్బరు పెరు చక్రములమీద లిగింపబడియుంటూ, 100 గాలనులు కవసిటీ పారియున్నవిగా దుంపవలెను.

టెండర్లు పెట్టదలచినవారు ఎర్నెస్టు డిపాజిట్ క్రింద రు. 300/- ఆదోని మునిసిపల్ ట్రెజరీలో చెల్లించవలెను.

టెండరు నోటీసు మరియు స్పెసిఫికేషనులు కావలసినవారు దరఖాస్తు చేసి పొందవచ్చును. ఎస్. రామమూర్తి,
మునిసిపల్ కమిషనరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఆబ్ స్ట్రాక్టు

మిలిటరీ—సముద్రపువైపు స్థిరంగా కాల్పుల ప్రయోగములు—1963 నవంబరు 26వ తేదీ నుండి 1963 నవంబరు 28వ తేదీవరకు—(పగలు మరియు రాత్రి కలసి, రోజుల్లో) విశాఖపట్టణము — 1949 సీవర్డ్ ఆర్టిలరీ (ప్రాక్టీస్ అక్టు (సెంట్రల్ అక్టు VIII ఆఫ్ 1949) సెక్షన్ 3 (2) ననుసరించి నోటీసు — ప్రకటన.

1949 సీవర్డ్ ఆర్టిలరీ ప్రాక్టీస్ అక్టు (సెంట్రల్ అక్టు 8ఆఫ్ 1949)సెక్షన్ 3 సబ్ సెక్షన్ (2) ననుసరించి యీ నోటీసు ఆంధ్రప్రదేశ్ గజెట్‌నందు ప్రథమదఫా ప్రకటించిన తేదీలగాయతు రెండు వెలు గడచిన తరువాత, సదరు సెక్షన్‌లోని సబ్‌సెక్షన్ (i) ననుసరించి, యీ క్రింది షెడ్యూలులో వివరించిన ప్రాంతమునందు 1963 నవంబరు 26 వ తేదీలో ప్రారంభమై 1963 నవంబరు 28 వ తేదీలో అంతమగు కాలమందు పగలు మరియు రాత్రి పూర్తిదినమంతయు, సముద్రపువైపు స్థిరంగుల ప్రయోగము చేసికొనుటకు ఉత్తర్వులు జారీచేయ సంకల్పించియున్నామని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు యీ నోటీసుద్వారా ప్రకటిస్తున్నారు.

షెడ్యూలు

సముద్రపువైపు స్థిరంగుల కాల్పుల ప్రయోగములు జరిగినపుడు సముద్రము దాని సమీప మందలి భూభాగ విస్తరములు.

ఎ. భూభాగ విస్తీర్ణము

విశాఖపట్టణము—2, మహారాణిపేట యందు కోస్టల్ బ్యాటరీ లోనైనవందలి భూవిస్తీర్ణ మంతయు,

బి. సముద్రభాగ విస్తీర్ణము

పడమర వైపున: విశాఖపట్టణము బ్యాటరీనుండి తిన్నగా లాంగ్ 83°, 18', 24" లాట్ 17°, 42', 03" మీదుగా వైరుదిమూలము లాగ్ 83°, 18', 07" లాట్ 17°, 41', 30" వరకు పొడిగింపబడిన గీతననుసరించియు,

దక్షిణ వైపున: పాయింట్ 83°, 18', 07" లాట్ 17°, 41', 30" మీదుగా ఉత్తరపువైపు లాంగ్ 83°, 18', 07" లాట్ 17°, 30', 30" వరకు పొడిగింపబడిన గీత ననుసరించియు,

తూర్పువైపున: పాయింట్ 83°, 18', 07" లాట్ 17°, 30', 30" నుండి తిన్నగా, ఉత్తరపువైపున లాంగ్ 83°, 30', 18" లాట్ 17°, 34', 04" వరకు పొడిగింపబడిన గీత ననుసరించియు,

ఉత్తరపు వైపున: పాయింట్ 83°, 30', 18" లాట్ 17°, 34', 04" నుండి ఉత్తరపువైపున 83°, 32', 04" లాట్ 17°, 46', 54" వరకు పొడిగింపబడిన గీతననుసరించియు.

(ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఉత్తర్వు ప్రకారము, వారి పేరుతో)

సయిద్ హషీమ్ అలీ,
ప్రభుత్వ డిప్యూటీ కార్యదర్శి,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్



రైల్వేమంత్రిగా శ్రీ హెచ్. సి. దాసప్ప (ఎడమవైపువారు) ప్రణాళికలమంత్రిగా శ్రీ హెచ్. ఆర్. భగత్ (కుడివైపువారు) అధికారప్రమాణం స్వీకరించినతర్వాత రాష్ట్రపతిలోను, ప్రధానమంత్రిలోను కలిసివున్నప్పుడు తీసిన చిత్రం.

శ్రీ హెచ్. సి. దాసప్ప

కాబినెట్ హోదాలో రైల్వేమంత్రిగా నియమితుడైన శ్రీ హెచ్. సి. దాసప్ప కాలు తిరుగని కాంగ్రెస్ యోధుడు. అయితే మైసూర్ ప్రజానాయకుడు. శ్రీ దాసప్ప కూర్గులోని సెర్కారలో 1894 డిసెంబర్ 5 న జన్మించారు. 1916లో మదరాసు ప్రెసిడెన్సీ కళాశాలనుంచి పట్టభద్రుడై బొంబాయి విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రాన్ని అభ్యసించి యల్. యల్. బి. డిగ్రీ గ్రహించారు. మైసూర్‌రాష్ట్రంలో ప్రాక్టీసుచేసి ప్రముఖ న్యాయవాదిగా ప్రసిద్ధి చెందారు. 1922లో మైసూర్ ప్రజాప్రతినిధిసభకు ఎన్నికైనారు. తరువాత 1922 నుంచి 1938 వరకు మైసూర్ శాసనపరిషత్తు సభ్యులు.

శ్

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ ఆశ్వయుజ
శుద్ధ సప్తమి
1963సం॥ సెప్టెంబరు 25 బుధవారం
బు॥ నక్షత్రమి సా. 5-16. వ్యేష్ట
వ. 12-3కు. వర్జ్యం రా 8-19 ల
11 5 కు.
శు॥ అష్టమి సెప్టెంబరు 26 గురువారం
గు॥ అష్టమి సా 6 57కు మూల
వ. 2-56కు వర్జ్యం వ. 1-11 ల
2-56 కు.



ఆంధ్రపత్రిక

ఒరిలేయిన మిషనరీంచి
నరవర యుత్సియిను తన బిడ్డలకగు డా
వారులకు వని చేయుటకై
కరాయణము పరమదర్శ పథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ ఆశ్వయుజ
శుద్ధ సప్తమి
బుధవారం

శాంతి భద్రతలు

రాష్ట్రంలో పోలీసుశాఖ నిర్వహణపైనా శాంతి భద్రతల రక్షణపైనా జరిపిన పరిశీలన ద్వారా తేలిన కొన్ని అంశాలను అధికారిత్వా ప్రకటించడం జరిగింది. అయితే ఆ వివరాలు పూర్తిగా గాక సంక్షిప్తంగా మాత్రమే ప్రకటితమైనాయి. అందువల్ల ఇది మొత్తంమీద స్థూలమైన పరిశీలనేగాని ఏ జిల్లాకు ఆ జిల్లాను తీసుకొని జరిపిన సమగ్రమైన పరిశీలన కాదేమో నపిపిస్తుంది. మరి అట్లా చేస్తేనేగాని రాష్ట్రంలో నేరాలు ఎట్లా జరుగుతున్నాయి, ఏయే జిల్లాలలో పరిస్థితి మెరుగుగా వున్నది, ఎక్కడలేనిదీ మొదలైన విషయాలు బాగా స్పష్టపడవు.

ఇప్పుడు ప్రకటించిన ఈ సంగ్రహ నివేదికను బట్టి రాష్ట్రంలో శాంతి భద్రతల రక్షణపూర్తిగా సంతృప్తికరంగా సాగుతున్నదనే నిర్ణయానికి రావడానికి ఆధారం కన్పించదు. శాంతి భద్రతలకు భంగంకల్గించే సంఘటనలు పూర్వంకన్నా ఇప్పుడు కొంతవరకు ఎక్కువగానే జరుగుతున్నట్లు నివేదిక వల్ల వ్యక్తం అవుతుంది. సమ్మెలు రాష్ట్రంలో నిరుటికన్నా అధికమైనాయి; విద్యార్థులలో అశాంతిపెరిగింది. ప్రజల భద్రతకు హానికల్గించే నేరాలు నిరుటికన్నా 13 శాతానికి పైగా పెరిగాయి. ఈ అన్నింటికి మించి రాష్ట్రంలో హత్యలు, ఆత్మహత్యలు ఎక్కువైనట్లు కూడా నివేదిక ఒప్పుకుంటున్నది.

నివేదికలో ఇందుకు కారణాలేమిటో వివరించడం జరగలేదు. ముఖ్యంగా ఆత్మహత్యలు మొదలైన నేరాలు అధికంగా జరుగుతున్నాయంటే, అందుకు ఇతర కారణాల సంగతి ఎట్లావున్నా, ఆర్థిక పరిస్థితులు చాలావరకు ప్రధాన కారణాలని భావించవలసి వుంటుంది. తక్కిన నేరాలకు కూడా ఆర్థికమైన స్థితిగతులే ప్రధానంగా ఆధారం అయి వుంటాయని ఊహించవచ్చు. ఇన్ని సంవత్సరాలుగా ప్రణాళికలపథకాలని అనుసరించి ఆర్థిక సామాజికాభివృద్ధి సాధించినా ప్రజలలో సంతృప్తికి బదులు అసంతృప్తి అధికమైనదనడానికి ఈ నివేదికలో ఇచ్చిన వివరాలకన్నా వేరు వివరాలు అక్కరలేదు. పైగా ఈ నేరాలు కొంతవరకు రాజకీయాలు కూడా కారణం అయి వుండవచ్చు.

కారణాలను వివరించకుండా నేరాల జాబితా ఇవ్వడంవల్ల నివేదిక అసమగ్రమైన దనిపించుకుంటుంది. సమాజంలో వస్తున్న మార్పులతో నేరాలు ఏ విధంగా వాటి వైఖరిలో కూడా మార్పువస్తున్నది. ఆవివరాలన్ని ఇలాంటి నివేదికల ద్వారా వివరించి చెప్పనిపక్షంలో, ప్రజలు వాటి విషయమ్ము ఏమీ తెలియని స్థితిలో వుండిపోవలసి వస్తుంది. అంతేగాక సమాజ ధర్మపరిశోధకులకు ఈ మార్పులను గురించి పరిశీలన చేసి, వాటి నివారణోపాయాల విషయమై తగిన సూచనలు చేయగల సావకాశంకూడా కలగదు.

ప్రభుత్వంవారు కూడా ఈ నేరాల వ్యవహారాన్ని జాగ్రత్తగా ఆలోచించాలి; నేరాలు ఎందుకు అధికం అవుతున్నాయి? వాటిని పెరగకుండా చేయాలంటే ఏమిచేస్తే బాగుంటుంది అనే అనేక విషయాలనుగట్టిగా శ్రద్ధగా పరిశీలించవలసి వుంటుంది; అన్నిటికంటే ముఖ్యం ఈ నేరాల పెరుగుదలకు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, పాగిస్తున్న సంస్కరణలు, రాజకీయమైన విభేదాలు ఎంతవరకు కారణాలో పరిశీలనచేయించి, ఆ పరిశీలనా ఫలితాలను బట్టి నవ్యమైన పద్ధతులను, మార్గాలను ఏర్పాటు చేసుకోవలసివుంటుంది. అంతేగాక పాత పద్ధతులకు సవరింపేట్లు తయారైన మన శిక్షా స్మృతిలోకూడా యథోచితమైన, కొత్త పరిస్థితులను అనుసరించిన మార్పులు చేసుకోడానికికూడా అప్పుడు వీలవుతుంది.

ఉప్పు ఎగుమతి: కనీసంగో సూచన

రసాయనిక పరిశ్రమల విస్తరణ ముఖ్యం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23: దేశానికి కావలసిన ఉప్పు ఉత్పత్తిని పెంచి ఎగుమతి చేయడానికి కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో నేడు కేంద్ర సలహా మండలి సమావేశం ప్రారంభిస్తూ సూచించారు.

ఉత్పత్తి పెంచటం నిరుద్యోగాన్ని పారద్రోలటంలో ఉపకరించటమే కాక విదేశీ ద్రవ్యార్జనకు కూడా ఉప్పు ఉత్పత్తి బాగా పెంచాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఉప్పు ఎగుమతి ఎక్కువ చేయాలంటే ఏమిచేస్తే బాగుంటుంది అనే అనేక విషయాలనుగట్టిగా శ్రద్ధగా పరిశీలించవలసి వుంటుంది; అన్నిటికంటే ముఖ్యం ఈ నేరాల పెరుగుదలకు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, పాగిస్తున్న సంస్కరణలు, రాజకీయమైన విభేదాలు ఎంతవరకు కారణాలో పరిశీలనచేయించి, ఆ పరిశీలనా ఫలితాలను బట్టి నవ్యమైన పద్ధతులను, మార్గాలను ఏర్పాటు చేసుకోవలసివుంటుంది. అంతేగాక పాత పద్ధతులకు సవరింపేట్లు తయారైన మన శిక్షా స్మృతిలోకూడా యథోచితమైన, కొత్త పరిస్థితులను అనుసరించిన మార్పులు చేసుకోడానికికూడా అప్పుడు వీలవుతుంది.

శాంతి భద్రతలకు భంగం కల్గించే నేరాలు ఎక్కువగా జరుగుతున్నట్లు నివేదిక సూచన

రసాయనిక పరిశ్రమల విస్తరణ ముఖ్యం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23: దేశానికి కావలసిన ఉప్పు ఉత్పత్తిని పెంచి ఎగుమతి చేయడానికి కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో నేడు కేంద్ర సలహా మండలి సమావేశం ప్రారంభిస్తూ సూచించారు.

ఉత్పత్తి పెంచటం నిరుద్యోగాన్ని పారద్రోలటంలో ఉపకరించటమే కాక విదేశీ ద్రవ్యార్జనకు కూడా ఉప్పు ఉత్పత్తి బాగా పెంచాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఉప్పు ఎగుమతి ఎక్కువ చేయాలంటే ఏమిచేస్తే బాగుంటుంది అనే అనేక విషయాలనుగట్టిగా శ్రద్ధగా పరిశీలించవలసి వుంటుంది; అన్నిటికంటే ముఖ్యం ఈ నేరాల పెరుగుదలకు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, పాగిస్తున్న సంస్కరణలు, రాజకీయమైన విభేదాలు ఎంతవరకు కారణాలో పరిశీలనచేయించి, ఆ పరిశీలనా ఫలితాలను బట్టి నవ్యమైన పద్ధతులను, మార్గాలను ఏర్పాటు చేసుకోవలసివుంటుంది. అంతేగాక పాత పద్ధతులకు సవరింపేట్లు తయారైన మన శిక్షా స్మృతిలోకూడా యథోచితమైన, కొత్త పరిస్థితులను అనుసరించిన మార్పులు చేసుకోడానికికూడా అప్పుడు వీలవుతుంది.

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షునిగా మెహతా

సంఘం సభ్యులకు ప్రధానిచే పరిచయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23: నేడు ప్రణాళికాసంఘం సభ్యులందరూ సమావేశమైనప్పుడు ప్రధాని శ్రీ నెహ్రూ సంఘం ఉపాధ్యక్షునిగా నియమితులైన శ్రీ అశోక్ మెహతాను సభ్యులకు లాంఛనప్రాయంగా పరిచయం చేశారు.

శ్రీ మెహతా రేపటినుంచి అధికారాన్ని స్వీకరించవలసివుంటుంది. వారు భారత ప్రతినిధిగా సభ్యులుగా సమితి సర్వసభ్య సమావేశంలో పాల్గొంటున్నారు. అక్కడనుండి వచ్చిన తర్వాత రెండువారాల వ్యవధిలో వారు ఉపాధ్యక్ష పదవిని స్వీకరిస్తారని ప్రధాని సభ్యులకు తెల్పినట్లు తెలుస్తున్నది.

శ్రీ నెహ్రూ కొత్త ప్రణాళిక మంత్రి శ్రీ బి. ఆర్. భగత్‌ను కూడా అభినందించారు. ప్రస్తుతం సంఘం ఉపాధ్యక్షునిగా పని చేస్తున్న శ్రీ బి. ఎల్. నందా సభ్యునిగా కొనసాగుతారని ప్రధాని తెల్పారు.

చైనా మళ్ళీ దాడిచేస్తే భారత్‌కు రష్యా మద్దతు

సోవియట్ సరిహద్దు ఉల్లంఘనలపై పెకింగ్‌కు మాస్కో హెచ్చరిక ఆంతర్యం

లండన్, సెప్టెంబరు 24:

చైనా మళ్ళీ భారతదేశంపై దండయాత్రకు దిగితే రష్యా చైనాపై దెబ్బతీస్తుందా?

కొన్నిరోజుల్లో చైనా రష్యా సరిహద్దులను బలవంతపు ప్రకారం ఉల్లంఘిస్తున్నదని, ఆ ధోరణే కొనసాగితే రష్యా 'గట్టి ఎదురుదెబ్బ' కొడుతుందని గతవారం చివరలో సోవియట్ ప్రభుత్వం హెచ్చరించి దానిపై ఇక్కడి పరిశీలకులలో ఈ ప్రశ్న ఉదయించింది.

ఆ రెండుదేశాల మధ్య తగాదాలో ఇప్పటికీ పరిశీలకులూ ఇదే అత్యంత విషమమయిన పరిణామమని ఈ పరిశీలకుల భావం. రష్యా 'దురాక్రమణ' అనే మాటను ఉపయోగించినట్లు కనిపించదు. కాని మొత్తంమీద ఈ ఆరోపణ భావం అదేనేమో అవచ్చు. వాటిమధ్య వచ్చిందికేవలం సిద్ధాంత సంబంధమైన వివాదమాత్రమే కాక, జారీయు ప్రతిష్టా ప్రయోజనాలకు సంబంధించిన ప్రబల సంఘర్షణ కూడానని ఇందులో స్పష్టం అవుతోంది.

'గట్టిగా ఎదురుదెబ్బ కొడ'తామన్న రష్యా హెచ్చరిక పశ్చిమ దృష్టిని ఆకర్షించింది. ఆ ఎదురుదెబ్బ ఏ రూపంలో వుంటుందో వూహించటానికి తగ్గ ఆధారం ఆలోచించటంలేదు. అది దౌత్య సంబంధాల తెంపులు కావచ్చు. లేదా ప్రపంచ కమ్యూనిస్టు మహోద్యమాన్ని ఏర్పాటుచేసి చైనాను మంచిలిపించటానికి ప్రయత్నం కావచ్చు.

క్రెమ్లిన్ అంతరంగాన్ని పరిశీలించటంలో నిష్ణాతుడనిపించుకున్న విక్టర్ జోర్జా 'గార్డియన్' పత్రికలో ఈ విషయమై ఒక వ్యాసం వ్రాస్తూ ఈ దిగువ అభిప్రాయాలు వెల్లడించారు: రష్యా చైనామధ్య సాయుధ సంఘర్షణలు అనివార్యం కావటమే కాదు. వాస్తవంగా సంభవించే వుండవచ్చు. మాస్కోగాని, పెకింగ్‌గాని వాటిని ఇంకా బయటపెట్టి ఉండకపోవచ్చు.

చైనాకు భారతదేశంతో సరిహద్దు సంఘర్షణ పరిణమిస్తున్నట్లరితే రష్యాలో సంఘర్షణ పరిణమిస్తున్నట్లరితే పరికలు కనిపిస్తున్నాయి. హఠాత్తుగా ఇటు చెలరేగినదనే సాకుతో చైనా సోవియట్ భూమిని కొంతను ఆక్రమించుకొని వుంటుందనే రష్యా ప్రకటనకు అర్థంచెప్పకోవచ్చు. భారత-చైనా సరిహద్దు ప్రాంతం మాదిరిగానే చైనా రష్యా సరిహద్దు ప్రాంతం కూడా చాలావరకూ నిర్దిష్టమైనట్టి ఘటనలు అందుచేత చైనా కొంతమేరను ఆక్రమించుకొని ఉండవచ్చు. రష్యా ముందుగా తెలుపకుండా, నిరోధించకపోవటమే తమవాదం సక్రమమనేదానికి సిద్ధమని చైనా వాదించవచ్చు.

రష్యా ప్రకటనలో అత్యంత ముఖ్యమయినది చైనాకు చేసిన హెచ్చరిక. ఈ సరిహద్దు తగాదా సందర్భంలో భారత్ చైనా సరిహద్దు తగాదా ప్రకక్షని తీసుకురావటం మాస్కోనటి పని చేస్తున్నదనే. అందువల్ల ఈ రెండింటినీ బోడించటంలో ఉద్దేశం చైనా భారతదేశం మీదికి పడితే, రష్యా చైనా మీదికి కదులుతుందని సూచించటమేనేమో అవచ్చు. గట్టి ఎదురుదెబ్బ కొడతామని అన్నప్పుడు సరిహద్దుల్లో పుట్టబోయే ఇదేకాదో వేచిచూడవలసివుంది. కాని ఈ సరిహద్దు సమస్య సందర్భంలో రష్యాను సరిస్తున్నదైనా, చారిత్రకంగా ఏర్పడిన సరిహద్దులు చెరిపివేయవలసిన వారిటువంటి భారతదేశపు వైఖరికి చాలాదగ్గరగా వున్నాయి.

"ప్రావ్దా"లో మళ్లీ చైనాపై విమర్శ

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రావ్దా' విస్తృత మళ్లీ చైనా నాయకులను విమర్శిస్తూ ఒక సంపాదకీయ వ్యాసం ప్రచురించింది. 1959 లో అంతర్జాతీయ ఉద్రిక్తతలు తగ్గించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను, భారతదేశపు సరిహద్దుల సమస్యలు సంఘర్షణలను రెచ్చగొట్టటం ద్వారా భగ్నంచేయటానికి చైనా నాయకులు ప్రయత్నించారని ఈ వ్యాసంలో పునరుద్ఘాటించబడింది.

చైనా నాయకులు ప్రపంచ కార్మికుల సంఘీభావ ఆలయాన్ని దూరమై పోయారనీ ఏదేశాంగ విధానంలో సోషలిస్టు వైఖరినుంచి వైదొలగారనీ, శాంతియుత సహజీవనమనే లెనిన్ సిద్ధాంతాలను తులలో తొక్కారనీ ఈ వ్యాసంలో ఉంది.

ఏమైనాసరే ఇదుదేశాన్నికూడా అణ్వాయుధాలు గుప్పించేటట్లు చేసుకోవాలనే తహతహపడ్డానే చైనా నాయకులు అణ్వాయుధపోటువరకు సరిమిత నిషేధపు ఒప్పందాన్ని వ్యతిరేకిస్తున్నారుకూడా 'ప్రావ్దా' విమర్శించింది.

చైనా నాయకులు భారత్ సరిహద్దుల జరిపిన చర్యలు, సోవియట్ సరిహద్దుల ప్రకారం జరిగిన ఉల్లంఘనలు బారీయ ఆంతరార్థ అనేశాయి అనుకోవాల్సివస్తోంది, ఇటు పొరుగుదేశాలలోని ఇతర ప్రజాపక్షాల వ్యతిరేకత కల్గించటానికీ ఉద్దేశించబడినవి కూడా అవచ్చని వ్రాసింది.

క్రుశ్చేవ్ సందేశం

'ప్రపంచ భవిష్యత్తులో చెలరేగటానికి అన్ని నర్మాలు అడినమనుషులూ, సాపాసికులూ, శాంతి వ్యతిరేకులూ పాటమార్చటానికి మీ చేతిలోగల శక్తివంతమైన ఆయుధాన్ని—మాటను ఉపయోగించండి' అని అల్జీరియాలో జరుగుతున్న ప్రపంచ పత్రికారచయితల సమావేశానికి సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ ఒక సందేశం పంపారు. అక్కడాదివున్న 'ప్రావ్దా'లో ప్రచురితమైంది.

'అన్నిసర్మాల సాపాసికులను' అని అయన అనటం చైనా నాయకులను కూడా ఉద్దేశించే నని పరిశీలకులు భావిస్తున్నారు.

కాగా స్వతంత్రమైనదేశాలకు, వలస నిధానంనుంచి విత్యక్షంగానగాని, పరోక్షంగా గానీ ఎట్టి ఒత్తిడిలేకుండా రష్యా సహాయపడ గలదని కూడా శ్రీ క్రుశ్చేవ్ ఈ సందేశంలో హామీ ఇచ్చారు.

జపాన్ కమ్యూనిస్టు పార్టీ కడగండ్లు

అణ్వస్త్ర యుద్ధంయొక్క దారుణ నష్టాలను స్వయంగా అనుభవించిన ప్రత్యేక జపానుకే దక్కి ఉన్నది. మిగతా దేశాలకు అటువంటి సొంత అనుభవంలేదు. తలచుకొంటే భీతి కల్గించే అట్టి ఘోర ఆయుధాలను జపాన్ చవి చూచి ఉన్నది. అంతేకాదు. అణ్వస్త్ర పరీక్షల వలన యేర్పడు పాగ తగులడంవలన కలిగే నష్టాలను కూడ జపాన్ దేశీయులు స్వయంగా అనుభవించి ఉన్నారు. హిరోషిమా నాగసాకి పట్టణాలు అణ్వస్త్రాల వలన నాశనమైన తొమ్మిది సంవత్సరాల తర్వాత చేపలు పట్టుటకై ఉపయోగించు జపానీయుల ఓడ ఒకటి పసిఫిక్ సముద్రంలో చేసిన అణ్వస్త్ర పరీక్షల పొగలో దొరికి కొట్టబడింది. ఈ పొగధూళి యెంత ప్రమాదకరమైనదో ఈ జపానీయులు అనుభవించారు. కాబట్టి అణ్వస్త్ర ప్రయోగం వలన యేర్పడే నష్టాలను గురించి ప్రపంచంలో అందరికన్న జపానీయులు నిపుణులైనారు. అణ్వస్త్రాల వలన కలిగే మృత్యుబాధ, ఇతర బాధలు ఘోరమైనవే; అయినను మిగిలిన సాధారణ యుద్ధ ఆయుధాల వలన కూడ ప్రపంచంలో అంతకు మించిన బాధలు కలిగిన మాట వాస్తవం. 1945వ సంవత్సరంలోను మేనిలోను జపాను దేశపై ఈ సాధారణ ఆయుధాల వలన బోలెడంత బాధ అనుభవించినది. అయితే అటువంటి బాధలు జపాను మాత్రమే కాదు; వార్సా, రాటర్‌డామ్, లండన్, కవెంట్రీ, హాంబర్గ్, డ్రెస్డెన్ పట్టణాలు కూడా అనుభవించాయి.

అణ్వస్త్రాల ఉపయోగంవలన మానవ జాతియే సర్వనాశనమయే పరిస్థితి ఏర్పడవచ్చును గనుక, ప్రస్తుతకాలంలో కలుగకుండానికి వీలయిన యుద్ధభీతికి హిరోషిమా జపానుకేకాక ప్రపంచానికంతకు ఒక చిహ్నమయినది. అందుచేత యుద్ధం కూడదని వారించేవారి కందరకు హిరోషిమా ఒక క్షేత్ర స్థానమయినది. ఒక పట్టణానికి పట్టణమంతా కొద్ది క్షణాలలో భస్మమయి పోయిన స్థానం కనుక ప్రపంచ యాత్రికులందరు ఆ ప్రదేశాన్నికూడా తాము దర్శించదలచుకొన్న చోట్లలో ఒకటిగా లెక్కవేసి కొంటున్నారు.

అణుయుద్ధ మృత్యు తాండవానికి హిరోషిమా ఒక చిహ్నమైనందువలన నానారకపు శాంతి దళాలకు శాంతి సంస్థలకు అది ఒక ప్రధాన ప్రదేశమైనది. ఈ అణ్వస్త్రం హిరోషిమామీద అమెరికా వేసింది

శ్రీ
జి. ఎఫ్. హడ్సన్

గనుక అమెరికాను గర్హించడానికి కూడ హిరోషిమాలో ఒక ప్రధానప్రదేశమైనది. అణ్వస్త్రవ్యతిరేక వ్యవస్థలో ఇటీవల అన్ని వర్గములు సోషలిస్టులు కమ్యూనిస్టులు కలిసి హిరోషిమాలో ఒక సభ ఏర్పాటు [illegible] ప్రపంచ యుద్ధానంతరం జపాను లోపల యుద్ధానంతరం జపాను అమెరికాతో ఒడంబడిక చేసికొని తిరిగి స్వతంత్ర దేశంగా మనుగడ పొందుతున్నది. తన్మూలంగా జపానుకు అమెరికాతో రక్షణ ఒడంబడిక ఉన్నది. అలాగనప్పటికి మొన్న జరిగిన సభలో కమ్యూనిస్టులు అమెరికాను పడతిట్టారు. చిత్రమేమిటంటే రష్యా వాళ్ల దగ్గరకూడ ప్రమత్తం అణ్వాయుధాలు ఉన్నప్పటికీ రష్యా వాటిని శాంతి రక్షణకై ఉపయోగిస్తుందన్నట్లు మాట్లాడారు.

మొన్న హిరోషిమాలో జరిగిన సభలో కమ్యూనిస్టులు అమెరికాను పడతిట్టారు. చిత్రమేమిటంటే రష్యా వాళ్ల దగ్గరకూడ ప్రమత్తం అణ్వాయుధాలు ఉన్నప్పటికీ రష్యా వాటిని శాంతి రక్షణకై ఉపయోగిస్తుందన్నట్లు మాట్లాడారు.

జపాను కమ్యూనిస్టు పార్టీలో చీలికలు ఏర్పడుతున్నందువలన అచ్చట కమ్యూనిస్టుపార్టీ చిక్కులు పాలవుతున్నది. ఈ సంగతి ఇటీవల హిరోషిమాలో జరిగిన అణ్వస్త్ర వ్యతిరేక సమావేశములో స్పష్టంగా వ్యక్తమయింది. పారిశ్రామికంగాను ఆర్థికంగాను జపాను ముందంజ వేస్తున్నందు వలన దేశంలో ఇంతవరకు అల్లరులు అంతగా లేవు. అయినా ఆర్థిక వ్యవస్థలో ఏ మాత్రం చీకాకు కలిగినప్పటికీ, దేశంలో అసంతృప్తి ప్రబలే సూచనలు కన్పిస్తున్నవి. విప్లవాత్మకమైన సోషలిజం స్థాపించాలని అక్కడ కమ్యూనిస్టులు తాపత్రయ పడుతున్నారు. ఇది జరిగినట్లయితే జపాన్‌లోని కమ్యూనిజం ఇందుమించు చైనా కమ్యూనిజంలాగే తయారుకావచ్చు. —సం.]

జపాను అణ్వాయుధ నిషేధ సభవారు ఏర్పాటు చేసినది. వారిలో ఇంతవరకు జపానులోని సోషలిస్టులు కమ్యూనిస్టులు కూడ తోడ్పడ్డారు.

ఈ సంవత్సరం మాత్రం జపాను కమ్యూనిస్టు పార్టీలో చీలిక ఏర్పడినది. అణ్వాస్త్రాలన్నిటిని నిషేధించి గర్హించడమా, లేక పాశ్చాత్య రాజ్యాలవద్ద ఉన్న అణ్వాస్త్రాలను మాత్రం గర్హించడమా అనే ప్రశ్న తలం ఎత్తినది. అందులో కొందరు రష్యాకు అనుకూలురు; మరికొందరు చైనాకు అనుకూలురు. మాస్కోలో జరిగిన అణ్వస్త్ర పరీక్ష నిషేధపు ఒడంబడికను రష్యాకు అనుకూలురు చాల మంచిదని పొగడారు; చైనాకు అనుకూలురు అదంతా మోసమనీ రష్యా అమెరికాకు దాసోహం అంటుదని తెగడారు. చైనీయులు కూడ త్వరలోనే అణ్వాస్త్రాలు చేయదలచుకొంటున్నారు గనుక శాంతి ఉద్యమాలలో పాల్గొనడానికి వాళ్లు తికమక పడుతున్నారు. అణ్వాస్త్రాలన్నీ నిషేధించాలని వాళ్లు ఘోషించలేరు; కాని తాము చేసే అణ్వాయుధాలను అణ్వాయుధ పరీక్షలను మాత్రం నిషేధించ కూడదని చెప్పుకోవలసివస్తుంది.

హిరోషిమాలో జరిగిన అణ్వస్త్ర వ్యతిరేక సమావేశంలో ఈ విభిన్న వర్గాల భేదాభిప్రాయాలు విస్పష్టమయినవి. సోషలిస్టులను కమ్యూనిస్టులను ఏకమత్యంగా ఉంచడానికి వాళ్ల నాయకుడు ప్రొఫెసర్ యూసుయి చేసిన ప్రయత్నాలన్నీ విఫలం అయినవి. ఇరుకక్షాలు ఎప్పుకొనడానికి వీలయేటట్లు తీర్మానాలను ఆయన తయారు చేసి ప్రతిపాదించబోయారు. కాని ప్రయోజనం లేకపోయింది. సోషలిస్టులు తమ నిరసన భావం చూపిస్తూ నిష్క్రమించారు. మిగిలిఉన్న కమ్యూనిస్టులలో కూడ విభిన్న వర్గాలవారు వారివారి భేదాభిప్రాయాలను వెల్లడించారు. అప్పుడప్పుడు ఒకరినొకరు కొట్టుకొనడం దాకా కూడ వచ్చింది. అణ్వాస్త్రాలకు బలియైన ప్రజల జ్ఞాపకార్థం శాంతి సాధనాలను బోధించడానికి ఏర్పరచిన సభలో ఇటువంటి అశాంతికర కార్యాలను చెయ్యడం భావ్యంగాలేదు.

సభను సమావేశం చెయ్యడం అనుకొన్న సమయానికి బరుగలేదు. ఆలస్యానికి కారణం ప్రధాన స్థానాలను ఆక్రమించుకొనడానికి జరిగిన గందరగోళం. యుద్ధానంతర స్థూపానికి ముందున్నదంతా కమ్యూనిస్టు విద్యార్థి బృందం అయిన జెంగకులెన్ అను సంస్థ సభ్యులు ఆక్రమించుకొన్నారు. ఈచుట్టు స్థానాన్నుండి వాళ్లను కదలించడానికి స్పెషల్ పోలీసులను పిలవవలసి వచ్చినది. ఇదంతా అయి, సభ ప్రారంభించిన తర్వాత రష్యన్ ప్రతినిధులు చైనా ప్రతినిధులు ఒకరి నొకరు దూషించుకోవడం జరిగినది. చైనా ప్రతినిధుల నాయకుడు రష్యా ప్రతినిధుల నాయకునికి హిట్లర్ స్టాలిన్ పెట్టి ఇటీవల మాస్కోలో జరిగిన అణ్వాస్త్ర పరీక్ష నిషేధపు ఒడంబడికను గురించి తీవ్రంగా ప్రతిఘటించాడు. దీనికి సమాధానంగా రష్యన్ ప్రతినిధులు అడ్డంగా తిరిగి కూర్చున్నారు.

రష్యా చైనా ప్రతినిధుల నడుమ జపానులో ఉదార స్వభావులకు వచ్చలేదు. యుద్ధ భూమిలో మరణించిన దేశీయుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేయబడిన సభలో పీళ్ల డెబ్బలాడుకొనడం వాళ్లు గర్హించారు. అలాగని, కమ్యూనిస్టులకు జపానులో ప్రాధాన్యం తగ్గి పోతున్న దనుకొనడం పొరపాటు; అంతేకాదు, జపాను యువకులలో ఒక రకమైన విప్లవాత్మకమైన ఉద్రేకం బయలు దేరుతున్నది.

ఒక ప్రత్యేకమైన జపానురకం విప్లవాత్మక సోషలిజం జపానులో విజృంభించే పోకడలు కన్పిస్తున్నవి. వీళ్లు యుద్ధ నిషేధం సమర్థిస్తారు కాని స్వదేశంలో అంతఃకలహాలను నిషేధించేటట్టు లేదు. మార్క్స్ సిద్ధాంతాలను ఒప్పుకొంటారు కాని, ఈ విషయంలో విదేశాల సలహాలను తిరస్కరించేలాగు ఉన్నారు. రష్యా చైనాల రెండిటిలోను వీళ్లకు చైనామీద ఎక్కువ అభిమానం.

ఇటువంటి పరిస్థితిలో దేశంలో విప్లవం కలుగడానికి అవకాశం ఉన్నది. ఇంతవరకు అటువంటి విప్లవం జరుగక పోవడానికి కారణం జపాను ఆర్థికంగాను పారిశ్రామికంగాను ముందంజవేసి ఉండటమే. దేశం ఆర్థికంగా ఏ మాత్రం దెబ్బతిన్నప్పటికీ ఈ అసంతృప్తి వెంటనే చెలరేగుతుంది. ప్రస్తుతపు జపాను ఆర్థిక వ్యవస్థ అమెరికా సహాయంమీద చాలవరకు ఆధారపడి ఉన్నది. కమ్యూనిస్టుల సలహా ప్రకారం అమెరికాతో తెగతెంపులు చేసికొంటే ఆర్థిక వ్యవస్థలో చిక్కులు సంభవించి యేర్పడుతవి. అట్టి సమయంలో విప్లవం జరగడానికి వీలుంటుంది. ఈ విషయంలో జపాను జాగరూకత వహించవలసి ఉన్నది.

—పోలం సరీ ప్.]

ముఖ్యమంత్రి అయిన తొలి మహిళ

సుచేతా కృపలానీ

శ్రీమతి సుచేతా కృపలానీ చరిత్ర సృష్టించింది. భారతదేశంలో ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికైన తొలిమహిళ ఆమే. ఆమె ప్రత్యామ్నాయపద్ధతి దొడ్డదారిన కాదు. ప్రజాస్వామ్యమైన ప్రతికూలాభిప్రాయములనుంచి ఆమె యీస్థానానికి వచ్చిందంటే వ్యాయబుద్ధిగల సమర్థురాలేకాదు కాదు.

సుచేత, అభ్యుదయభావాలగల ఒక బ్రహ్మసమాజకుటుంబంలో జన్మించింది. 1908లో అంబాలాలో ఆమె జననం. ఆమె తాత అమిత ఉదారుడు. వాత్సల్యశీలుడు సంఘసంస్కర్తగా పేరుపొందారు. నవీన సంప్రదాయాలు కరడుగట్టిన బెంగాల్‌లోని చాక్రావర్తగల తన అల్లుడింటికి గృహాన్ని పడిచేపట్టి అయన పంజాబ్ రావటానికి ఇదే కారణము. పంజాబ్ వాతావరణము సరళమైనది. ఆ మె తండ్రి వైద్యశాఖలో పనిచేసేవారు. సంఘ సంస్కరణకు సంబంధించినంతవరకు అయిన పాతకాలపు మనిషి.

తొమ్మిదిమంది సంతానంగల కుటుంబంలో సుచేతయే పెద్దది. ఆమె విద్యాభ్యాసం పంజాబులోను, ఢిల్లీ విశ్వవిద్యాలయంలోను సాగింది. ఆమె కళాశాల జీవితం ప్రభావశీలమైనది. చరిత్ర, రాజకీయ శాస్త్రాలలో ఎం. ఏ. డిగ్రీ గ్రహించింది. ఉపన్యాసాలైన అధ్యయనంలో ప్రథమురాలుగా పట్టభద్రురాలై ఆమె ఒక స్వర్ణపతకం గూడా అధిగమించింది. అటుతరువాత ఆమె కాశీ హిందూ విశ్వవిద్యాలయంలో చరిత్రోపన్యాసకురాలుగా ప్రవేశించింది.

ఆమె కడగొట్టు తమ్ముడు పంచవత్సరవయస్సు ప్రాయంలో ఉండగా తండ్రి మరణించారు. తన సోదరీ సోదరుల పోషణ భారం ఆమె హర్షించవలసి వచ్చింది. సుచేత యీ పనిని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించింది. తన విద్యార్థులనుంచి ఆలోచించకుండానే చెన్నాళ్లకు పెళ్లిళ్లు చేసింది. తరువాత 1936 లో ఆమె ఆచార్య కృపలానీని వివాహమాడింది.

శ్రీ జె. బి. కృపలానీ ఎప్పట్లో కాంగ్రెస్ కార్యదర్శిగా ఉంటూ ఉండేవారు. పిమ్మట 1946-47లో అయన కాంగ్రెస్ అధ్యక్షులైనారు. ఉభయులూ పట్టుదలగల కాంగ్రెస్ కార్యకర్తలే. చెప్పాలంటుంటంలో వారికి దృఢవిశ్వాసాలు ఏర్పడ్డాయి. జవహర్‌లాల్ నెహ్రూ తల్లి పట్టు పట్టటంమాలాంగా వారి వివాహం అసంప్రదాయంలో జరిగింది. శ్రీ నెహ్రూ, జైలునుంచి విడుదలైన రోజులో యీ వివాహం ఏర్పాటైంది.

శ్రీమతి కృపలానీ మొదటి నుంచీ సాంఘిక సేవ చేస్తూనే ఉంది. 1934లో బీహార్ భూకంప బాధితులకు సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తూనే వెనకాల్నే గ్రామాలకు కూడా పనిచేసింది. ముఖ్యంగా ఆమె జరిపినపనుల్లో నల్లనే కాంగ్రెస్ సంస్థ మహిళా విభాగం ఏర్పాటైంది.

స్వాతంత్ర్య పోరాటంలోఆమెప్పుడూ అగ్రగామినే ఉంటూవచ్చింది. 1940 లో డిశెంబరుప్పుడు 14 మాసాపాటు ఆమె జైలు శిక్ష అనుభవించింది. తరువాత 1942 ఆగస్టు ఉద్యమంలో నాయకురాలుగా అరెస్టు యినప్పుడు, రెండుసంవత్సరాపాటు ఆమె జైలులోనే వుండవలసి వచ్చింది. 1945 లో జైలునుంచి విడుదల అయినతరువాత ఆమె ఎక్కువగా సాంఘిక, సహాయ కార్యక్రమాలలో పాల్గొంటూ వచ్చింది. స్త్రీలకు, పిల్లలకు ఉద్దేశించబడిన కనూర్పాస్మారకనిధి వ్యవస్థకు కార్యదర్శిగా ఆమె పనిచేసింది. 1946 లో మంత్రివర్గం ప్రజలకిచ్చినప్పుడు సుచేతకూడ

బెంగాల్‌కు వెళ్లి,

విశాఖపట్నంలో డ్రైడాక్ నిర్మాణం

సత్వర చర్యలకు విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, సెప్టెంబరు 23: ఇక్కడ సముద్రపుఒడ్డున అధునాతనమైన డ్రైడాక్ నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవలసిందిగాను, ఆగ్నేయ ఆసియాలో కెల్లా నవీనమైనదిగా వుండేట్లుగా అధునాతనమైన పరికరాలతో ఈ డ్రైడాక్‌ను నిర్మించవలసిందిగాను, ప్రాంతీయ షిప్పింగ్ వర్గాలవారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

నీళ్లలోవుండే డ్రైడాక్‌ను నిర్మిస్తే, దాని నిర్వహణ వగైరాలకు పెద్దగా అవుతర ఖర్చు అవుతుందనీ గనుక అలాంటి డ్రైడాక్ నిర్మాణము సిఫార్సు చేయబడేదు.

విశాఖపట్నంవద్ద అధునాతనమైన డ్రైడాక్‌ను నిర్మిస్తే, అందుకయ్యేఖర్చు 10 ఏండ్లలో ఆ డ్రైడాక్‌వల్ల రాబోయేమేరగాకుండా, ఆతరువాత అది దేశానికి శాశ్వతమైన ఆస్తిగా వుండిపోతుంది; అంతేగాకుండా ఇప్పుడున్న డ్రైడాక్‌లపై పత్తిడి తగ్గుతుంది. నౌకలకు మరమ్మతులు త్వరగా జరిగి, నౌకలు త్వరగా ప్రయాణము సాగించగలుగుతాయి.

విదేశీ ద్రవ్యాన్ని మిగుల్చుకునేందుకు వీలుగా, భారతీయ నౌకలు దేశములోనిడ్రైడాక్‌లనే ఉపయోగించుకోవాలని భారతప్రభుత్వము వారు గట్టిగా చెబుతున్నందున ప్రస్తుతము కలకత్తా, బొంబాయిలలోవున్న డ్రైడాక్‌లపై పత్తిడి ఎక్కువయింది. డ్రైడాక్ వసతుల సమస్యనుగూర్చి నౌకల యజమానులు, షిప్పింగ్‌వర్గాలవారు తీవ్రంగా ఆలోచిస్తున్నారు.

కొన్నివేల మైళ్ల సముద్రతీరమున్న, పెద్దగా సముద్ర వ్యాపారమున్న భారత్‌కు ప్రస్తుతము 6 డ్రైడాక్‌లు మాత్రమేవున్నవి. వీటిలో 4 కలకత్తాలోను, 2 బొంబాయిలోను వున్నవి. కలకత్తాలోని నాలుగింటిలో రెండుచాలా పాతబడిపోయినవని, గమక దేశంలో నిజంగా వనికిచ్చే డ్రైడాక్‌లు నాలుగేనని చెప్పబడుతున్నది. ఇక వాణిజ్యనౌకలు స్వాతంత్ర్యము వచ్చినప్పటినుండి నాలుగురెట్లు అయ్యాయి కలకత్తాకు బొంబాయికి మధ్యదూరము 2 వేలమైళ్లు. వాణిజ్య, నౌకదళ నౌకలసంఖ్యను పెంచే కార్యక్రమం అమలు జరుగుతున్నది.

తగినన్ని డ్రైడాక్‌లు దేశంలో లేనందున దిగుమతికి రు 1000 లు ఆర్జించే భారతీయ సరకుల నౌకలు కొన్నిదినాలపాటు మరమ్మతుల కోసం పూరికి పడివుండవలసి వస్తున్నది. బొంబాయి, కలకత్తా రేవులలోని డ్రైడాక్‌లను బాగా వుపయోగించుకోవలసిన విదేశీ నౌకలు, విధిలేక వేరేచోట్ల డ్రైడాకింగ్‌కు ఏర్పాట్లు చేసుకోవలసి వస్తున్నది, ఇందువల్ల దేశము విదేశీద్రవ్యాన్ని కోల్పోతున్నది.

విశాఖపట్నంలో నిర్మించబడుతున్న నౌకలు, ప్రాధమికంగా జరిగే మరమ్మతులకు (డ్రైడాకింగ్‌కు) 500 మైళ్లలోని బొంబాయికి వంపవలసి వస్తున్నది. బొంబాయి నుండి కలకత్తాకుగల 2 వేల మైళ్ల సముద్ర తీరంలో ఒక్క డ్రైడాక్‌కూడా ఎందుకు లేదో అనూహ్యంగా వుంది.

డ్రైడాక్‌లు శాంతి సమయములో విదేశీ ద్రవ్యాన్ని ఆర్జించిపెట్టవి. యుద్ధ సమయములో తృతీయ రక్షణ శ్రేణిగా పనికి వస్తాయి.

ఇంగ్లండ్, యూరప్‌లలోని ప్రధాన రేవులన్నిటిలో 10 మైళ్లకు ఒక డ్రైడాక్ వుండగా భారత్‌లో 2000 మైళ్ల దూరంలో డ్రైడాక్‌వున్నది!

సంతాన నిరోధక శస్త్రచికిత్సా శిబిరం

తాళ్ళరేవులో 70 మందికి ఆపరేషన్

కాకినాడ, సెప్టెంబరు 23: సంతాననిరోధక శస్త్రచికిత్సకుగాను విశాఖపట్నంలోవున్న 'సంచార విభాగం'వారు ఈనెల 12 నుండి 20 వ తేదీవరకు తాళ్ళరేవులో సంతాననిరోధక శస్త్రచికిత్సా శిబిరాన్ని నిర్వహించారు. ఈనెల 19 వ తేదీవరకు 70 మంది ఐచ్ఛికంగా ఆపరేషన్ చేయించుకున్నారని జిల్లా ప్రజా సంబంధాల అధికారి శ్రీ ఎల్. విజయవర్మ తెల్పారు, సంచార విభాగం ఇన్‌ఛార్జి హెల్త్ ఆఫీసరు డా॥ డి. ఎ. మోహన్‌రావు తాళ్లరేవు ఆస్పత్రి డాక్టరు శ్రీ కె. పి. చలపతిరావు సహాయంతో 70 మందికి ఆపరేషన్లు చేశారు, ఈ శస్త్రచికిత్సా శిబిరానికి కాకినాడ రిసెర్చ్ డివిజనల్ ఆఫీసరు ప్రేరణ భోల్పవం చేశారు.

తాళ్ళరేవు సమీపిత చెందిన దుగ్గుడూరులో నవంబర్ మాసములో సంతాన నిరోధక శస్త్రచికిత్సా శిబిరాన్ని నిర్వహించదలచినట్లు డా॥ డి. ఎ. మోహనరావు తెలియజేశారు. (స్వ. వి.)

మద్రాసులోని ఏ. జి. కార్యాలయ విభాగం

హైదరాబాదు, సెప్టెంబరు 23: మద్రాసులో ఉన్న ఎక్కౌంటెంట్ – జనరల్ కార్యాలయ విభాగాన్ని హైదరాబాదుకు బదిలీ చేయటానికి గట్టి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ ఎక్కౌంటెంట్ జనరల్ శ్రీ ని.ను.వప్పాయ్యం పెట్టడిచేశారు.

నిన్న సాయంత్రం ఎక్కౌంటెంట్ జనరల్ లాలూకు సహకార గృహనిర్మాణ సంఘం (హైదరాబాదు) వారి వార్షిక సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశానికి శ్రీ సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.

ఆఫీసు సిబ్బంది తమ గృహవాడల్లో మద్రాసు కార్యాలయం నుండి భద్రపరిచే పనిలో పొదుపర్యాలను కల్గించాలని వారు విజ్ఞప్తి చేశారు.

ప్రాథమికస్థాయిలో జూనియర్ రెడ్‌క్రాస్

మదాసు విద్యాశాఖ డైరెక్టర్ సూచన

మదాసు, సెప్టెంబర్ 23: విద్యార్థులలో సేవాభావం పెంపొందించేందుకు జూనియర్ రెడ్‌క్రాస్ సంఘం చక్కగా ఉపకరిస్తుందనీ, అందువల్ల ప్రతి ప్రాథమిక పాఠశాలలోనూ ఈ సంఘాన్ని ఏర్పాటుచెయ్యటం అవసరమనీ, మదాసు విద్యాశాఖ డైరెక్టరు శ్రీ ఎస్. డి. సుందరవడివేలు నిన్న పాలుంత్రం ఇక్కడ రెడ్‌క్రాస్ భవనంలో జూనియర్ రెడ్‌క్రాస్ సమావేశాన్ని ప్రారంభిస్తూ సూచించారు.

రెడ్‌క్రాస్‌సంస్థ శతవార్షికోత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటైన ఈ సమావేశం సందర్భంలో, జూనియర్ రెడ్‌క్రాస్ ప్రదర్శనలకు, చేనేతల ప్రదర్శనలకుకూడా ఆయన ప్రారంభోత్సవం జరిపారు.

హిందూ థియోసాఫికల్ హైస్కూల్ ప్రధానాధ్యాపకుడు జిల్లా రెడ్‌క్రాస్ ఉపసంఘం సమావేశకర్తలయిన శ్రీ ఎస్. బాలకృష్ణబోషి, ఉత్సవానికి హాజరైన ప్రముఖులకు, విద్యాశాఖ డైరెక్టరుకు స్వాగతం చెప్పారు. విద్యార్థి సైనికదళం, బాలభటదళం మొదలైనవి ఉండనీయా, ప్రతిపాఠశాలలోనూ జూనియర్ రెడ్‌క్రాస్ సంఘం ఏర్పాటుకావటం అవసరమనీ, విశ్వమానవ సౌభ్రాతృత్వ సాధనకు, ప్రపంచశాంతికి రెడ్‌క్రాస్‌సంస్థ చేస్తున్న సేవ అనన్యమైందనీ ఆయన అన్నారు.

నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన జూనియర్ రెడ్‌క్రాస్ సంఘాల బాలబాలికలు రెడ్‌క్రాస్ సంస్థ ఆదర్శాలను, శాంతిసందేశాలనూ యుద్ధకాలంలోనూ అదే నిర్వహించే కార్యకలాపాలను ఆరోగ్యసూత్రాలను, తదితర విషయాలను వివరించే 11 ప్రదర్శనలు నిర్వహించారు. వరతువాకం, ఎగ్మూర్, తిరువళిక్కేణి సంఘాలు నిర్వహించిన ప్రదర్శనలకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, మిగతా సంఘాలకు ప్రశంసాపత్రాలు లభించాయి.

రెడ్‌క్రాస్‌సంస్థ కార్యదర్శి శ్రీ వి.కె ధర్మలింగ మొదలియార్ వందన సమర్పణచేశారు.

ఉత్సవాల సందర్భంలో శిశు ప్రదర్శనం కూడా ఏర్పాటైంది. ఏడాది వయస్సులోపు వసిపిల్లలు ఈ ప్రదర్శనంలో పాల్గొన్నారు. వీరికి పాలడబ్బాలు, దుస్తులు, బిస్కెట్లు మొదలైనవి బహుమతులు ఇచ్చారు.

సభకు రాష్ట్ర రెడ్‌క్రాస్ సంఘం అధ్యక్షుడు డా. ఆర్. జి. కృష్ణన్ అధ్యక్షత వహించారు. ఎగ్మూర్ ప్రాంతంలోని కార్మిక వర్గం వసిపిల్లకోసం ఆల్ ట్రూషియా ఇంటర్ నేషనల్ సహకారంతో త్వరలోనే శిశు మిషన కేంద్రం ఒకటి ఏర్పాటు చేయగలమని అధికారులు చెప్పారు. ఆరోక్ మిషన్ డైరెక్టర్ డా. పి. ఎస్. సంబంధన్ బహుమతులు పంచిపెట్టారు. రెడ్‌క్రాస్ సంస్థ సంయుక్త కార్యదర్శి శ్రీమతి వి. పాపు మంతరావు సభికులకు స్వాగతం చెప్పారు. డా. ఎ. జయలక్ష్మీరావు వందనసమర్పణంచేశారు.



కీర్తిశేషులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారి అస్థికలను వారి కుమారుడు శ్రీ సుభాష్‌చంద్రబోసు విజయవాడవద్ద కృష్ణానదీజలాలలో కలుపుతూవుండగా తీసిన ఈచిత్రంలో శ్రీయుతులు మరుపిళ్ళ చిట్టి, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్య, శ్రీ పిడతల రంగారెడ్డి ప్రభృతులు గా కనబడవచ్చు.

మధ్యప్రదేశ్‌లో కట్జూ ఏకగ్రీవ ఎన్నికకు కృషి

భోపాల్‌కు జగ్జీవన్‌రామ్ రాక

భోపాల్, సెప్టెంబరు 23: శ్రీ జగ్జీవన్‌రామ్ నేడు ఇక్కడకు వచ్చిన దరిమిలా మధ్యప్రదేశ్ శాసనసభ కాంగ్రెసుపార్టీ నూతన నాయకుని ఎన్నిక విషయంలో ప్రత్యర్థివర్గాలమధ్య రాజీ కుదర్చడానికి తుది క్షణంలో ప్రయత్నం కొనసాగుతోంది.

రేపు నాయకుని ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించేందుకు శ్రీ జగ్జీవన్‌రామ్‌ను కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు ఇక్కడకుపంపింది. ఎన్నిక ఏకగ్రీవంగా జరుగుతుందని తాము ఆశిస్తున్నామనీ, నాయకత్వానికి అభ్యర్థులైనవారిని, మధ్యప్రదేశ్‌కు చెందిన ఇతర కాంగ్రెసు ప్రముఖులను ఇటీవల ఢిల్లీలో కలుసుకుని మంతనాలు జరిపామనీ ఆయన విలేఖరులకు తెల్పారు. ఈ సందర్భంలో ఏకగ్రీవ నిర్ణయానికి రావచ్చిందిగా వారందరికీ విజ్ఞప్తి చేశామనికూడా చెప్పారు.

ఒకవేళ ఏకగ్రీవ నిర్ణయం కుదరక, పోటీ తప్పనిసరి అవుతే పార్టీ సభ్యులకు, బాలట్ పత్రాలు పంచిబెట్టటం జరుగుతుందనీ, వారు తమ ఇష్టం వచ్చిన అభ్యర్థికి ఓటు వేయవచ్చునని చెప్పారు. అప్పుడు పార్టీ నాయకత్వం అధిక సంఖ్యాకబలంతో నిర్ణయమవుతుందనికూడా ఆయన అన్నారు. బాలట్ ద్వారా ఎన్నిక జరపటమే కనుక సంభవిస్తే అభ్యర్థుల పేర్లను లాంఛనప్రాయంగా, ప్రతిపాదించటం గాని, బలపరచటంగాని జరుగదని శ్రీ జగ్జీవన్‌రామ్ స్పష్టంచేశారు.

ఒకవంక ఉపయవర్గాలవారు–మాజీ ముఖ్యమంత్రి శ్రీ కైలాష్‌నాథ్ కట్జూను బలపరుస్తున్నవర్గం, ఇప్పుడు నవనీరమణం చేస్తున్న శ్రీ బి. ఎ. మాండలాయ్‌వర్గం–తమ తమ బలాబలాలు తేల్చుకోడానికి ఆయత్తమవుతున్నట్లుగా కనిపిస్తుంటే, వేరొకవంక డా. కట్జూను పోటీలేకుండా గెలిపించేందుకు తెరవటాన ప్రయత్నాలు జరుగుతున్నాయి.

పాత మధ్యప్రదేశ్‌లో ఒకప్పుడు అంతరంగిక వ్యవహారాలమంత్రిగా పనిచేసిన శ్రీ ద్వారకాప్రసాద్‌మిశ్రా, ప్రస్తుత మంత్రివర్గంలో ప్రణాళికలమంత్రిగా ఉన్న శ్రీ తాఖత్‌మల్‌జైన్ ఇప్పుడు రంగంలో ఉన్న ఇతర అభ్యర్థులు.

ఏకగ్రీవ నిర్ణయం జరిగితేనే తిరిగి పార్టీ నాయకత్వం స్వీకరించగలమని డా॥ కట్జూ ప్రకటించారు. డా. కట్జూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం ఉంటే తమ అభ్యర్థిత్వాన్ని ఉప సంఘారిచుకోగలమని శ్రీ మిశ్రా సూచించారు. "ఏ అభ్యర్థి" విషయంలోనైనా సరే ఏకగ్రీవ నిర్ణయం జరిగితే తాము ఉపసంహరించు కొనడానికి సంసిద్ధంగా ఉన్నామని శ్రీ మాండలాయ్ లాంఛన ప్రాయంగా తెల్పిన అభ్యర్థి శ్రీ జైన్ పేర్కొన్నారు.

చిరకాలం మన్నే ఇంటి కప్పులు

కేంద్రానికినీలకంఠన్ సూచన

మద్రాస్, సెప్టెంబరు 23: పూరి ఇళ్ల కప్పులు, అగ్నిప్రమాదాలకు, ఎండకు, వానకు చెడిపోకుండా నిలిచేట్లుచేసే పదార్థాలకనుగుణంగా పరిశోధన జరిపించవలసిందిగా శ్రీ టి. నీలకంఠన్ ప్రభుత్వఅధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భమున అనేక విచిత్రమైన మూలికలను కనిపెట్టిన పాధుల సహకారము పొందవచ్చని సూచించారు.

ఈ దేశంలో అధికసంఖ్యాకులు గ్రామాల్లో వుంటున్నారు. పూరిఇళ్ల కప్పులు చెడిపోతే మరల వేసుకొనుటకు చాలా ఇబ్బంది పడుతున్నారు. పూరికప్పులు చెడిపోకుండా ఏదైనా మలాంను కనిపెట్టవలసిందిగా శ్రీ నీలకంఠన్ కేంద్రశాస్త్రం పరిశోధన సాంస్కృతిక వ్యవహారమంత్రిత్వముకు సూచించారు. దాని మీద ఒక రసాయన పదార్థమును సిఫార్సు చేస్తూ నమూనాలు వచ్చింది. వారు సూచించిన రసాయనము గ్రామస్థులకు సులభముగా బాటుగానందున శ్రీ నీలకంఠన్ ప్రభుత్వానికి పై సూచన చేశారు.

ఈ విషయమై డాక్టర్ కిబీర్‌తో సంప్రదిస్తామని రాష్ట్రపతికూడా నీలకంఠముకు సమాధానము పంపారు.

ఉద్యోగప్రాప్తికివీలుగా విద్యావిధానం మార్పు

అన్నామలై విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో శ్రీ భక్తవత్సలం సూచన: తమిళవాదులపై విసుర్లు

అన్నామలైనగర్, సెప్టెంబర్ 23 — ఈ విశాల ప్రపంచాన్ని మనదిగాను, యీ ప్రజాసందోహాన్ని మన సోదరులుగాను చూచుకోవాలని పేర్కొన తమిళ సంస్కృతిని, కొద్దిమంది అత్యాశాపరులు తమ దుశ్చర్యలద్వారా దుర్వాంధ భూయిష్టం చేయజూపటం దురదృష్టమని మదరాసు ఆర్థిక విద్యాశాఖ మంత్రి శ్రీ యం. భక్తవత్సలం, అన్నామలై విశ్వవిద్యాలయ 33 వ వార్షిక సమావేశంలో స్నాతకోపన్యాసంచేస్తూ పేర్కొన్నారు.

మన రక్తనాళాల్లో పొంగువారుతున్న తమిళ అభిమానాన్ని, సంకుచిత భావాలను, మూఢ దురభిమానాలను రెచ్చగొట్టింపచేయటానికి వీరు యత్నిస్తున్నారని మంత్రి తెలిపారు. నిజమైన తమిళ భాషాభిమానం, యింకోభాషను, వర్గాన్ని ద్వేషించటానికి ఎప్పుడూ దారితీయదని ఆయన వాక్కొక్కటి చెప్పారు. శత, శతాబ్దాలుగా తమిళం మనకు బోధించిన ప్రధానాంశాలకే అది విరుద్ధమన్నారు. గొప్ప సాహిత్యము, విస్తారమైన పదజాలముగల తమిళభాష మనకు గర్వకారణ అయినా, తమిళ భావావేశాతికంటికీ సరళము, ప్రేమ, యీ రెండే మూలమంత్రాలు కావటం మనకు మరింత గర్వకారణమని శ్రీ భక్తవత్సలం ఉద్ఘాటించారు.

విద్యావిధానం మార్పు నేటి అవసరాలకు అనుగుణంగా విద్యావిధానాన్ని మార్పు చేయవలసిన ఆవశ్యకతను ప్రస్తావించి, విద్యను పొదుపత్వ పంథాలో సంస్కరించటం తక్షణ అవసరమని మంత్రి సూచించారు.

మనజాతీయ ప్రజాస్వామ్యానికి అనుగుణమైన పద్ధతిలో ప్రపంచంలోని భాషల, అభ్యుదయ ప్రవాహాల తీరుతెన్నులను అవగాహన చేసుకొనగల విద్యావిధానాన్ని మనము వ్యవస్థీకరించుకోగలమని ఉద్బోధించి మద్రాసు విద్యామంత్రి సూచించారు. అలాంటి విద్యా విధానం ఉన్నప్పుడు ఉద్యోగాలకోసం ఉద్యమించటం అవసరమే కాదనీ, ఉద్యోగాలు వాటంతటవే వచ్చిపడగలవని ఆయన పేర్కొన్నారు.

మాతృభాషద్వారా ఎక్కువగా గ్రహించేటట్లు మాతృభాషకు న్యాయమైన స్థానాన్ని పునరుద్ధరించాలని ఆయన కోరారు.

ఛాన్సలర్ శ్రీ బిష్ణురావ్ మేఘీ అధ్యక్షత వహించారు.

492 మంది అభ్యర్థులు 50 మంది స్త్రీలలోనూ డిగ్రీలు, పట్టాలు స్వయత్నిస్వీకరించారు. మరో 463 మంది పట్టాలు గ్రహించారు.

బూతుసాహిత్యపుస్తకాల అంగళ్లపై పోలీసుల దాడి

కాకినాడలో 356 స్వాధీనం: 11 మంది విక్రేతలపై కేసులు

కాకినాడ, సెప్టెంబరు 23: జుగుప్సాకరమైన, నిషిద్ధమైన సాహిత్యాన్ని నిర్మూలించేందుకుగాను పుస్తక విక్రయశాలల తనిఖీ ఉద్ధృతి సమసరించి సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. వెంకటరావు నగరంలోని కొన్ని అంగళ్లపై దాడిచేసి 356 అసభ్య పుస్తకాలను స్వాధీనం చేసుకున్నారు. అసభ్య సాహిత్యం అమ్ముతున్నారనే నేరంపై 11 మంది పుస్తక విక్రేతలపై కేసులు పెట్టడమైనది.

ఈ దాడులలో పట్టణ సబ్–ఇన్‌స్పెక్టర్లు శ్రీయుతులు ఎస్. సిపాల్, మా టి వ్యం, శ్రీహరిం ఘరీ, ఎస్. నెల్లూరాయుగార్లు సర్కిల్ ఇన్‌స్పెక్టరుతో పాల్గొన్నారు.

నిడుబ్రోలునుండి 'ఆంధ్రపత్రిక' విలేఖరి యిలా వ్రాస్తున్నారు: పొన్నూరు పోలీసులు గత శుక్రవారం పొన్నూరు నిడుబ్రోలులోని పుస్తక విక్రయశాలలను సోదాచేసి అభ్యంతరకరమైన కొన్ని గ్రంథాలను స్వాధీనము చేసుకున్నారు. ఎవ్వరినీ అరెస్టు చేయలేదు.

కుటుంబ నియంత్రణ ఫిలిం: లండన్‌లో ప్రదర్శన

కుటుంబ నియంత్రణ అవసరమును విశదం చేసేందుకు భారత కుటుంబ నియంత్రణ సంఘం తయారుచేసిన "ఇన్ యువర్ హాటక్స్" అనే ఫిలిమును లండన్‌లో ఆగస్టు 28 న ప్రదర్శించినారు. బొంబాయిలో నివసించే ఒక కుటుంబం కథ ఇందుకు ఇతివృత్తం.

శ్రీ కమలాపతి త్రిపాఠీ

ఉత్తరప్రదేశ్ శాసనసభ కాంగ్రెస్‌పార్టీ నాయకత్వానికి పోటీ చేయదలచి తుదిక్షణంలో విరమించారు. వీరు లోగడ రాష్ట్ర ఆర్థికమంత్రిగా పనిచేసివున్నారు.

మద్రాసు శాసనసభలో జిల్లాలవారీ స్థానాలు

మద్రాస్, సెప్టెంబరు 20: మద్రాస్ శాసనసభస్థానాలను 206 నుండి 234 కు పెంచినందున అదనముగా లభించిన 28 స్థానాలను జిల్లాలవారీగా ఈ విధముగా పంచారు.

మద్రాస్‌నగరమునకు శాసనసభలో అదనముగా 2 స్థానాలు లభించాయి. (10 నుంచి 12 అయ్యాయి); కోయంబత్తూరు 25 (21), సేలం 26 (23), రామనాథపురం 17 (14) తంజావూరు 23 (20) ఉత్తర ఆర్కాట్ 22 (20) దక్షిణ ఆర్కాట్ 21 (19) తిరుచిరాపల్లి 22 (20), మధురై 22 (20), తిరునెల్వేలి 19 (17) చంగల్పట్ 15 (14) కన్యాకుమారి 7 (6) నీలగిరి 3 (2) బ్రాకెట్లలో ప్రస్తుతము వున్న స్థానాలసంఖ్య ఇవ్వబడింది.

యంత్ర పరికరాల పరిశ్రమ దర్యాప్తు

మద్రాస్, సెప్టెంబరు 12: ఇండియన్ ఇన్వెస్ట్‌మెంటు సెంటరు కార్యనిర్వహణ డైరెక్టరు శ్రీ ఎల్. ఎన్. భట్ ఆంధ్రవాణిజ్య మండలిలో మాట్లాడుతూ జాతీయ ఆర్థిక పరిశోధనా సంస్థ సహకారంతో యంత్ర పరికరాల పరిశ్రమాభివృద్ధి అవకాశాలుగూర్చి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలియజేశారు. ఈ నివేదికను, కెమికల్, యంత్ర పరిశ్రమలకు సంబంధించిన నివేదికలను భారత ప్రభుత్వము పరిశీలించి సమిష్టి కృషికి విధానమును రూపొందించగలదని అన్నారు.

అమెరికాలోని సెంటరు అధ్యక్షుడు శ్రీ గోపాలమీనన్ మాట్లాడుతూ భారతదేశములో అమెరికన్ పెట్టుబడిని ప్రోత్సహించుటకు ప్రస్తుతపు అమెరికా ప్రభుత్వము యత్నిస్తాండన్నారు. చైనా దురాక్రమణ అనంతరము అమెరికా భారతదేశ అవసరాలను, చిక్కులను బాగా అర్థము చేసుకున్నదని చెప్పారు.

మండలి అధ్యక్షుడు శ్రీ సంఘాజికా స్వాగతము చెప్పారు.

ఫలించిన జోస్యం

మద్రాస్, సెప్టెంబరు 20: డాక్టరు రాధాకృష్ణన్ 1936 లో ఆక్సఫర్డు విశ్వవిద్యాలయంలో ప్రాచ్యమతాల ఆచార్యులుగా నియుక్తులైనప్పుడు ఒక విందు సమావేశంలో రైట్ ఆనరబుల్ వి. ఎస్. శ్రీనివాసశాస్త్రి శ్రీ లిటిల్ హెయిల్సు, డాక్టరు. సి. ఆర్. రెడ్డి ఉపన్యసించారు. అప్పుడు మద్రాస్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా వుంటున్న శ్రీ హెయిల్సు ఉపన్యాసములో ఒక్కొక్క మెట్టెక్కి డాక్టరు రాధాకృష్ణన్ పైకివచ్చారు. జీవితములో 'ఏవరెన్సు శిఖరమును ఎప్పుడు అందుకుంటారో వారు? ఒకప్పుడు ప్రొఫెసరుగావుండి అమెరికా అధ్యక్షులైన వుడ్రో విల్సన్‌నూరిని జీవితములో ఉన్నతస్థాయిని అందుకుంటారా? అట్లాంటి స్థానమును నారు పొందాలని ఆశిస్తున్నాను" అని అన్నారు.

రాష్ట్రపతి మద్రాసు సంఘసేవకుడు, గౌరవ మేజిస్ట్రేటు అయిన నీలకంఠకు ఇటీవల వ్రాసిన ఒకలేఖలో ఆనాడు లిటిల్ హెయిల్స్ అన్నమాటలు తమకు జ్ఞాపకము వున్నాయన్నారు.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19: శ్రీరామ్ దుర్గాప్రసాద్ అనే ఒకవ్యక్తికి నాగపూర్‌లోను, తుంసార్‌లోను పుష్కలమైన పొలాలు ఇవ్వగా కే. ఎ. ఎక్కౌంటెంటు జనరల్ 2586.7 గ్రాముల బంగారాన్ని, బంగారు నగలను వశపరచుకున్నారు.

20 జిల్లాల్లో పర్యటన

భవిష్యత్కార్యక్రమం: గోపాలరెడ్డి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 23: "ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంస్థలో ఐకమత్యాన్ని, క్రమశిక్షణను పునరుద్ధరించడం నా పని. మనమంతా కలిసి ఐకమత్య సాధనకు మార్గాలను అన్వేషిద్దాం. ఆంధ్ర కాంగ్రెస్‌లో మిత్రులందరితోనూ ఈ విషయం చర్చిస్తాను" అని ఇవాళ ఢిల్లీనుండి హైదరాబాదు రుతిరిగివచ్చిన డా. గోపాలరెడ్డి పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

"కాంగ్రెస్‌పట్ల భక్తివిశ్వాసాలతో వ్యవహరించాలి. ప్రతి ఒక్కరికీ ఇదే నా విజ్ఞప్తి" అని డా. రెడ్డి అన్నారు.

అన్నివర్గాలవారు కలిసికట్టుగా తనకు ఘనస్వాగత మిచ్చినందుకు పంతొంపై వెల్లడిస్తూ ఇది కాంగ్రెస్‌కు శుభసూచన అని డా. రెడ్డి అన్నారు.

మొత్తం 20 జిల్లాలలోనూ పర్యటించి, ప్రజల అభిప్రాయాలెలా ఉన్నదీ, కాంగ్రెస్‌వారి పరిస్థితి ఎలా ఉన్నదీ తెలుసుకుంటానని చెప్పారు. అయితే ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి స్వీకరించే ఉద్దేశ్యం తనకు లేదని స్పష్టంచేశారు.

"ఇంకోపదవి స్వీకరించడానికేనా పదవి వదలి పెట్టింది" అని చలోక్తి విసిరారు. "ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షతకూడా ఒక పదవీ ఏపదవీ అక్కరలేదు. ప్రస్తుతానికి స్వేచ్ఛగా ఉంటూ కాంగ్రెసుసంస్థను బలపరచడానికి నా శాయశక్తులా కృషిచేస్తాను"నన్నారు.

ప్రస్తుతానికి ఢిల్లీలోనే మకాం ఉంటానని 20 జిల్లాలు పూర్తి అయ్యేవరకూ వెలకు 10 రోజులు రాష్ట్రంలో పర్యటిస్తానని వెల్లడించారు.

గ్రామ ప్రాంతాల్లో పోషకాహారం

సమితి సంస్థల సహాయంతో నిర్వహణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 21: గ్రామీణ ప్రాంతాలలో పౌష్టిక యిచ్చే ఆహారంతో ప్రయోగాలు జరిపే ఒక సంవత్సర శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించటానికి భారత ప్రభుత్వం లహోర, వ్యవసాయసంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ, యునిసెఫ్ సహాయంతో ఒక జాతీయ పథకాన్ని రచించింది. 28–2–63వ ప్రభుత్వం ఈ సంస్థలతో ఈ కార్యక్రమ నిర్వహణకు ఒప్పందం పూనుకున్నది.

భారత ప్రభుత్వ పథకం పమూనాలో ఆంధ్రరాష్ట్రంలో కూడా ఈ మూడు అంతర్జాతీయ సంస్థల సహాయంతో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ పథకం పేరు గ్రామీణ ప్రాంతాల ప్రయోగ పౌష్టికాహార సంబంధ శిక్షణా కార్యక్రమం' 1963–64 నుండి మూడేళ్ళపాటు దీనిని నిర్వహిస్తారు. శిక్షణా సంస్థల చుట్టూ ఉన్న బ్లాకుల్లోను, పశువైద్య కళాశాలల చుట్టూ ఉన్న బ్లాకుల్లోను, వ్యవసాయ కళాశాలలచుట్టూ ఉన్న బ్లాకుల్లోను, ఆనావృష్టికి గురయ్యే బ్లాకుల్లోను ఈ ప్రాజెక్టు నిర్వహించబడుతుంది.

ఇందు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రు. 3,03,300లు ఆవర్త వ్యయానికి రు. 4,60,138లు ఆవర్తవ్యయానికి మంజూరు చేసింది.

సమ్మెపై నాయకుని ప్రకటన

సమాచార మంత్రికి కార్మిక ప్రతినిధుల విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 22: హైదరాబాదు కార్మికుల సమాఖ్య తాలుకు హైదరాబాదు విభాగం వారి సమ్మె ప్రారంభమై నేటికి 13వ రోజు.

తొలగించిన 85 మంది కార్మికులను, 55 మంది తాత్కాలిక సిబ్బందిని రక్షణం అమల్లో చేర్చుకోవాలని, ఈ కార్మికులకు చేసిన నిర్ణయ సంఘం సిఫార్సు ప్రకారం జీతాలకు యివ్వాలని కోరుతూ కార్మికులు ఈ సమ్మెను జరుపుతున్నారు. జీతాల విషయంలో ప్రభుత్వం అంగీకారం చూపినప్పటికీ తొలగించిన వారిని చేర్చుకునే విషయంలో ఇంకా నిర్ణయంకుదిరే తీసుకోలేదని, ప్రభుత్వ చైతన్యరీతి తమకు సంతాపాన్ని కల్గిస్తున్నదని హైదరాబాదు పట్టణ కార్మిక సంఘాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తులోని ప్రతిపక్ష నాయకుడు శ్రీ సయ్యద్ అహ్మద్ మొహీయుద్దీన్ ప్రకటించారు.

ఆంధ్ర ప్రదేశ్ కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ బాబాబీదాన్ ఈ సమస్యను సామరస్యంగా పరిష్కరించుకుని, సమ్మెను విరమింపజేయనందింగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు పి. లక్ష్మీదాస్, బి, ధర్మభిక్షం, ఎం. కె స్వామి, ఎం. ఎస్. సిద్దికీ, గోవయ్యలతో కూడిన ప్రతినిధి వర్గం రాష్ట్ర సమాచారాలు, భవన నిర్మాణాల మంత్రి శ్రీ నూర్ అహ్మద్ ఆలీఖాన్‌ను కలుసుకున్నారు.

జీతాల విషయంలో రెండు, మూడు రోజుల్లో ఉన్నత్తరులను పిలుచు జరుపుతుందని మంత్రి తెల్పారు. తొలగింపు పోటీసును పంపినవారి విషయాన్ని పరిశీలించటానికి త్వరలో ఒక సంయుక్త సమావేశం జరుపవలసి తుందని వారు చెప్పారు.

1961 లో పూనా నగర ప్రమాదకారకులపై చర్య

మహారాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

బొంబాయి, సెప్టెంబరు 23: 1961 జులై 12 న రెండు "డాం"లు బద్దలై పూనా నగరంలోకి నీటి ప్రవాహం తోసుకు వచ్చినపుడు పరిస్థితిని ఎదుర్



తణుకు వైద్యసంఘ 9 వ వార్షికోత్సవం సందర్భంలో తీసిన ఈ ఫొటోలో కూర్చున్నవారు ఎడమనుండి కుడికి 2 వవారు డా॥ జి. జగన్నాథరెడ్డి ప్రొఫెసర్ విశాఖ మెడికల్ కాలేజి 4 డా॥ పి. లక్ష్మణరావు గుంటూరు మెడికల్ కాలేజి ప్రొఫెసరు 5 వ వారు డా॥ తోలేటి కనకరాజు ఎం. ఎల్. సి. 6 డా॥ వి. చలపతినాయుడు గుంటూరు మెడికల్ కాలేజి ప్రిన్సిపాలు ప్రభృతులు.

రాష్ట్రవార్తలు

అనంతపురంలో జాబుల బట్వాడా

ఒకదినం ఆలస్యం: పి. ఎం. జి. కి విజ్ఞప్తి

అనంతపురం, సెప్టెంబరు 23: ఇక్కడ జాబులు ఒకదినం ఆలస్యంగా బట్వాడా అవుతున్నందున చాలా అసౌకర్యంగా వున్నదని పట్టణ ప్రముఖులు గవర్నరు పోస్టు మాస్టరు జనరల్‌కు విన్నవించుకున్నారు.

ప్రస్తుతం బట్వాడా వద్దనిని అక్టోబర్ నుండి తొలగించి, పట్టణమంతటికి పెద్ద పోస్టాఫీసునుండే బట్వాడా జరుగుటట్లు ఉత్తర్వు చేయుటకిట్లు తెలిసింది.

హైదరాబాద్, విజయవాడ మొదలగు ప్రాంతములనుండి వచ్చుటపాలు ప్రదేశానికి మండి ఎక్స్‌ప్రెస్ బస్సులో తెప్పించినచో మూడువాలుగు గంటలు ముందున టపాలు చేరునని, మరలా సాయంత్రము అదేబస్సులో 5 గంటలకు టపాలు పంపిన ప్రత్యుత్తరములు వ్రాసుకొనుటకు సౌకర్యముగా వుండునని పోస్టుమాస్టరు జనరల్‌కు పట్టణ ప్రముఖులు తెలియజేశారు. హెడ్‌పోస్టాఫీసులో స్థలము చాలక చాలా క్రిక్కిరిసి వున్నందున కొత్తగా భవనమును కట్టించవలసిన అవసరమును గుర్తించి దానికొరకు స్థలమును చూడగలమని ఎక్స్‌ప్రెస్ బస్సులో టపాలు తెప్పించుటకు చేయ ప్రయత్నిస్తామని పోస్టుమాస్టరు జనరల్ చెప్పారు. (స్వ. వి.)

రాజమండ్రి పౌరులసంతాపం

రాజమండ్రి, సెప్టెంబర్ 9: రాజమండ్రిలో చాలకాలం వైద్యులుగా పేద ప్రజలకు సేవచేసిన మనసీయుడూ, రాజమండ్రిలో ప్రముఖ నాటకసంస్థ రాఘవ కళా సమితి స్థాపకులలో నొకడూ, డైరెక్టరూ, లయన్ క్లాబ్‌కు వ్యవస్థాపకుడూ డాక్టర్ గరికిపాటి రాజారావు నిన్న పరోక్షంగా మద్రాసులో మిగిలిన వారన్న వార్త రాజమండ్రిపౌరుల చాల దుఃఖితుల చేసింది. వారు కొంతకాలము 1954-56 మధ్య లయన్ నగరపాలక సంఘ సభ్యులుగా కూడ వున్నారు. ఈరోజు ఉదయం ఇల్లాడి పనివారల సంఘమూ, అల్యూమినియం పనివారల సంఘమూ, తమ వనులు మానివేసి, తమ సంతాపం ప్రకటిస్తూ, సంతాపమును కటుంబానికి సానుభూతి తెలుపుతూ తీర్మానించారు. పట్టణ కమ్యూనిస్టు పార్టీ శ్రీ అప్పారావు అధ్యక్షతను సమావేశమై రాత్రి యే సంతాపతీర్మానం చేశారు. ఈరోజు సాయంత్రం పురపాలక సంఘ సభాభవనంలో ఛైర్మన్ శ్రీ నిడదవోలు వెంకటనరసింహం అధ్యక్షతను పట్టణ పౌరుల తరఫున సంతాపసభ జరిగింది. సర్వశ్రీ జి. ఎస్. బాలాబీదాస్, యానాంరెడ్డి వెంకటరావు (రాష్ట్ర కళాసమితి కార్యదర్శి), దిమ్మరాజు శివరావు ((శ్రీకాకుళం), పైడి వెంకట్రావు, వడాల రామారావు, కుంచెం వీరభద్రస్వామి, వీలూరి సీతారామ ప్రభృతులు స్వర్గీయ రాజారావు నటనావళిని, నాటకపద్ధతులను విశిష్టస్థానం వివరిస్తూ జోహార్లర్పించారు. (స్వ. వి.)

ఆచార్య శొంఠి పురుషోత్తం మృతి

విశాఖపట్నము, సెప్టెంబరు 21: ప్రొఫెసర్ శొంఠి పురుషోత్తముగారు, తమ 74 వ ఏట గుండెపోటువల్ల నిన్న మరణించారు వీరు శొంఠి రామమూర్తిగారి అన్నదమ్ములలో ఒకరు, 1913 లో మద్రాసులో ఎం, ఏ. పాసయి, మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో అధ్యాపకులుగా పని చేశారు. తరువాత విజయనగరం మహారాజా కాలేజీ ప్రిన్సిపాల్‌గానూ 1947 వ సంవత్సరములో రిటైరు అయినారు. వీరికి ఒక కుమారుడూ ఇద్దరు కుమార్తెలూ వున్నారు. (స్వ. వి.)

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street Madras-1 Editor S. Sambhu Prasad. Phone Madras 22244 & 21747 Hyderabad: 42703

నెల్లూరు కమ్యూనిస్టు పార్టీలో అంతర్యుద్ధం

పతాకస్థాయి నందుకున్నవైనం

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, సెప్టెంబర్ 23: నెల్లూరు పట్టణ కమ్యూనిస్టుపార్టీలోని వామపక్షపార్టీ యు. కు. రష్ట్రీ కమ్యూనిస్టుపార్టీ నాయకులలో ఒకవర్గమువారు వైతీకరణ మద్దతు విషయంలో ఇక్కడ కమ్యూనిస్టుపార్టీలో అంతర్యుద్ధం పతాకస్థాయి నందుకున్నది.

వామపక్షంవారు తమ కార్యకలాపాలను ఉధృతం చేయడానికి రష్ట్రీపార్టీ నాయకులలోని ఒకవర్గంవారు ప్రోత్సహిస్తున్నారని తెలుస్తోంది. వామపక్షంవారు ఇటీలే ప్రత్యర్థి కమ్యూనిస్టుపార్టీని ఏర్పాటు చేసుకున్నారు వీరు రేపు బహిరంగ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర సభ్య కమ్యూనిస్టు పార్టీ ఉపనాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి ఈ బహిరంగసభలో ఉపన్యసిస్తారని తెలుస్తున్నది. శ్రీ నాగిరెడ్డి భారత కమ్యూనిస్టుపార్టీలో వామపక్షానికి చెందినవారు.

ప్రత్యర్థి కమ్యూనిస్టుపార్టీ కార్యకలాపాలు కమ్యూనిస్టుపార్టీవర్గాలలో అశాంతిని కలిగిస్తున్నవి. ఈవర్గంవారి కార్యకలాపాలను జిల్లా కమ్యూనిస్టుపార్టీ నాయకులు ఖండిస్తున్నారు.

రేపు జరిగే బహిరంగ సమావేశములో కమ్యూనిస్టుపార్టీకి ఎలాంటి సంబంధమూ లేదనీ, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు పార్టీ వైఖరికి కార్యకలాపాలతో సంబంధము పెట్టుకోవద్దని కోరుతూనూ జిల్లా కమ్యూనిస్టుపార్టీ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. శంకరయ్య, పార్టీ రష్ట్రీకమిటీ సభ్యుడు శ్రీ పి. రామకోటయ్య, పార్టీ పట్టణకమిటీ కార్యదర్శి శ్రీ ఎన్. కృష్ణయ్య ఒక ప్రకటనను నిన్న జారీచేశారు.

విజయనగరం మున్సిపల్ కౌన్సిల్

ఇద్దరుసభ్యుల ఎన్నిక

విజయనగరం, సెప్టెంబరు 23: విజయనగరం పురపాలక సంఘానికి గత గురువారం జరిగిన ఉప ఎన్నికలలో 18 వ వార్డునుండి శ్రీ డి. లక్ష్మీనారాయణరావు, 24 వ వార్డునుండి శ్రీ యనమండల నారాయణమూర్తి గార్లు ఎన్నికయినట్లు రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ కాంతారావు ప్రకటించారు.

18 వ వార్డు కౌన్సిలర్ శ్రీ బి. బి. నారాయణమూర్తి తన సభ్యత్వానికి రాజీనామా యిచ్చినందువల్ల, 24 వ వార్డు కౌన్సిలర్ శ్రీ యనమండ్ల నారాయణమూర్తి సజ్జత్వం రద్దు అయినందువల్ల ఈ ఉప ఎన్నికలు జరిగాయి. (స్వ. వి.)

వేటపాలెంలో బహిరంగ రంగస్థలం

కాకినాడ, సెప్టెం 23: పామర్రుకోట సమితిలో గ్రామీణ, స్వచ్ఛంద సేవాసంస్థలు రక్షణశాఖకిబ్యాంకులవారు సమర్పించిన 1500 పుస్తకాలు వేటపాలెంలో బహిరంగ రంగస్థలాన్ని నిర్మించారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజా సంబంధాల అధికారి శ్రీ ఎల్. విజయకుమార్ పత్రికలవారికి తెలియజేస్తూ వేటపాలెంలోని శ్రామిక బ్యాంకుల సభ్యుల క్రమవాసంలోను, శ్రామిక బ్యాంకులలో నిర్వహించిన సామ్మలోను గ్రామపంచాయతీ అధ్యక్షుడు శ్రీ శ్రీ కొండపల్లి కృష్ణమూర్తి నాయకత్వాన ఈ బహిరంగ రంగస్థలం నిర్మించబడినదని తెలార్లారు. (స్వ. వి.)

శ్రీ డబ్ల్యు. వి.జి.కె. గోడ్లే మృతి

బంబరు, సెప్టెంబరు 20: స్థానిక హిందూ కళాశాల ప్రధాన ఆంగ్లోపన్యాసకులు శ్రీ డబ్ల్యు. వి. జి. కె. గోడ్లే గవర్నరి ఇక్కడ స్వగృహంలో మరణించారు. వీరి వయస్సు 55. భార్య, ఆరుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు వున్నారు. వీరు బరంపురంలో ప్రసిద్ధి చెందిన ఉన్నత కుటుంబానికి చెందినవారు. బరంపురం ఒరిస్సాలో చేసిన అనంతరం ఆంధ్ర దేశానికి తరలివచ్చారు. వీరి మరణానికి సంతాపసూచకంగా హిందూ కళాశాలను నేడు మూసివేశారు.

భర్తను కొట్టి చంపినస్త్రీ

రాజమండ్రిలో సంఘటన

రాజమండ్రి, సెప్టెంబరు 23: ఒంటెద్దు బండితోలే వ్యక్తి నక్కా అప్పన్నరెడ్డి (50) మరణ సందర్భంగా అతనిభార్య అపాయమును పోలీసులు అనుమానంమీద అరెస్టు చేశారు.

18 వ తేదీ రాత్రి నక్కా అప్పన్నరెడ్డి ఇంటికివచ్చాడని, భార్యవండిన మాంసంకూరలకు వేయలేదని కోపంతో దూషించాడని, దానిపై భార్య వంటకత్తెతో కొట్టగా అతడు చనిపోయాడని ఇక్కడ అనుకుంటున్నారు.

అదేరుపాడు శవాన్ని పూడ్చిపెడుతుండగా మూడవ పోలీసుస్టేషన్ సబ్ - ఇన్‌స్పెక్టరు శ్రీ నాగభూషణం సిబ్బంది సహాయంతోస్మశానానికివెళ్లి శవాన్ని పూడ్చిపెట్టకుండా ఆపివేశారు. శవపరీక్షలో పురోగతి సరుగుటట్టు లేదని తెలిసింది. పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. వరహాలరాజు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి.)

కాంగ్రెసు పార్టీ విధానాలు

కమ్యూనిస్టు నాయకుని విమర్శ

కాకినాడ, సెప్టెంబరు 21: నేటి భారత కాంగ్రెసుపార్టీ విదేశీధోరణిగాని, సర్వదేశ పరిపాలనా విధానముగాని లేదు ప్రజలకివి ఎలాంటివేటు ఒగూర్చే పద్ధతిలో లేవు. దేశపరిపాలనా విధానము శ్రీమంతులను మరింత భాగ్యవంతులుగా చేసేవిధంగా పుర్తవుతుంది. అని శ్రీ బరిమెల నాగిరెడ్డి ఇటీవల ఇక్కడ జరిగిన బహిరంగసభలో విమర్శించారు.

కాకినాడ తాలూకా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన జరిగిన ఈ సభకు శ్రీ ఎ. పి. పట్రవేలు (ఎం. ఎల్. ఎ.) అధ్యక్షత వహించారు.

బ్యాంకులు జాతీయముచేయాలని, ఎగుమతి దిగుమతి వ్యాపారమును జాతీయము చేయాలని, నిత్యావసర వస్తువులు ధరలు అగ్గించాలని, నిర్బంధ పొదుపు ఉద్యమాని ఉపసంహరించుకోవాలనీ, అసీతి నిరోధనికి లీవ్‌వర్యలు గెలకూలాని శ్రీ చెల్లూరు, పార్లమెంటులు సమర్పించిన మహాబిల్లులలో సూచించబడినదని శ్రీ టి. నాగిరెడ్డి చెప్పారు.

శ్రీ పట్రవేలు, శ్రీ రాజారెడ్డి వెంకటరత్నయ్యగార్లు స్థానిక సమస్యలను వివరించారు. మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ వెంకటస్వామ్య వందనసమర్పణ చేశారు. (స్వ. వి.)

సినిమా ప్రేక్షకుల మహాసభ

విజయవాడ, సెప్టెంబరు 12: ఆంధ్రప్రదేశ్ సినిమా ప్రేక్షకుల తృతీయ మహాసభలు ఆదివారం ఉదయం 10 గంటలకు జరపాలని మొన్న తణుకులో సమావేశమైన ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ కార్యవర్గం నిర్ణయించింది.

సమావేశానికి డాక్టరు జి. కృష్ణమోహన్ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పైడి వెంకట్రావు, పి. ఎస్. ఎల్. సత్యేశ్వరశాస్త్రి విజయకుమార్ రథి, గుండు కృష్ణమూర్తి, కోట నారాయణమూర్తి, పి. రామచంద్రరావు, నూరి నారాయణరావు ప్రభృతులు హాజరైనారు. రష్ట్రీసంఘం కార్యదర్శులు శ్రీయుతులు పి. రామచంద్రరావు. విజయకుమార్ రథి సంఘ కార్యకలాపాలను వివరించారు. శ్రీ నూరి నారాయణరావు ప్రసంగిస్తూ 1947 నుంచి రష్ట్రీసంఘ కార్యకలాపాలను వివరించారు.

పిచ్చ బజారులో రష్ట్రీసంఘం అధ్యక్షుడు ఫిలిం ఛాంబర్ జరపాలని తీర్మానించబడింది. ఫిలిం సెన్సారుబోర్డులో ఆంధ్రప్రదేశ్ సంఘానికి ప్రాతిధ్యం యివ్వాలని కోరారు. ప్రదర్శనమూ లటువిదర 'జనగణమన' లలపిస్తున్నందుకు రష్ట్రీ ప్రభుత్వాన్ని అభినందిస్తూ, అట ప్రారంభంలో "సంఘ మారవం" ఆలపించే ఏర్పాటుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరొకతీర్మానం ఆమోదించారు.

పిచ్చ రణరంగ సినిమా ప్రేక్షకసంఘం అధ్యక్షుడు సినిమా సభ జరిగిన సభలో శ్రీ ఎడుపోలు మృత్యుంజయరావు గారు అధ్యక్షులుగాను, డా. కోటనారాయణమూర్తి, పి. ఎస్. ఎల్. సత్యేశ్వరశాస్త్రిగార్లు కార్యదర్శులుగా రష్ట్రీమహాసభల అహ్వానసంఘం ఏర్పాటుచేయబడింది.

1975-80 నాటికి నిరక్షరాస్యత నిర్మూలన

పరిశీలక బృందం సిఫార్సు: సాంఘికవిద్య కేంద్రమండలి స్థాపనకు సలహా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22: సాంఘిక విద్యకు సంబంధించిన ప్రణాళిక పథకం సంఘం నియమించిన పరిశీలకబృందం దేశంలో 1975-80 నాటికి నయోజన నిరక్షరాస్యత నిర్మూలించబడాలని సూచించింది. నయోజన ప్రణాళికలో ఇందుకుగాను సమగ్రయోజన పడిన కార్యక్రమాలు రచించవలసిందిగా రాష్ట్రప్రభుత్వాలను కోరింది. నయోజన విద్యానాన్యాస కార్యక్రమాలు ఆపివేయవలసిన రీతిలోనే నిర్వహించే అవకాశాలను కల్పించాలని 15-45 ఏండ్ల వయస్సుగలవారికి ఇతరేతర విద్యాసౌకర్యాలకు కలిగించాలనికూడా సిఫార్సు చేసింది.

అన్నిస్థాయిలలోను నిరక్షరాస్యత నిర్మూలించబడాలని ఇందుకు దేశవ్యాప్త ఉద్యమం అవసరమని, బృందం అభిప్రాయపడింది. ఈ రంగంలో కృషి చాలా మందకొడిగా సాగుతోందని, పెరుగుతున్న జనాభాను దృష్టిలో వుంచుకుంటే శారీరక మరీతక్కువగా వుంటుందని పేర్కొన్నది. ఉచిత నివాస సౌకర్యాలు ఉపాధ్యాయులకు కలిగించడం మొదలయినవిధంగా లగు ప్రోత్సాహం ఇవ్వాలని సూచించింది. గ్రామీణ ప్రాంతాలలో నందయోజనలు నయోజన విద్య బాధ్యత స్వీకరించాలని సిఫార్సు చేసింది.

పథక రచన—అమలు గురించి సలహా ఇచ్చేందుకు సాంఘికవిద్య కేంద్ర మండలిని రాష్ట్రాలు, జిల్లా, స్థానికులతో కూడా ప్రత్యేకంగా ఏర్పాటు కావాలని విదితంచింది. ఒకే శాఖ నయోజన విద్యా వ్యాప్తికి అధ్యక్షత వహించాలని, పరిశ్రామిక సంస్థలకూడా దీని సంక్షేమ కార్యక్రమంలో భాగంగా నయోజన విద్యా తరగతులు నిర్వహించాలని కోరింది.

ఈ బృందం తన పనిని 1961 సెప్టెంబరులో ప్రారంభించి 1963 ఆగస్టులో పూర్తిచేసింది.

స్వర్ణ నియంత్రణ

ప్రభుత్వానికి విజ్ఞప్తి

లేదారి, సెప్టెంబర్ 23: బంగారు నియంత్రణ ప్రభావం ఒక్క బంగారు వర్తకానికే గాక వ్యాపార, వ్యవసాయ రంగాలలోకూడా ఆర్థిక సంక్షోభం కల్గించినది గనుక బంగారు నియంత్రణను తొలగించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ, గుంటూరుజిల్లా బంగారు వెండి వర్తకుల మహాసభ తీర్మానించింది.

గత శుక్రవారం ఇక్కడ జరిగిన ఈ మహాసభకు వివిధ ప్రాంతములనుండి దాదాపు 600 మంది హాజరయ్యారు. శ్రీ ఎన్. వీరావారి సభకు హాజరయ్యారు.

బంగారు నియంత్రణ ప్రవేశపెట్టి 9 మాసాలైనా ఇంతవరకు రష్ట్రీ, కేంద్ర ప్రభుత్వాలవారు నిరుద్యోగులైన స్వర్ణకారులకు ప్రత్యామ్నాయములు చూపెట్టలేదని ఈనాడు యిస్తామని చెప్పే కొద్దిపాటి సహాయము రష్ట్రీంలోని లక్షాయాభై వేలమంది స్వర్ణకారులకు లక్షమాత్రం కూడా ఉపయోగపడజాలదని నేటి అత్యవసర పరిస్థితిలో ప్రభుత్వం సమగ్రమైన ఆర్థిక సహాయమునుచేయవలసిన నిర్వాణాంశమని తీర్మానములో పేర్కొనబడినది.

కార్యనిర్వాహకులుగాను, కమిటీ అధ్యక్షులుగాను శ్రీ కాశీ సర్వజ్ఞారాయణ, కార్యదర్శిగా శ్రీ గన్నాభట్లం మల్లభట్టుసరావు మరో 13 మంది కార్యవర్గసభ్యులు ఎన్నుకోబడినారు,

పట్టణంలోని వస్త్రదుకాణాలు మూసివేయబడినవి. సాయంత్రం పెద్ద ఊరేగింపు జరిగినది. శ్రీ యడ్లపాటి వెంకటరావు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీ మాచర్ల వీరనారాయణస్వర్ణకారులు పనిలేక బాధలను వివరించినారు. శ్రీ నున్నపనేని వెంకటరావు, శ్రీ బాపూడి దుర్గాప్రసాదరావు, శ్రీ ఉప్పూరు సుబ్బారావు, లక్ష్మీపురం అప్పారావు, శ్రీ కె. లోకయ్య, శ్రీ ఎస్. వీరాచారిగారు ప్రసంగించారు. శ్రీ కర్రి వెంకటసుబ్బారావు వందన సమర్పణచేశారు. (స్వ. వి.)

చిన్న ఫౌండ్రీలకు రాయితీలు

సేఠీ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21: చిన్న ఫౌండ్రీలకు, రద్దును తిరిగి రేకులుగా తయారుచేసే ఫ్యాక్టరీలకు ఉక్కు, భారీ పరిశ్రమల ఉపమంత్రి శ్రీ పి. సి. సేఠీ ఒక పరుసు రాయితీలను ప్రకటించారు.

అఖిలభారత ఫౌండ్రీలు, రద్దును తిరిగి రేకులుగా తయారుచేసే ఫ్యాక్టరీలు సక్రమ ప్రారంభోత్సవం చేస్తూ రద్దును తిరిగి రేకులుగా తయారుచేసే ఫ్యాక్టరీలు వచ్చే రద్దులో మూడోవంతును ఇటువంటి చిన్న రకం ఫ్యాక్టరీలకు మళ్ళించటానికి ఏర్పాట్లు చేసినట్టు వారు తెల్పారు. చిన్నరకం ఫ్యాక్టరీలు తయారుచేసే రేకుల ధరలపై కంట్రోలును తొలగించే సమస్యను భారత ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నదని, త్వరలోనే నిర్ణయం తీసుకుంటుందని వారు చెప్పారు.

ఆజాంజాహి మిల్లు కార్మికుల సమ్మె

(స్వకీయ విలేఖరి)

వరంగల్, సెప్టెంబరు 19: ఆజాంజాహి మిల్లు కార్మికులు సుమారు 200 మంది ఈ నెల 13 వ తేదీనుండి సమ్మె చేస్తున్నారని, కార్మికుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ బండారు నాగభూషణరావు (ఎం. ఎల్. ఎ.) నేడిక్కడ పత్రికా విలేఖరులకు చెప్పారు.

మిల్లు యాజమాన్యమువారు ఒక కార్మికుని పనినుండి తొలగించినందున ఈ సమ్మె జరుగుతున్నదని, తన రక్షణ సంస్థ తీసివేయడం కల్పించేందుకు యూనియన్ ప్రతిపాదిస్తే సంస్థకునే అవకాశాన్ని కార్మికులకు యాజమాన్యము వారుఇవ్వలేదని, తన పరిస్థితిని కార్మికులు యూనియన్ ప్రభుత్వదృష్టికి తెచ్చినదని శ్రీ బి. నాగభూషణరావు తెల్పారు.

అమెరికా హైస్కూళ్లలో ఏడాదిపాటు చదువు

100 విద్యార్థి వేతనాలు

పూనా, సెప్టెంబరు 23: సెకండరీ విద్యను పూర్తిచేసిన భారతీయ యువతీ, యువకులకు అమెరికాలో ఒకసంవత్సరంపాటు చదువుకునే అవకాశం కల్పించేందుకు "అమెరికన్ ఫీల్డ్ సర్వీస్" సంస్థ, ఈ నగరంలోని "ఇండియా ఫౌండేషన్"తో సహకరించి నందు విద్యార్థి వేతనాలు ఇవ్వదలచినట్లు ప్రకటించింది.

విద్యార్థుల రాక పోకలకు, అదేశంలో స్కూల్ జీవితానికి, భోజన, వసతి సదుపాయాలకు సరిపోయేంతగా ఈ వేతనాలు లభిస్తాయి. 1964 సెప్టెంబరులో ప్రారంభంకానున్న విద్యా సంవత్సరానికి (అమెరికాలో) విద్యార్థుల ఎన్నిక ఇప్పటి జరుగుతుంది.

వివిధ దేశాలమధ్య స్నేహ, సద్భావాలను అభివృద్ధి పరచటమే ఈ విద్యార్థి వేతనాలు ఇవ్వటంలోకల లక్ష్యం. అంతేకాక అమెరికా ఉన్నత పాఠశాలల్లో 12 వ తరగతి చదువుకొనటంవల్ల విద్యార్థులకు పాఠ్య విషయాలు క్షుణ్ణంగా రావు, అంగ్లభాషా పరిజ్ఞానం లభిస్తుంది. విజ్ఞానము పాఠ్యాంశాలు నూతన మార్గాలను తెలుసుకొనగలరు. అమెరికన్ కుటుంబసభ్యులుగా ఉండి, అమెరికా జీవిత విధానాన్ని నూతన సంస్కృతిని అవగాహన చేసుకోగలుగుతారు. ఎన్నికైన విద్యార్థులు 1964 ఆగస్టు నాటంలో భారతదేశంనుంచి బయలుదేరి, 1965 జూలై నాటంలో తిరిగి వస్తారు.

అభ్యర్థులు ఎస్. ఎస్. ఎల్. సి., లేదా సీనియర్ కేంబ్రిడ్జి, లేదా ప్రీ-డిగ్రీ పరీక్షలో 1964 జూన్ నాటికి ఉత్తీర్ణులయి ఉండాలి. 1946 ఏప్రిల్ 1-1948 మార్చి 31 మధ్య కాలంలో జన్మించి ఉండాలి. ఆరోగ్యం బాగా ఉండి, మంచి మార్కులు సంపాదించినవారు కావాలి.

దరఖాస్తుఫారాలు "ది ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ, ఇండియా ఫౌండేషన్, 595, బుక్ వాల్‌సేట పూనా" అనే చిరునామాకు వ్రాసి తెప్పించుకోవచ్చని ఉటుంది. 1963 అక్టోబరు 19 వ తేదీలోగా వాటిని పూర్తి చేసి పంపుకోవాలి.

శీఘ్రంగా అభివృద్ధికి పబ్లిక్ ప్రయివేటు సంస్థల మధ్య పోటీ

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23: పారిశ్రామిక, ఆర్థికరంగాలలో శీఘ్రమైన అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ ప్రయివేటు రంగాలమధ్య పోటీ పడాలనే ఉత్సాహం అవసరమని మాజీ హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడిక్కడ అఖిలభారత వస్త్ర వ్యాపారుల మహాసభను ప్రారంభిస్తూ సూచించారు.

"ఈ రెండురంగాల ఉనికి, ప్రభుత్వ వాణిజ్యము, లగ్గేయోసియోదేరాల అభివృద్ధికి అవసరమని ఇకెన నిశ్చితక తెలుపుతున్నది. అయితే ఈరెండింటిమధ్య ఒకవిధమయిన సమస్థాయి వుండాలి."

"భారతదేశంలో ప్రభుత్వ వాణిజ్యసంస్థ నుంచిపనే చేస్తున్నది. ఇనుపఖనిజం ఎగుమతులు పెంచింది. దేశపౌరులు ఎగుమతులపై పన్నులు తొలగించడమే ప్రభుత్వ వాణిజ్య సంస్థ పని."

"దేశంలో వస్త్రోత్పత్తి గత కొద్దినెలలుగా తగ్గింది. తృతీయప్రణాళిక లక్ష్యాలకు 845 కోట్ల మీటరు వస్త్రం ఉత్పత్తి కావలసి వున్నది. ఇందులో 45 కోట్లు ఎగుమతికి మాత్రమే ప్రణాళికాసంఘం నిర్దేశించిన లక్ష్యాలపైనకు వీయిన మార్కాలన్నీ చెక్కదమే మనచేయవలసిన పని."

"ఇట్లు యు మామలు చెప్పి నూలులో నిర్లక్ష్యశాలలు తెచ్చడం మన చేతకాదు. అవి విల్లర వర్తకులకు, ఇతరులకు దెబ్బ" అని వివరించారు.

ఎరువుల ధర తగ్గించే ఆలోచన

డా. సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19: ప్రభుత్వం ఎరువుల ధరలను తగ్గించబోయేట్టు నేడు రాజ్యసభలో వ్యవసాయ మంత్రి డా. రాణుభాగ్ సింగ్ ఒకటి ప్రశ్నకు సమాధానమిస్తూ వెల్లడి చేశారు. ఈ సమస్యపై ఆహార మంత్రిత్వశాఖ ప్రస్తుతం పరిశీలిస్తున్నదని వారు చెప్పారు.

దేశీయ ద్రవ్యం కోటాయిలపై ఎరువుల తగ్గుదలకి ఆధారమైన ప్రాథమ్యత యివ్వబడుతుందని మంత్రి తెల్పారు.

సరైన సంఖ్యలో ఎరువులను వాడటంవల్ల దుష్ఫలితాలు కలుగుతాయని ప్రచారకా సంఘం సంపాదించిన అభిప్రాయాలను గురించి శ్రీ శ్రీ రామరెడ్డి (కాం) ప్రశ్నించగా దేశంలోని వ్యవసాయ స్థితిగతులు, సమస్యలైన పంటభూములు సంగతి తెలిసినవి కాబట్టి ఎరువుల వాడకం మంచిది కాదనిపాలాలు రోలేనులు అర్థంకావటం లేదని డా. రాణుభాగ్‌సింగ్ చెప్పారు. ఎకరానికి ఇంతేక జనాభాను యిస్తూ ప్రభుత్వం [illegible] తెలార్లారు.

ఎరువుల వాడకం పెంచటంలో కలిగిన ప్రయోజనాలు [illegible] తెలార్లారు.

వ్యవసాయోత్పత్తి ఎరువులు పెరిగినప్పటికీ ఎక్కువ పేలుడే చేశారని వారు చెప్పారు.

హెడన్‌సా
మూలవ్యాధుల నుండి
త్వరితగతిని నిరపాయముగ నివారణ కలిగిస్తుంది
హెడన్‌సా లో స్పర్శజ్ఞానము పోగొట్టు మందులేవి లేవు—దద్దురులు మరకకాదు.
DZ-1285 TG

యంత్రములు సిద్ధముగా నున్నవి
పెర్కిన్స్-బెన్స్ మెడోస్ ఫ్యూయల్ పంపులు మరియు నాసిల్ హోల్డర్లు నేర్పరులైన ఇంజనీర్లచే సర్వీసునకును, కాలిబ్రేటింగునకును మరియు నాసిల్‌ను రీకండిషనింగ్ చేయుటకును, త్వరితమైన డెలివరీని సంప్రదించగోరదమైనది.
అంగీకారము పొందిన మైక్రోబాష్‌నకు టాక్ వ్యాపారస్తులు.
ఇండస్ట్రియల్ ఇంజనీయర్స్,
325, తంబుచెట్టి వీధి, మద్రాసు-1.
ఫోన్ నెంబరు: 23483

వస్త్ర పరిశ్రమలో దశాంశ విధానము

వస్త్రపరిశ్రమలో దశాంశవిధానము ప్రవేశపెట్టుటవలన, నూలుకు నంబరు యిచ్చుటలో కొత్తపద్ధతి అనుసరించవలసి వచ్చును. ఈ విధానమునకు పేరు ఫ్రెంచి కౌంట్ (Nf)

వస్త్రపరిశ్రమలో ఫ్రెంచి నెంబరు పద్ధతిని భారతప్రభుత్వపు ఉత్తరువుం ప్రకారము 1963 ఏప్రిల్ 1-వ తేదీనుండి ప్రవేశపెట్టబడినది.

1963 అక్టోబర్ 1వ తేదీనుండి, వస్త్రోత్పత్తి మిల్లులు ఫ్రెంచిపద్ధతిలోనే ప్రత్యేకముగా నూలు తయారుచేసి, విక్రయించెదరు.

కనుక 1963 అక్టోబర్ 1-వ తేదీనుండి ప్రవేశపెట్టబడు మార్పుల వివరములు యీ క్రింది విధముగా నుండగలవు:

	ప్రస్తుతపు నెంబరు	కొత్త నెంబరు
1. నూలు నెంబరు	20 S	NF 16
	40 S	NF 34
	60 S	NF 52
	80 S	NF 68
2. కట్టల తూకములో	10పౌండ్ల కన్నా 5పౌండ్ల	5కి.గ్రాముల కన్నా 2.5కి.గ్రాం
3. హాంక్ పొడవు	840 గజములు	1000 మీటర్లు
4. నాట్ పొడవు	8400 గజములు (10 హాంక్స్)	10,000 మీటర్లు (10 హాంక్స్)

గమనిక: (1) కొత్త నెంబరు = 0.847 × ప్రస్తుతపు నెంబరు (ఫ్రెంచి) (ఇంగ్లీషు)

(2) పూర్తి కట్టలోని నాట్సు సంఖ్య రెండు పద్ధతులలోను ఒకే విధముగా నుండును.

(3) ప్రతి 13 ఇంగ్లీషు (ప్రస్తుతపు) హాంకులకు, ఆరేపొడవు వస్త్రము ఉత్పత్తి చేయుటకు 10 మెట్రిక్ హాంకులే చాలును.

(4) 10 పౌండ్ల కట్టనుండి 50 గజములు ఉత్పత్తి అయితే, కొత్త 5 కిలోగ్రాముల కట్టనుండి 55 గజములు లేక 50 మీటర్లు ఉత్పత్తి చేయవచ్చును.

(దక్షిణ ఇండియా మిల్లు యజమానుల సంఘమువారి ప్రకటన నుండినది)

డీజిలు ట్రక్కు మరియు బస్సు టైరులు

ప్రతి మైలుకు తక్కువ ఖర్చు
DGC-18 TB